సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 17 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 27

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుళ పక్షం త్రయోదశి పూర్తి, చిత్త తె.5.32, వర్జ్యం మ.12.13 నుంచి 1.57 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.07 నుంచి 12.52 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.09 వరకు

## కాంగ్రెస్
# 'హస్త'వ్యస్తం

● ఇండియా కూటమి ఉనికికి గండం ● కూటమి సారథి కాంగ్రెస్ చతికిలపడిన వైనం ● క్రమంగా పడిపోతున్న హస్తం పార్టీ గ్రాఫ్ ● మిత్రపక్షాలు దూరమైపోతాయన్న ఆందోళన

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ పార్టీ కాంగ్రెస్ ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. మిత్రపక్షం ఆర్జేడీతో గట్టి బేరసారాల తర్వాత 61 స్థానాల్లో అభ్యర్థులను నిలిపిన హస్తం పార్టీ 10 శాతంలోపే స్ట్రైక్ రేట్ను నమోదు చేసింది. ఈసారి 6 సీట్లకే కాంగ్రెస్ పరిమితమైంది. ఈ ఫలితం బిహార్తో పాటు జాతీయస్థాయిలో విపక్ష 'ఇండి యా' కూటమి ఉనికికి సవాల్ విసిరేలా ఉందని రాజకీయ పండితులు అంటున్నారు. కాంగ్రెస్ వరుస ఓటములను చూసి, ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు పునరాలోచనలో పడుతున్నాయని చెబుతున్నారు. డీఎంకే, ఆర్జేడీ, వామపక్షాలు సహా పలు పార్టీలు ఒంటరిగా ముందుకుసాగే ఆలోచనలు మొదలుపెట్టాయని విశ్లేషిస్తున్నారు.



6 లో

## భారత రాజ్యాంగం ఎల్లప్పుడూ
# జీవ పత్రం

● సీజేఐగా నా చివరి కార్యక్రమం కూడా అమరావతిలోనే కావడం విశేషం ● తమిళనాడు రాష్ట్రం తొలిసారిగా ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించింది ● భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్



2 లో

భారత రాజ్యాంగం అనేది ఎల్లపుడూ ఒకే లాగా స్థిరంగా, దృడంగా ఉండి పోకుండా పరిస్థితులకు మరియు కాలానుగుణంగా పరిణామం చెందుతూ ఎల్లప్పుడు మనుగడ సాగించే జీవపత్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఆర్టికల్ 368 పొందుపర్చి తద్వారా రాజ్యాంగణ సవరణకు అవకాశాన్ని ఏర్పర్చడం జరిగిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని 'ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఏ 75 ఇయర్స్' అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. భారత రాజ్యాంగం దేశంలో ప్రతి పౌరునికి ప్రసాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రాథమిక హక్కుల వల్లే చాయ్ వాలా అయిన శ్రీ నరేంద్ర మోదీ దేశ ప్రదాని అయ్యారని, మహారాష్ట్రలో మారుమూల ప్రాంతం నుండి వచ్చిన తాను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కాగలిగానని మరియు నారా చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి కాగలిగారన్నారు.

## ఏకంగా 7
# ప్రయోగాలు

● చంద్రయాన్ 4 నుంచి గగన్‌యాన్ వరకు
● భవిష్య ప్రయోగాలపై ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్



6 లో

ఇస్రో ముందు చంద్రయాన్-4, గగన్?యాన్, సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, ఉపగ్రహాల ప్రయోగాలు సహా అనేక మిషన్లతో కూడిన భారీ ప్రణాళిక ఉందని ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్? తెలిపారు. ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్?లో చేపట్టే ప్రయోగాల గురిం చి వివరించారు. ప్రస్తుతం ఇస్రో ఆ మిషన్లతో అత్యంత బిజీగా మారిందని చెప్పారు.
ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు 7 ప్రయోగాలు చేయాలని లక్ష్యం పెట్టుకు న్నట్లు వి.నారాయణన్? తెలిపారు. వీటిలో పీఎస్?ఎల్?వీ, గగన్?యాన్? మిషన్లతో పాటు ఓ వాణిజ్య కమ్యునికేషన్ ఉపగ్రహ ప్రయోగం కూడా ఉందని చెప్పారు. అంతేకాదు పూర్తిగా దేశీయంగా తయారు చేసిన పీఎస్?ఎల్?వీ ప్రయోగం కూడా ఇందులో ఉంటుందని పేర్కొన్నారు.

## బీహార్‌లో కొత్త ఎమ్మెల్యేలపై కేసులే కేసులు

● సగానికిపైగా ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ● ఆరుగురిపై హత్య కేసులు ● 90 శాతం మంది కోటీశ్వరులు ● ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా ఏడీఆర్ నివేదిక

6 లో

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టులు హతం - అందులో ఇద్దరు మహిళలు!

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ చురుగ్గా సాగుతోంది. సుక్మా జిల్లాలో ఆదివారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రూ.6.90 కోట్లతో 20
# కమ్యూనిటీ హాళ్లు

● అందరికీ అందుబాటులో ఉండేలా నిర్మాణాలు ● యువత భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిర్ణయాలు ● కొప్పెరపాడులో బీసీ కమ్యూనిటీ హాలు ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి



2 లో

## నేషన్ ఫస్ట్ అనే విధానంతో
# ఆలోచించాలి

● ఛాయ్ వాలా దేశానికి ప్రధాని అయ్యారంటే భారత రాజ్యాంగమే కారణం ● దేశాభివృద్ధికి జస్టిస్ వంటి వారి గైడెన్స్ అవసరం ● 75 ఏళ్ల రాజ్యాంగం సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ● ఏపీ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ హాజరైన సీజేఐ గవాయ్, ఏపీ సీజే ఠాకూర్



2 లో

నేషన్ ఫస్ట్ అనే విధంగానే ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనా మిక్ ఈక్వా లిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోం దని... ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలో అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భ ంగా ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీజేఐ జస్టిస్ గవాయ్, ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నారంటే అందుకు భారత రాజ్యా ంగమే కారణమని అన్నారు. ఇలాంటి సందర్భంలో అంబే ద్కర్‌ను స్మరించు కోవాల్సిన అవసరం ఉందన్నారు.

## అంతా ఇంతే!




మొన్న షర్మిల, నిన్న కవిత, నేడు రోహిణి, రేపు...?

## వ్యవసాయంలో సాంకేతికతతో
# సత్ఫలితాలు

● నూతన టెక్నాలజీని రైతులకు అందించండి
● వ్యవసాయ శాఖాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు

వ్యవసాయంలో సాంకేతికతతో సత్ఫలితాలు వస్తాయని, రైతులకు అవగాహన పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఇటీవల ప్రమోషన్స్ పొందిన వ్యవసాయ శాఖ అధికారులు మంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎనిమిదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యను పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు.



2 లో

## మూడు ప్రాంతాలకూ
# పెట్టుబడులు



2 లో

ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చిన చారిత్రాత్మక వేదిక విశాఖ సీఐఐ సమ్మిట్-2025 అని మంత్రి అనగాని చెప్పారు. ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పెద్దఎత్తున శ్రమిస్తున్నారని ప్రశం సించారు.

## ఎగ్ కార్టుల ఏర్పాటు చేస్తున్నాం

● మహిళల ఆర్థిక పరిపుష్టికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం
● సామాజిక భద్రత, పౌష్టికాహారం అందించే లక్ష్యం
● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ మరియు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ వారి సహకారంతో కొండపి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఎగ్ కార్ట్స్ తోపుడు బండ్లను ఆదివారం నాడు మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలలో ఆర్థిక పరిపుష్టిని, సామాజిక భద్రత దిశగా పౌష్టికాహారం అందించే లక్ష్యంతో డిఆర్డిఏ వెలుగు స్వయం సహాయక బృంద మహిళలకు ఎగ్ కార్ట్ తోపుడుబండ్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. ఈ ఎగ్ కార్ట్స్ ఏర్పాటు ద్వారా కోడిగుడ్లు వాటి ఉత్పత్తు లను మహిళలు వినియోగించి వారిలోని పౌష్టికాహార లోపాన్ని అధిగమించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నా రన్నారు.



2 లో



సత్యాన్ని వెతకడంలో మీరు కథ యొక్క రెండు వైపులా అర్థం చేసుకోవాలి."

- వాల్టర్ క్రోంకైట్



"నిజంగా కష్టతరమైనది మరియు నిజంగా అద్భుతమైన విషయం ఏమిటంటే, పరిపూర్ణంగా ఉండటాన్ని వదులుకుని, మీరే అయ్యే పనిని ప్రారంభించడం."

- అన్నా క్విండ్లెన్



"నిజాయితీగా ఉండండి, నిర్భయంగా ఉండండి."

- క్రిస్టియన్ అమన్పోర్



# భారత రాజ్యాంగం ఎల్లపుడూ మనుగడ సాగించే జీవ పత్రం

**● సీజేఐగా నా చివరి కార్యక్రమం కూడా అమరావతిలోనే కావడం విశేషం ● తమిళనాడు రాష్ట్రం తొలిసారిగా ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించింది ● భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత రాజ్యాంగం అనేది ఎల్లపుడూ ఒకే లాగా స్థిరంగా, దృడంగా ఉండి పోకుండా పరిస్థితులకు మరియు కాలానుగుణంగా పరిణామం చెందుతూ ఎల్లప్పుడు మనుగడ సాగించే జీవపత్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఆర్టికల్ 368 పొందుపర్చి తద్వారా రాజ్యాంగణ సవరణకు అవకాశాన్ని ఏర్పర్చడం జరిగిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 'ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఏ 75 ఇయర్స్' అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. భారత రాజ్యాంగం దేశంలో ప్రతి పౌరునికి ప్రసాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రాథమిక హక్కుల వల్లే చాయ్ వాలా అయిన శ్రీ నరేంద్ర మోదీ దేశ ప్రదాని అయ్యారని, మహారాష్ట్రలో మారుమూల ప్రాంతం నుండి వచ్చిన తాను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కాగలిగానని మరియు శ్రీ నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కాగలిగారన్నారు. తమ స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతి అని, సీజేఐగా నా చివరి కార్యక్రమం కూడా అమరావతిలోనే కావడం విశేషమన్నారు. సామాజిక, ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను పొందుపర్చడం జరిగిందని, ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ అంబేద్కర్ చేసిన ప్రసంగం ప్రతి న్యాయవాదికి కంటోపాఠం కావాలన్నారు. రిజర్వేషన్ల అంశంపై రాజ్యాంగానికి మొదటి సవరణ చేయడం జరిగిందన్నారు. మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడినప్పటికీ కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపం అనే భావనను తీసుకొచ్చిందన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. మన రాజ్యాంగం నాలుగు స్తంభాలపై నిలబడి ఉందని, ప్రతి పౌరుడుని దృష్టిలో పెట్టుకుని డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్ల కుండా సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించుకునేందుకు మరియు దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమం దృష్ట్యా రాజ్యాంగాన్ని సవరించుకునే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యంగం అనేది ఒక స్థిరమైన, దృడవమైన డాక్యుమెంట్ కాదని, కాలానుగుణంగా దాన్ని సవరించుకుంటూ ఎల్లప్పుడూ మనుగడ సాగించే జీవ పత్రమని ఆయన పేర్కొన్నారు.

సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించే విషంలో రాజ్యాంగణ సరళంగా ఉండాలని, స్వయం ప్రతిపత్తికలిగిన న్యాయ వ్యవస్థకు, ఫెడరల్ స్ట్రక్చర్ మరియు ఇతర ముఖ్యమైన సంస్థలకు సంబందించి రాజ్యాంగ సవరణ ఎంతో సరళంగా కాకుండా ఎంతో కఠినంగా ఉండాలని అభిప్రాయపడుతూ అందుకు తగ్గట్టుగా ఆయా ముఖ్యమైన అంశాల్లో రాజ్యాంగ సవరణ కఠిన తరం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెచ్ అంబేద్కర్ చేసిన ప్రతిపాన మేరకు ప్రాథమిక హక్కులను పరిరక్షించుకునేందుకు నేరుగా సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశాన్ని ఆర్టికల్ 32 ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి కల్పించడం జరిగిందన్నారు. దేశమే గమ్యంగా పెట్టుకుని ముందకు వెళ్లేటప్పుడు వ్యక్తులు, భావజాలాలు, నాయకులు, పార్టీలు గమ్యాలు అనేవి అసంబద్దమని డా.బి.ఆర్.అంబేద్కర్ పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిన రాజ్యాంగం ప్రకారం తమిళనాడు రాష్ట్రం తొలిసారిగా ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఆ రిజర్వేషన్ ను వ్యతిరేకిస్తూ ఆర్టికల్ 14 కు విరుద్దంగా ఉందంటూ మద్రాసు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. చంపాకరన్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ మద్య జరిగిన ఈ వివాదంలో ఎస్సీ రిజర్వేన్ ను సుప్రీం కోర్టు కూడా తప్పుపట్టడం జరిగిందన్నారు. ఇందుకు స్పందిస్తూ అప్పటి దేశ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1951 తొలి రాజ్యాంగ సవరణను ప్రతిపాదిస్తూ ఆర్టికల్ 15 కు సవరణ చేస్తూ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించారు. అదే విదంగా 1946 నుండి 1950 మద్య కాలంలో పలు రాష్ట్రాలు వ్యవసాయ సంస్కరణకు సంబందించి పలు చట్టాలను రూపొందించడం జరిగిందని, వాటి నన్నింటినీ కోర్టుల్లో చాలెంజ్ చేయగా కొన్నింటిని వ్యవతిరేకిస్తూ మరికొన్నింటని సమర్థిస్తూ తీర్పులు రావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్ధకల్ 31ఎ మరియు 31 బి లకు సవరణకు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మద్య ఎటు వంటి వివాదాలు ఏర్పడినా, ప్రాథమిక హక్కులకే అదిక ప్రాధాన్యత నివ్వాల్సి ఉంటుందనే విషయాన్ని కూడా స్పష్టం చేయడం జరిగింది. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ బ్రిటీష్ ముష్కర పాల నుండి దేశానికి స్వాంతంత్ర్యాన్ని తీసుకువచ్చేందుకు 1946 డిశంబరు 30 వ తేదీన నిర్వహించిన భారత రాజ్యాంగ సభలో చేసిన తీర్మానం నాంధిపలికిందన్నారు. ప్రాదేశిక ఐక్యత మరియు సమగ్రతతోనే సర్వ సత్తాక మరియు సార్వభౌమత్వ దేశంగా ఏర్పడుతుందని తద్వారా దేశంలోని పౌరులు అందరికీ సామాజిక, ఆర్థిక సమానత్వం, న్యాయం, రక్షణ లభిస్తుందనే విషయంపై దేశప్రజల్లో అవగాహ ఏర్పడిందన్నారు. ఈ తీర్మానం ద్వారా దేశంలోని బడుగు, బలహీన, మైనారిటీ, నిరుపేద, నిరాదారులకు రక్షణ కలుగుతుందనే ఆశాభావం వ్యక్తం అయిందన్నారు. ఇదే స్ఫూర్తితో 1949 నవంబరు 26 న అడాప్ట చేసుకున్న రాజ్యాంగం పీఠికలో ప్రస్ఫుటమైందన్నారు. ప్రాథమిక హక్కుల, ఆదేశిక సూత్రాలు, పలు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ 395 ఆర్టికల్స్, 22 భాగాలు, ఎనిమిటి షెడ్యూలతో రూపొందించి భారత రాజ్యాంగం ప్రపంచంలోని పలు ప్రజాస్వామ్యదేశాలల్లోనే అత్యుత్తమైన రాజ్యాంగంగా రూపొందిందిన్నారు. దేశ పరిస్థితులు మరియ ప్రజల ఆశలు ఆశయాలకు అనుగుణంగా 1951 తో ప్రారంభం అయిన తొలి రాజ్యాంగ సవరణతో ఇప్పటి వరకూ 106 రాజ్యాంగ సవరణలను చేయడం జరిగిందన్నారు. శంకరీ ప్రసాద్, సర్జన్ సింగ్, గోలక్ నాథ్, కేశవానంద భారత, ఎస్.ఆర్.బొమ్మై వంటి వారి కేసులకు సంబందించి రాజ్యాంగంలో పలు సవరణకు దారితీశాయన్నారు. అదే విధంగా మహిళా రిజర్వేషన్, సెక్స్యువల్ హెరాస్మెంట్ ఎట్ వర్కింగ్ ప్లేస్ ప్రివెన్షన్ అండ్ ప్రొషిబిషన్ రిడ్రసెల్ యాక్టు, క్రిమినల్ లా ఎమన్మెండ్ యాక్టు-2013, లోకాయుక్త యాక్టు, ముస్లిమ్ ఉమెన్ రైట్స్ ఆన్ మ్యారేజ్ యాక్టు తదితర చట్టాల వల్ల రాజ్యాంగానికి పలు సవరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మద్య సమతౌల్యత మరియు సమాజంలోని ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణకు అవకాశం ఉండటం వల్ల భారత రాజ్యాంగం విజయవంతంగా మనుగడ సాగించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. పొలిటిక్, డెమొక్రటిక్ సంస్థల కాంబినేషన్, ఇండిపెండెంట్ జ్యుడిషియరీ, ఫ్రీ ప్రెస్, ఫ్రీ మీడియా తర తర అంశాల వల్ల కూడా భారత రాజ్యాంగం విజయ వంతంగా మనుగడ కొనసాగుచున్నదన్నారు. అదే విధంగా రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించే విధంగా దేశ ప్రజలు అందరూ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు 52 వ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఎంతో మానవతా వాది అని, సమానత్వం అనేది మాటల్లోనే కాకుండా చేతల్లో కూడా చూపించే గొప్పమహోన్నత వ్యక్తి అని కొనియారు. పదవీ కాలంలో వీరు ఇచ్చిన పలు తీర్పులు ఎప్పటికి చిరస్థాయిగా నిలచిపోతాయని, అజేయమైన రికార్డుతో గొప్ప వారసత్వానికి తెరలేపి భావితరాల న్యాయమూర్తులకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. మహారాష్ట్రలోని అమరావతి వీరి స్వస్థలం అని, యాదృశ్చికంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వారి చివరి కార్యక్రమం అవ్వడం ఎంతో విశేషం అన్నారు. తాను రాజకీయనాయకుడిని కావడం వల్ల తీర్పుల్లో బహీనుడేనని, అయితే ప్రజలకు ఏమి చేయాలనేది తనకు తెలుసని, చట్టప్రకారం వాటిని నెరవేర్చేందుకు న్యాయ వ్యవస్థ నుండి సలహాలను పొందుతుంటానని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అత్యున్నతమైన గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందజేశారని, దేశంలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి తారతమ్యం లేకుండా ఓటు హక్కును కల్పించారన్నారు. చాలా గొప్పవని భావించిన దేశాల్లో కూడా మొదట్లో మహిళలకు ఓటు హక్కు లేదన్నారు. చాయ్ వాలా దేశానికి గొప్ప ప్రధాని అయ్యారంటే అది రాజ్యాంగం ఇచ్చిన హక్కు వల్లే సాధ్యమైందని కొనియాడారు. ఇప్పుడు తామంతా ఈ స్థానాల్లో ఉన్నామంటే రాజ్యాంగమే కారణమన్నారు. మన ప్రజాస్వామ్యవ్యవస్థకు లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియర్ మరియు మీడియా అనేవి నాలుగుమూల స్థంబాలుగా నిలిచాయని, ప్రపంచంలో ఎన్నో ప్రజాస్వామ్య దేశాలు ఉన్నప్పటికీ, వాటిలో 2024 కి 94 కోట్ల ఓటర్లతో ఉత్తమమైన ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం నిడవడానికి ఈ నాలుగు మూలస్థంబాలే కారణమన్నారు. ఇటు వంటి మూ స్థంబాలకు ఆదారం రాజ్యాంగం అన్నారు, అటు వంటి గొప్ప రాజ్యాంగాని కలిగిన భారతీయ పౌరులు అందరూ ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. అయితే ప్రజాస్వామ్యం దారి తప్పినప్పుడు న్యాయవ్యవస్థ దాన్ని గాడినపెడుతుందనే విషయాన్ని మనం ఎవ్వరూ మర్చిపోకూడదన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపి హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని, అందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. దేశ ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతున్నారని, ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వసుధైక కుటుంబం భావన ఉండాలి కాని, ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన అసరం ఎంతో ఉందన్నారు. ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని, ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని ప్రపంచానికి స్పష్టం చేసిందన్నారు. తాను ఎప్పుడూ నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే ఉంటానని, 1995లో మొదటి సారిగా సీఎం అయినప్పటి నుండి దేశంలో ఎన్నో పబ్లిక్ పాలసీలను చూడటం జరిగిందన్నారు.

## మూడు ప్రాంతాలకూ సమానంగా పెట్టుబడులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చిన చారిత్రాత్మక వేదిక విశాఖ సీఐఐ సమ్మిట్-2025 అని మంత్రి అనగాని చెప్పారు. ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పెద్దఎత్తున శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు కష్టపడిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. కాగా, సమ్మిట్ విజయ వంతం కావడంపై తాజాగా మంత్రి అనగాని స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. 'ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ శ్రమిస్తున్నారు. పెట్టుబడులను ఏపీకి తేవడంలో చంద్రబాబు మరోసారి తన సత్తా చాటారు. మూడు ప్రాంతాలకూ సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు. మిగిలిన రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుండడంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కట్టాయి. మొత్తం రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగాలు రావడం ఏపీపై పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం. అన్ని కీలక శాఖలతో ఒప్పందాలు కుదరడమనేది పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వెళ్లడం.. ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం. సీఐఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించింది. ప్రతి జిల్లాకూ పరిశ్రమలను తీసుకొచ్చారు. విశాఖలో సదస్సు జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేశారని' కొనియాడారు.

## వ్యవసాయంలో సాంకేతికతతో సత్ఫలితాలు



శ్రీకాకుళంః వ్యవసాయంలో సాంకేతికతతో సత్ఫలితాలు వస్తాయని, రైతులకు అవగాహన పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఇటీవల ప్రమోషన్స్ పొందిన వ్యవసాయ శాఖ అధికారులు మంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎనిమిదేళ్లుగా పరిష్కారానికి నొచుకోని సమస్యను పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు. అన్నివేళలా అన్నదాతలకు అందుబాటులో ఉంటూ సాగు దిగుబడులు పెంచి వ్యవసాయం లాభసాటిగా మార్చాలని మంత్రి సూచించారు. రైతులకు పూర్తి స్థాయిలో సాంకేతిక సలహాలు,అవగాహన కార్యక్రమాలు చేపడతామని మంత్రికి హామీ ఇచ్చారు.ఎనిమిదేళ్లుగా ఎటువంటి పదోన్నతులకు నోచుకోని 22 మందికి డిడిఏల నుంచి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారులుగా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు చొరవతో ప్రమోషన్స్ లభించాయని సంతోషం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నేతలు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.డి.ప్రవీణ్,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## ఎగ్ కార్టుల ఏర్పాటు చేస్తున్నాం



ప్రకాశం / తూర్పునాయుడుపాలెం, నవంబర్ 16 : రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ మరియు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ వారి సహకారంతో కొండపి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఎగ్ కార్ట్స్ తోపుడు బండ్లను ఆదివారం నాడు మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలలో ఆర్థిక పరిపుష్టిని, సామాజిక భద్రత దిశగా పౌష్టికాహారం అందించే లక్ష్యంతో డిఆర్డిఏ వెలుగు స్వయం సహాయక బృంద మహిళలకు ఎగ్ కార్ట్ తోపుడుబండ్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. ఈ ఎగ్ కార్ట్స్ ఏర్పాటు ద్వారా కోడిగుడ్లు వాటి ఉత్పత్తులను మహిళలు వినియోగించి వారిలోని పౌష్టికాహార లోపాన్ని అధిగమించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక ఎగ్ ఎగ్ కార్ట్స్ బండి ఏర్పాటుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెంచుతామన్నారు. కొండపి నియోజకవర్గంలోని ఆరు నియోజకవర్గాలకు ఆరు ఎగ్ కార్ట్స్ బండ్ల ఏర్పాటుకు లబ్ధిదారులను గుర్తించి బండి ఏర్పాటుకు ఆర్థిక సాయం చేశామన్నారు. 4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఇంటికొక పారిశ్రామికవేత్త లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, స్వయం ఉపాధి ప్రోత్సాకాలతో %జూ%4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలన దిశగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.మహిళలు స్వయం ఉపాధికి ఎగ్ కార్ట్సఉపయోగపడతాయన్నారు.

# నేషన్ ఫస్ట్ అనే విధానంతో ఆలోచించాలి

**● ఛాయ్ వాలా దేశానికి ప్రధాని అయ్యారంటే భారత రాజ్యాంగమే కారణం ● దేశాభివృద్ధికి జస్టిస్ వంటి వారి గైడెన్స్ అవసరం. ● 75 ఏళ్ల రాజ్యాంగం సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ● ఏపీ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహణ... హాజరైన సీజేఐ గవాయ్, ఏపీ సీజే ఠాకూర్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నేషన్ ఫస్ట్ అనే విధంగానే ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనా మిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోందని... ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలో అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీజేఐ జస్టిస్ గవాయ్, ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నారంటే అందుకు భారత రాజ్యా ంగమే కారణమని అన్నారు. ఇలాంటి సందర్భంలో అంబే ద్కర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థే :** సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయ వ్యవస్థేనని ముఖ్యమంత్రి అన్నారు. 'సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్లు అయిపోతున్నారు... వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు.. వన్ పర్సన్ వన్ ఓట్.. అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం. కొన్ని దేశాల్లోని ఓటర్లకు సమాన హక్కులు ఉండవని... ఓటు హక్కు విషయంలో పేద-ధనిక, లింగ బేధాలు లేని దేశంగా భారత్ దేశం ఉందని చెప్పారు. ఓటు విషయంలో ఇంకా పేద-ధనిక తారతమ్యాలు ఉన్నాయని... ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలని సీఎం సూచించారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే... ఈ తారతమ్యాలు మాయం అవుతాయని అభిప్రాయపడ్డారు. అందుకే నేను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నామని.. దీనికి అందరి నుంచి సహకారాన్ని కోరుతున్నానని సీఎం చెప్పారు. ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని... ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాలని.. వసుధైక కుటుంబం భావన ఉండాలని వివరిం చారు. అలాగే ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలని... ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐ స్థాయిలో ఉన్నా... చాలా సింపుల్‌గా ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు. సమానవత్వానికి సీజేఐ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని... చాలా మంచి మనస్సున్న వ్యక్తి జస్టిస్ గవాయ్ అనే చెప్పారు. తన విధి నిర్వహణలో గవాయ్ మంచి తీర్పులు ఇచ్చారని... ప్రజలంతా ఆ తీర్పులు గుర్తు పెట్టుకునేలా ఉంటాయని చంద్రబాబు అన్నారు. గవాయ్ లాంటి వారు దేశాభివృద్ధి కోసం నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని కోరారు. అమరావతిలో ఈ సదస్సు జరుగుతోంది... సీజేఐ బీఆర్ గవాయ్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచే వచ్చారని సీఎం వివరించారు. తాను నేను సీఎంగా, సీజేఐగా గవాయ్, ఏపీ సీజేగా ధీరజ్ సింగ్ ఠాకూర్ ఉన్నామని... మేం మా విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

# రూ.6.90 కోట్లతో 20 కమ్యూనిటీ హాళ్లు

**● అందరికీ అందుబాటులో ఉండేలా నిర్మాణాలు ● యువత భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిర్ణయాలు ● కొప్పెరపాడులో బీసీ కమ్యూనిటీ హాలు ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి**



అద్దంకి: ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, అన్ని వర్గాల వారికీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం, జే.పంగలూరు మండలంలోని టి.కొప్పెరపాడు గ్రామంలో నిర్మాణం పూర్తయిన బీసీ వడ్డెర కమ్యూనిటీ హాలును, గోకులం షెడ్డును ఆదివారం నాడు మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.6.90 కోట్ల వ్యయంతో 20 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. ఇందులో తొలుతగా నిర్మాణం పూర్తి చేసుకున్న వడ్డెర కమ్యూనిటీ హాలును అతి తక్కువ సమయంలో నాణ్యతగా నిర్మించారని కితాబునిచ్చారు. కమ్యూనిటీ హాళ్లను వివిధ కార్పొరేట్ సంస్థలతో పాటు పరిశ్రమల యాజమాన్యాలు, దాతలు తమ సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి ముందకు వస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కొప్పెరపాడు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి విద్యుత్ సంస్థల నుంచి రూ.20 లక్షల సీఎస్ఆర్ నిధులను అందజేసిందని విషయాన్ని మంత్రి గొట్టిపాటి వివరించారు. ఊరిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. ఊరి బయట నిర్మిస్తే ఎవరికీ ఉపయోగం ఉండదన్నారు. జే.పంగలూరు మండలంలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న కొండమూరు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న కొండ మంజులూరు కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న పంగలూరు బీసీ యాదవ కాలనీ కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న తక్కెళ్లపాడు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న బూధవాడ ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న అలవలపాడు ముస్లిం కమ్యూనిటీ హాలు నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. సంతమాగులూరు మండలంలో రూ.9.5 లక్షలతో నిర్మిస్తున్న ఏల్చూరు కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న కొమ్మాలపాడు కాపు కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న కామేపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న కుందుర్రు బీసీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న పరిటాలవారి పాలెం బీసీ కమ్యూనిటీ హాలుతో పాటు బల్లి కురవ మండంలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న వైదన ముస్లిం కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న కొమ్మినేని వారి పాలెం ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు కొరిశపాడు మండలంలో రూ.20 లక్షలతో నిర్మాణం చేపట్టిన రావినూతల ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న ప్రాసంగులపాడు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.25 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఎస్టీ కమ్యూనిటీ హాళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. లియువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు...లి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లి యువతకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఈ సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ధీటుగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఎంతో మంది ఒప్పందాలు చేసుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు రాబోతున్నాయని మంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యువత ఇకపై ఉద్యోగాల కోసం తమిళనాడు, కర్ణాటక వంటి పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఆంధ్రప్రదేశ్ లోనే ఉద్యోగాలు లభిస్తాయని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా ఇబ్బందులకు గురి చేసిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. భర్తలు చనిపోయిన వారి భార్యల వితంతు పెన్షన్లను కూడా నిలిపి వేసి అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒకేసారి లక్షన్నర మంది వితంతువులకు పెన్షన్లు అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా దాదాపు రూ.33 వేల కోట్లను పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్న రాష్ట్రం, దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. అర్హులైన అందరికీ పెన్షన్లు అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు టి.కొప్పెరపాడులో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఇప్పటికే రూ.4.50 కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పిన ఆయన, అనంతరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. అదే విధంగా రెండు గుళ్లకు కూడా దూప, దీప నైవేద్య పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మోటుపల్లి నుంచి కుంద వరకు ఉన్న రోడ్డును జాతీయ రహదారిలో కలిపేందుకు కేంద్రానికి విజ్ఞప్తి పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు అందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం బల్లికురవ మండల పరిధిలోని ముక్తేశ్వరం మేజర్ కాలువ పూడిక తీత పనులను మంత్రి పరిశీలించారు. చివరి ఎకరానికి కూడా సజావుగా నీరు పారేలా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లిటీ కొట్టు వద్దే సమస్యల పరిష్కారం...లి జే.పంగలూరు మండలం రామకూరు వద్ద ప్రజలతో కలసి టీ తాగిన మంత్రి గొట్టిపాటి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. తమ దృష్టికి తీసుకొచ్చిన గ్రీవెన్స్ కు సంబంధించి వెంటనే పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రామకూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన మహ్మద్ వలి కుటుంబ సభ్యులను కలిసి తన సానుభూతి తెలిపారు. ఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయ పడిన అదే గ్రామానికి చెందిన దొడ్డక శ్రీను కుమారుడు చిన్నారి అభిరామ్ ను పరామర్శించారు. అదే విధంగా కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న మస్తాన్ రావుకు మంత్రి గొట్టిపాటి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్పపీడనం ఎఫెక్ట్.. తెలంగాణ, ఏపీలో భారీ వర్షాలు!

అమరావతిః అల్పపీడన ప్రభావంతో తెలంగాణ, ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో శనివారం ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా తమిళనాడు వైపు కదులుతుందని వాతావరణ శాఖ ప్రకటించింది. దీని ప్రభావంతో బంగాళాఖాతం నుంచి తూర్పు తమిళనాడు మీదుగా ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా, రాయలసీమ వైపు వర్షాలు విస్తరించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. నేడు దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అతి భారీ వర్షాలు, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నవంబర్ 18న నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. అల్పపీడనం ప్రభావం దక్షిణ ప్రాంతాలకే పరిమితం కావడంతో ఉత్తర కోస్తాంధ్రలో మాత్రం పొడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. వాయువ్య భారతం నుంచి గాలులు పెరగడం వల్ల శనివారం కోస్తాంధ్ర, రాయలసీమలో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి.



"జర్నలిజంలో కేంద్ర సందిగ్ధత ఏమిటంటే మీకు తెలియనిది మీకు తెలియదు."
బాబ్ వుడ్వార్డ్



"అందరికంటే కష్టపడి పనిచేయండి. విజయం సాధించడానికి ఇది ఏకైక మార్గం."
బార్బరా వాల్టర్స్



# పెట్టుబడుల హబ్‌గా ఏపీ



● చంద్రబాబు, లోకేష్‌ల శ్రమ ఎనలేనిది ● ఈ సదస్సు చరిత్రను తిరగరాస్తుంది
● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ఏపీ స్టేట్ బ్యూ రో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్ గా మార్చడంలో చంద్రబాబు, లోకేష్ ల శ్రమ ఎనలేనిదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వీరిద్దరూ రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్ గా మార్చడానికి పడుతున్న, శ్రమ కష్టం ప్రజలకు చాలా స్పష్టంగా కనబడుతోంది. దేశ విదేశాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి అనేక మంది ప్రతినిధులు సీఐఐ సమ్మిట్ కు వచ్చారు. వేరు వేరు దేశాల నుంచి కంపెనీల యాజమాన్యాలు రావడం జరిగింది. విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ చారిత్రాత్మకమైనది. ఇంత పెద్ద ఎత్తున ఈ సమ్మిట్ నడపడం గొప్ప విషయం. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల కోసం పెట్టిన సమ్మిట్ లో భోజనాల కోసం కొట్టుకోవడం జరిగింది. ఇన్ని వేల మందిని సమన్వయపరిచి సమ్మిట్ నిర్వహించడం చాలా అరుదైన విషయం. ఎంతో కష్టపడి లక్షల కోట్లు పెట్టుబడులు తీసుక రావడం సామాన్య విషయం కాదు. దేశ విదేశాల నుండి ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషి అద్వితీయం. అందుకు ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచింది. జగన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయి. పెట్టుబడుల వికేంద్రీకరణ, వేగంగా రాయలసీమ అభివృద్ధి, పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా వెళ్లడం ఇది ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం. నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోస్టాఫ్ వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్ కు తీసుకొచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా %జ××% భాగస్వామ్య సదస్సు నిలిచింది. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించింది. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయి.ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధాన కారణం.రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకొని పెట్టుబడుల వర్షం కురిపించడం చంద్రబాబు, లోకేష్ గారికి పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజనన్ ను చూపింది. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం. అంచనాలకు మించి పరిశ్రమలు రాష్ట్రం వైపు రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్కి వచ్చిందని నిరూపితమైంది. సదస్సుకు ఒక రోజు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద మొదలైంది. రూ.3,65,304 కోట్లు పెట్టుబడులతో 1,26,471 ఉద్యోగావకాశాలు సృష్టించే 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం బలపడింది. తొలి రోజు ఒక్కరోజే రూ.8.26 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు, వాటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు నమోదవడం ఏపీ అభివృద్ధికి సోపానం. ఏపీ సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది.ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల హబ్గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచింది. జగన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయి. సీఎం చంద్రబాబు ఈ 17 నెలల కాలంలో 20 ఇండస్ట్రియల్ పాలసీలు తెచ్చారు. పర్యాటక రంగాన్ని ఎంతో అభివృద్ధి పరుస్తున్నారు. కంపెనీలు ప్రజలకు బాగా ఉపయోగపడాలి, యువతకు ఉద్యోగాలు రావాలన్నదే ఆయన ఉద్దేశం. కంపెనీలు పెట్టడానికి ముందుకొచ్చేవారికి నష్టం చేకూరకూడదనేదే చంద్రబాబు ఆలోచన. గతంలో చంద్రబాబు పంచిన ఫలాలు నాలాంటివారందరో నేటికీ అనుభవిస్తున్నారు. నా పిల్లలు సైతం అనుభవిస్తున్నారు. లక్షలాదిమంది చంద్రబాబు ఫలాలు అందుకున్నవారిలో ఉన్నారు. అన్నింటిలోనూ ఆయన దూరదృష్టి, గొప్పదనం కనబడుతోంది. లోకేష్ మమ్మల్ని ప్రోత్సహిస్తూ మీరంతా మిస్సైల్స్ లాగా పనిచేయాలంటూ మమ్మల్ని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు. వారు చూపిన మార్గంలోనే మేం నడుచుకుంటాం. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందగలదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు.

# రాజకీయాల్లోకి వస్తున్నా



● వంగవీటి రంగా కుమార్తె ఆశ కిరణ్ ప్రకటన ● ఏ పార్టీలో చేరతారనే అంశంపై సర్వత్రా చర్చ వంగవీటి రాధా పట్ల సానుకూలంగా ఉన్నకూటమి ప్రభుత్వం
● బెజవాడ రాజకీయ ముఖ చిత్రం మారే ఆస్కారం ఉందన్న విశ్లేషకులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వంగవీటి మోహన్ రంగా కుమార్త, రాధా సోదరి వంగవీటి ఆశ కిరణ్ రాజకీయాల్లోకి వచ్చే సూచనలు కనపడుతున్నాయి. మొన్నటి సారస్వత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోపం ఏపీ అంతా పర్యటించి కూటమి అభ్యర్థుల గెలుపునకు మాజీ శాసన సభ్యులు వంగవీటి రాధా గట్టిగా పని చేశారు. ఎన్నికల తరువాత వంగవీటి రాధాకు కూటమి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభిస్తుందని అంతా భావించారు. అయితే అధికారంలోకి వచ్చిన 17 నెలల తరువాత కూడా ఎటువంటి పదవులను ఇవ్వలేదు. అయితే రాధా తన అసమ్మతిని ఏ విధంగా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలోనే రంగా వారసురాలిగా ఆయన కుమార్తె ఆశ కిరణ్ పూర్తిస్థాయి రాజకీయాల్లో ఎంట్రీ ఇస్తారని, దీనికి సంబంధించిన ఓ అధికారిక ప్రకటన రేపో, మాపో ఉండొచ్చని చెబుతున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. విజయవాడ బందరు రోడ్డులోగల రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగు పెట్టే విషయాన్ని తోసిపుచ్చట్లేదు. రాజకీయాల్లోకి వచ్చే విషయంపై మరోసారి మాట్లాడదామని అన్నారు. విజయవాడతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో వంగవీటి రంగా వారసత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ బాధ్యతను తీసుకుంటారా? అని అడిగిన ప్రశ్నను దాటవేశారు. దీనిపై మరోసారి మాట్లాడతానని చెప్పారు. రంగా ఒక్క కాపు కులానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని అన్నారు. రాధా రంగా మిత్ర మండలిలో కొంత విభేదాలు ఉన్నాయని, అందరినీ ఒక తాటికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని, దీని కోసం బయటికి వచ్చానని అన్నారు. ఇకపై రంగా అభిమానులను క్రమం తప్పకుండా కలుస్తానని, వారికి ఏ అవసరం వచ్చినా నేనున్నాననే ధైర్యం ఇస్తానని చెప్పారు. ఏ పార్టీలోకి వెళ్లాలి అనే విషయంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. వంగవీటి రాధా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. తమ ఇద్దరి బాటలు వేరైనా ఆశయం ఒకటేనని వ్యాఖ్యానించారు.రాధాకు జగన్ నుంచి పిలుపు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 17 నెలలు కావస్తున్నా, రాధాకు ఆ పార్టీ నుంచి ఎటువంటి ప్రోత్సాహం లభించలేదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ రాధా విషయంలో సానుకూలంగానే ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సామాజిక, ప్రాంతీయ అంశాల కారణంగా ఇప్పటి వరకు రాధాకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం ఇవ్వలేకపోయిందని సీనియర్లు చెబుతున్నారు. ఆలస్యంపై రాధా కూడా ఇంత వరకు ఎటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు. ఈ నేపథ్యంలోనే మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తారనే ప్రచారం జోరుగా సాగింది. ఆ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ.. ఆయన ఇంటికి వెళ్లడంలో అప్పట్లో చర్చనీయాంశమైంది. ఆ తరువాత వైసీపీ అధినేత వైఎస్ పార్టీ నాయకులు చెబుతున్నారు.

# వీధి కుక్కల బెడదకు చెక్

● నియంత్రణకు మార్గదర్శకాలను జారీ చేసిన మున్సిపల్ శాఖ ● 197 మంది శిక్షణ పొందిన హ్యాండ్లర్లు ● రేబిస్ సోకిన కుక్కలకు ప్రత్యేక షెల్టర్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో వీధి కుక్కల బెడదను పరిష్కరించడానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఒక పద్ధతి ప్రకారం వ్యవహరిస్తోంది, ముఖ్యంగా జంతు జనన నియంత్రణ మరియు యాంటీ-రేబిస్ వ్యాక్సినేషన్ పై దృష్టి సారించింది. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పి. సంపత్ కుమార్, జంతు జనన నియంత్రణ నియమాలు, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కఠినంగా పాటించవలసిన మార్గదర్శకాలను అన్ని మున్సిపల్ కమిషనర్లకు జారీ చేశారు. వీధి కుక్కల జనాభాను నియంత్రించడానికి మరియు కుక్క కాటు ప్రమాదాన్ని తగ్గించడానికి, ఆరోగ్యానికి ముఖ్యమైన ప్రమాదంగా మారకుండా ఉండేందుకు, సురేష్ కుమార్ , సంపత్ కుమార్ అన్ని కమిషనర్లను పటిష్టంగా దృష్టి సారించాలని ఆదేశించారు. వీధి కుక్కల జనాభాను సమర్థవంతంగా నియంత్రించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. 2024 జూన్ నుండి, మేము ఈ దిశగా అనేక చర్యలు తీసుకున్నాము," అని సురేష్ కుమార్ , సంపత్ కుమార్ తెలిపారు.వీధి కుక్కల జనాభా సుమారు 5.15 లక్షలు.అన్ని మున్సిపాల్టీల్లో జూన్ 1 నాటికి 2,24,732 వీధి కుక్కలకు శస్త్రచికిత్స ద్వారా సంతాన నిరోధకత చేయబడింది. అప్పటి నుండి, మరో 1,36,656 కుక్కలకు సంతాన నిరోధకత చేయబడింది. 45 మున్సిపాల్టీల్లో ఆపరేషన్ థియేటర్లు మరియు కెన్నెల్స్ వంటి మౌలిక సదుపాయాలతో కేంద్రాలను ఏర్పాటు చేయగా, మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మొత్తంగా, 197 మంది శిక్షణ పొందిన హ్యాండ్లర్లు మరియు డాగ్ క్యాచర్లను నియమించారు.ముఖ్య కార్యదర్శి రేబిస్ సోకిన కుక్కలను గుర్తించి, అవసరమైతే వాటిని ప్రత్యేక పౌండ్లు/షెల్టర్లలో ఉంచాలని సూచించారు. ప్రభుత్వం ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లతో ప్రారంభించి, దశలవారీగా ప్రమాదకరమైన, దూకుడుగా ఉండే జంతువుల కోసం ప్రత్యేక పౌండ్లను అమలు చేయడం ప్రారంభిస్తుంది మరియు ఆ తర్వాత ఇతర మున్సిపాల్టీలకు విస్తరిస్తుంది. ఏపీ ప్రభుత్వం రాష్ట్ర జంతు జనన నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిటీని, మరియు స్థానిక జంతు జనన నియంత్రణ అమలు మరియు పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసింది.మున్సిపల్ కమిషనర్లను ఈ క్రింది విధంగా ఆదేశించారు:రోజువారీ, వారపు సంతాన నిరోధక లక్ష్యాలతో కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలి.వీధి కుక్కల జనాభాపై తిరిగి సర్వే నిర్వహించాలి.ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి మరియు సంతాన నిరోధకత మరియు వ్యాక్సినేషన్ కోసం ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించాలి.



అంగన్‌వాడీలు, పాఠశాలల్లో పిల్లల భద్రతను నిర్ధారించడానికి అవగాహన కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తున్నారు.ముఖ్య కార్యదర్శి పాఠశాలలు, ఆసుపత్రులు, బస్ డిపోలు, రైల్వేలు మరియు క్రీడా సముదాయాలు వంటి సంస్థాగత ప్రాంతాలను గుర్తించి, వాటిని సురక్షితం చేయాలని కూడా కమిషనర్లను ఆదేశించారు.ప్రత్యేక ఆహార జోన్‌లను కేటాయించాలని రోడ్లు, బహిరంగ వీధుల్లో జంతువులకు ఆహారం ఇవ్వడాన్ని నిషేధించాలని కూడా కోరారు."ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం లేదా ఆలస్యం జరిగినా చాలా తీవ్రంగా పరిగణించబడుతుంది" .

# సీఎం మాటలను వక్రీకరించారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:సీఎం చంద్రబాబునాయుడుగారు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించేటట్లుగా ప్రతిపక్షాలు మాట్లాడటం తగదు. స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉన్నదాన్ని కేంద్రం నుండి రాష్ట్రం సుమారు రూ. 14 వేల కోట్లు తీసుకొచ్చింది. వారికి ఆర్థిక సాయం అందించి ఆదుకుంది. దానిపట్ల బాధ్యతగా ఉండాల్సింది మాని లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారు. బాధ్యతగా తీసుకొచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలన్న విషయాన్ని పక్కన పెట్టి కార్మికులు ప్లాంట్ ను ఏదో అన్నారని మాట్లాడడం మంచిది కాదు. కష్టపడి కేంద్రాన్ని ఒప్పించి రూ.14 వేల కోట్లల్లో రూ.11 వేల కోట్లు తీసుకురావడం జరిగింది. రాష్ట్రం నుంచి కూడా సుమారు రూ.2,600 కోట్లు ఆర్థిక సాయం అందించడం జరిగింది. 30 శాతం పనులు జరుగుతున్న ప్లాంట్ ని 80 శాతం పనులు జరిగేలా చేశాం. పబ్లిక్ సెక్టార్ లో ఉన్న ఏ ప్లాంట్ అయినా లాభాల్లో నడవాలంటే మేనేజ్ మెంట్, కార్మికులు బాధ్యతగా వ్యవహరించాలి. వైసీపీ నాయకులతో కలిసి కొందరు వ్యాఖ్యల్ని వక్రీకరించి మాట్లాడారు. లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.

## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000565715, ఇస్త్రల రామాంజనేయులు, అంకెం బ్రహ్మేశ్వరమ్మ | 25-Jun-24 Rs. 5,74,389/- 20-జూన్-24 నాటికి ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా చిమకుర్తి ఎస్ ఆర్ చిమకుర్తి మండలం పడమటినాయుడుపాలెం గ్రామ పంచాయతీ పడమటినాయుడుపాలెం గ్రామం డి. నం. 127/4 ఎకరాల విస్తీర్ణంలో 1-25 సెంట్లు విస్తీర్ణంలో 0-64 సెంట్లు విస్తీర్ణంలో 0.04 సెంట్లు ఆస్తి. సరిహద్దుల లోపల 240 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన స్థలం. తూర్పు: ఇస్త్రాల పెద్ద మాలకొండయ్య ఖాళీ స్థలం, పశ్చిమం: పుల్ హనుమంతరావు ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కుడల సింగయ్య ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 23660000565765, తొరటి సుబ్బయ్య, తొరటి ద్వారక | 25-Jun-24 Rs. 8,73,232/- 20-జూన్-24 నాటికి ఎనిమిది లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా - చిమకుర్తి దక్షిణ ప్రాంతం - చిమకుర్తి మండలం - పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం - పడమటి నాయుడుపాలెం గ్రామం సర్వే నెం.108/10- 54 గజాల స్థలం - దీనిలో 144 చదరపు గజాల స్థలం తూర్పున సరిహద్దుగా ఉంది: ప్రవేశం మరియు నిష్క్రమణ మరియు స్వంత రహదారి ద్వారా ఎడమవైపు మార్గం - ఈ వైపు 27.9 అడుగులు, పశ్చిమం: దిగువ రహదారి - ఈ వైపు 27.9 అడుగులు, ఉత్తరం: తోటి నాగయ్య స్థలం - ఈ వైపు 47 అడుగులు, దక్షిణం: తోటి పెడ అచ్చియ్య ఖాళీ స్థలం - ఈ వైపు 47 అడుగులు | | |
| (Loan A/C No.) 23660000567102, తొరటి నాగయ్య, తొరటి ప్రసన్న మేరి కుమారి | 25-Jun-24 Rs. 10,88,434/- 20-జూన్-24 నాటికి పది లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా చిమకుర్తి ఎస్ ఆర్ చిమకుర్తి మండలం పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం పడమటి నాయుడుపాలెం గ్రామం S. నం. 108/10 54 గడీల స్థలం విస్తీర్ణం 288 చదరపు గజాలు స్థల సరిహద్దు తూర్పు వైపు: ప్రవేశం మరియు నిష్క్రమణ మరియు ఈ వైపు స్వంత రహదారి ఎడమవైపు మార్గం 55.3 అడుగులు, పశ్చిమం: ఈ వైపు ఉమ్మడి రహదారి 55.3 అడుగులు, ఉత్తరం: ఈ వైపు తోరటి నాగేశ్వరరావు మిగిలిన స్థలం 47 అడుగులు, దక్షిణం: ఈ వైపు తోరటి సుబ్బయ్య ఖాళీ స్థలం 47 అడుగులు | | |
| (Loan A/C No.) 23660001191141, షేక చాంద్ భాషా, షేక్ బీబీజాన్ బీ | 13-Nov-24 Rs. 9,46,723/- 14-అక్టోబర్-24 నాటికి తొమ్మిది లక్షల నలభై ఆరు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా చిమకుర్తి ఎస్ ఆర్ చిమకుర్తి మండలం బుదవాలా గ్రామ పంచాయతీ ప్రాంతం బుదవాడ గ్రామం సర్వే నం. 144/1B 29.75 గాడిల విస్తీర్ణంలో స్థల విస్తీర్ణత డోర్ నెం. 3-12 RCC ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల 29.75 గాడిల విస్తీర్ణంలో లేదా 238 చదరపు గజాలు లేదా 199.92 చదరపు మీటర్ల విస్తీర్ణంలో స్థల విస్తీర్ణత ఉంది, దీనిలో 2142 చదరపు అడుగుల RCC ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో ఉంది. తూర్పు: రోడ్డు-ఈ వైపు 34 అడుగులు, పడమర: రోడ్డు-ఈ వైపు 34 అడుగులు, ఉత్తరం: షేక్ ఖాసిం సాహెబ్ ఇల్లు ఈ వైపు 63 అడుగులు, దక్షిణం: షేక్ రహీంతుల్లా ఇల్లు ఈ వైపు 63 అడుగులు | | |
| (Loan A/C No.) 23660000268764, కంకనలపాటి మల్లిఖార్జున రావు, కంకనలపాటి పద్మ | 21-Jan-25 Rs. 6,65,595/- 16-జనవరి-25 నాటికి ఆరు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల తొంబై ఐదు రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా - ఒంగోలు ఆర్.డి - చిమకుర్తి ఎస్.ఆర్.చిమకుర్తి మండలం- చిమకుర్తి నగర పంచాయతీ ప్రాంతం .చిమకుర్తి గ్రామం - రామనగర్ ప్రాంతం - బ్లాక్ నెం., 4- డోర్ నెం. 4- 204/D, అసెస్‌మెంట్ నెం.1149002076 .చిమకుర్తి గ్రామం ఎస్.నెం. 160/1 ఇల్లు మరియు స్థలం సరిహద్దుల లోపల 130.77 చదరపు గజాలు లేదా 109.84 చదరపు మీటర్ల స్థలం, వెరిన్ 573 చదరపు అడుగులు. ఆర్‌సిసి భవనం యొక్క అడుగులు అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ రిగ్తలు తూర్పున: పంచాయిత్ బజార్ ఈ వైపు 22 అడుగులు, పశ్చిమాన: సున్నపు పిచ్చయ్య ఇల్లు ఈ వైపు 22 అడుగులు, ఉత్తరాన: రామడుగు రోసయ్య ఇల్లు ఈ వైపు 53.6 అడుగులు, దక్షిణాన: దుద్దుకూరి వెంకట్రావు ఇల్లు ఈ వైపు 53.6 అడుగులు | | |
| (Loan A/C No.) 23660001384248, సొంగ భాస్కర్, సొంగ అరుణ | 29-Mar-25 Rs. 5,89,022/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల ఇరవై రెండు రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా చీమకుర్తి శ్రీ చీమకుర్తి మండలం పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయితీ పరిధి పాటిమీడపాలెం గ్రామం పడమటి నాయుడుపాలెం గ్రామం సర్వే నెం 127/6 డోర్ నెం 4-141 15.125 గడీల విస్తీర్ణం 15.125 గడీల స్థలం, దీని చుట్టూ 15.1 యాక్సి హౌస్ మరియు సైటు సరిహద్దులు 15 చుట్టూ ఉన్నాయి. లేదా 121 చదరపు గజాలు లేదా 101.64 చదరపు మీటర్ల స్థలంలో 200 చదరపు అడుగుల Acc ఇల్లు అన్ని ఫిక్స్చర్లు మరియు సౌలభ్యం హక్కులు తూర్పు: చిద్రాల బాలచంద్ర ఇల్లు , పశ్చిమం: హౌస్ ఆఫ్ సొంగా బాను , ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఇస్తర్ల ఏడుకొండలు ఇల్లు | | |
| (Loan A/C No.) 23660001397643, కోయ ఫణీంద్ర, కోయ చంద్రమ్మ | 03-Feb-25 Rs. 6,07,376/- 16-జనవరి-25 నాటికి ఆరు లక్షల ఏడు వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా చిమకుర్తి సీనియర్ చిమకుర్తి మండలం గోనుగుంట గ్రామ పంచాయతీ ప్రాంతం గోనుగుంట గ్రామం సర్వే నం 641/4 డోర్ నంబర్ 1-11 ఇందులో 16.111 గాడీలు ఉన్న ఇల్లు మరియు స్థలం సరిహద్దుల లోపల 16.11 గాడీలు లేదా 128.88 చదరపు గజాలు లేదా 108.25 చదరపు మీటర్ల స్థలం 200 చదరపు అడుగుల స్థలం అన్ని పరికరాలు మరియు సౌకర్య హక్కులతో కూడిన ఇల్లు తూర్పు: ఈ వైపు రోడ్డు 29 అడుగులు, పశ్చిమం: ఈ వైపు పంచాయతీ రోడ్డు 29 అడుగులు, ఉత్తరం: ఈ వైపు కోర్సిపాటి పోలురాజ్ ఇల్లు 40 అడుగులు, దక్షిణం: ఈ వైపు కందిమల్ల కోటిలింగం భూమి 40 అడుగులు | | |
| (Loan A/C No.) 23660001285244, బిరుదుల యెల్లయ్య, బిరుదుల ధన లక్ష్మీ | 28-Feb-25 Rs. 6,79,048/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా చిమకుర్తి ఎస్.ఆర్. చిమకుర్తి మండలం పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం పాటిమీదపాలెం గ్రామం పడమటి నాయుడుపాలెం గ్రామం విస్తీర్ణం 33/1 డోర్ నం. 4-30 15.125 గాడిల విస్తీర్ణంలో ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల 15.125 గాడిలు లేదా 121 చదరపు గజాలు లేదా 101.64 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 300 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని పరికరాలు మరియు సౌకర్య హక్కులతో ఉంది. తూర్పు: మాల్ లవరపు మోషా ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: బిరుదుల లింగయ్య ఇల్లు, దక్షిణం: బిరుదుల జాన్ వెస్లీ ఇల్లు | | |
| (Loan A/C No.) 23660001875484, మద్దుమల శంకరయ్య, మద్దుమల శివపార్వతి | 11-Jun-25 Rs. 5,38,312/- 04-జూన్-25 నాటికి ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల మూడుఎ వందల పన్నెండురూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా - చిమకుర్తి S.R - చిమకుర్తి మండలం - గోనుగుంట గ్రామ పంచాయతీ ప్రాంతం - గోనుగుంట గ్రామం S.No. 669 -డోర్ నెం. 1-96 -ఇక్కడ RCC ఇంటి ఆస్తి సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 12.50 గజాలు లేదా 100 చదరపు గజాలు లేదా 84 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 240 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో ఉంది. తూర్పు: పోటు సుబ్బారాయుడు ఇల్లు, పశ్చిమం: వెంపర్ల రాములు స్థలం, ఉత్తరం: కొంత దూరం రోడ్డు, కొంత దూరం మట్టిపాటి బాజీ ఇల్లు, దక్షిణం: చోడ మల్లిఖార్జున చారి ఇల్లు | | |
| (Loan A/C No.) 22660001144152, పుల్లగూర శ్రీను, పుల్లగూర సుల్తానమ్మ | 04-Apr-25 Rs. 5,38,140/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల నూట నలభై రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా -చిమకుర్తి జిల్లా -చిమకుర్తి మండలం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ ప్రాంతం -రాజుపాలెం లక్ష్మీపురం గ్రామం సర్వే నెం. 149/3 - 15 గాడిల స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 15 గాడిలు లేదా 120 చదరపు గజాలు లేదా 100.32 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో ఉంది. తూర్పు: బజార్, పడమర: ఆర్‌సిసి కడియం యోగయ్య ఇల్లు, ఉత్తరం: ఆర్‌సిసి కడియం సుబ్బయ్య ఇల్లు, దక్షిణం: బజార్ | | |
| (Loan A/C No.) 24660000536709, దర్శి నాగరాజు, దర్శి మౌనిక, దర్శి సుబ్బాయమ్మ | 11-Jun-25 Rs. 6,94,693/- 04-జూన్-25 నాటికి ఆరు లక్షల తొంబై నాలుగు వేల ఆరు వందల తొంబై మూడు రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా ఒంగోలు Rd సంతనూతలపాడు Sd సంతనూతలపాడు మండలం పిడతలగుడిపాడు గ్రామ పంచాయతీ పిడతలగుడిపాడు గ్రామం సర్వే నం. 209 అసెస్‌మెంట్ నెం. 677 డోర్ నెం. 3-52 ఇందులో Acc ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల పరిధిలో 234.33 చ.కి. యార్డ్‌లు దీనిలో అక్‌హౌస్ మరియు సైట్ అన్ని ఫిక్స్‌చర్స్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: పంచాయతీ బజార్, పశ్చిమం: ఆస్తి పరుశురామ రెడ్డికి చెందుతుంది, ఉత్తరం: ఆస్తి దర్శి శ్రీను, దక్షిణం: పంచాయతీ బజార్ | | |
| (Loan A/C No.) 23660000763323, చీదర్ల బాలచందర్, చీదర్ల కృష్ణ వేణి | 11-Jun-25 Rs. 7,53,300/- 04-జూన్-25 నాటికి ఏడు లక్షల యాభై మూడు వేల మూడు వందల రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా - ఒంగోలు చీమకుర్తి S.R.- చీమకురుతి మండలం - పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ పరిధి- పడమటి నాయుడుపాలెం గ్రామం S.No.4-139 - అసెస్‌మెంట్ నం.739 -15.125 గాడీల విస్తీర్ణంలో సరిహద్దుల పరిధిలో 15.125 గాడీలు లేదా 121 చదరపు గజాల 101.64 చ.గ. మీటర్ ఆఫ్ సైట్, ఇందులో 200 చదరపు అడుగుల Rcc ఇల్లు అన్ని ఫిక్స్‌చర్లు మరియు సౌలభ్యం హక్కులతో. తూర్పు: చిద్రాల బుజ్జి ఇల్లు, పడమర: సొంగ ఆంజనేయులు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఇస్త్రాల శ్రీను ఇల్లు | | |
| (Loan A/C No.) 22660000817414, అంబటి ఆంజిరెడ్డి, అంబటి సింగమ్మ | 11-Jun-25 Rs. 15,17,901/- 04-జూన్-25 నాటికి పదిహేను లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల ఒక్క రూపాయలు మాత్రమే | 11-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రకాశం జిల్లా చీమకుర్తి S R చీమకుర్తి మండలం చీమకుర్తి నగరపంచాయతీ ఏరియా చీమకుర్తి గ్రామం సర్వే నెం 731/1 చీమకుర్తి నగర పంచాయతీ వార్డు నెం 16 పాటిమీడపాలెం డోర్ నెం 16-101 దగ్గర 12.75 గడీల విస్తీర్ణం 12.75 గడీల విస్తీర్ణంలో 12.75 గడీలు ఉన్నాయి. గజాలు లేదా 12.75 గడీలు లేదా 85.68 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: హౌస్ ఆఫ్ అంబటి చిన్న పేరిరెడ్డి, , పశ్చిమం: హౌస్ ఆఫ్ అంబటి పెద్ద పేరి రెడ్డి, ఉత్తరం: మెయిన్ బజార్, దక్షిణం: బజార్ | | |
| (Loan A/C No.) 22660001254085, పొనపూడి గోవిందు, పొనపూడి సుజాత | 08-Jul-25 Rs. 4,04,558/- 08-జూలై-25 నాటికి నాలుగు లక్షల నాలుగు వేల ఐదు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 12-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** బాపట్ల జిల్లా బాపట్ల ఆర్ డి బాపట్ల మండలం అడవి గ్రామ పంచాయతీ ప్రాంతం రామచంద్రపురం గ్రామం అడవి గ్రామం డో. నెం. 535 అడవి గ్రామ పంచాయతీ రామచంద్రపురం డోర్ నెం. 6-39 అసెస్‌మెంట్ నెం. 1365 అక్రా ఇల్లు మరియు స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 121 చదరపు గజాలు లేదా 101.64 చదరపు మీటర్ల స్థలంలో 295 చదరపు అడుగుల అక్రా ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: వయిన తాతయ్య ఇంటి స్థలం, ఉత్తరం: వయిన చెంచయ్య ఇంటి స్థలం, దక్షిణం: వయిన గోవుండు ఇంటి స్థలం | | |
| (Loan A/C No.) 22660001358910, జాలాది అరుణ్ కుమార్, జాలాది జయమ్మ | 01-Jul-25 Rs. 5,78,718/- 30-జూన్-25 నాటికి ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే | 12-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** బాపట్ల జిల్లా చీరాల ఉప జిల్లా వేటపాలెం మండలం కొత్తపేట గ్రామం సర్వే నెం 531 బ్లాక్ నం 7 డోర్ నం 7-32 /1 Asst నం 1300 వడ్డే సంఘం ప్రాంతం S C నెం 4455202008789 242 చదరపు గజాల విస్తీర్ణం =202.3 చదరపు మీటర్ల స్థలం మరియు అకౌంటెంట్ నివాస గృహం, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కింది సరిహద్దుల్లో ఉంది 242 చదరపు గజాల విస్తీర్ణం =202.3 చదరపు మీటర్ల స్థలం మరియు అకౌండెంట్ నివాస గృహం, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులు 300 చదరపు అడుగుల విస్తీర్ణం తూర్పు: పంచాయతీ రోడ్ 33-00, పశ్చిమం: కసుకుర్తి శేషమ్మ ఆస్తి 33.00, ఉత్తరం: జాలాది ప్రసాద్ రావు స్థలం 66-00, దక్షిణం: కసుకుర్తి కృపా రావు స్థలం 66-00 | | |
| (Loan A/C No.) 23660000576264, బిల్లా ప్రవీణ్ కుమార్, బిల్లా నాగ దివ్య | 29-Mar-25 Rs. 5,10,277/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల పదివేల రెండు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 12-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** బాపట్ల Sro జిల్లా 24-11-2022 నంబరు 9838/2022. బాపట్ల జిల్లా బాపట్ల ఆర్ డి బాపట్ల మునిసిపాలిటీ వార్డ్ నం. 32 ప్రాంతం నం. 17 పశ్చిమ బాపట్ల గ్రామం డి. నం. 386/1 72.6 చదరపు గజాల స్థలం దానిలో డోర్ నం. 17-2-54/1 అక్టోబరు 17-2-54/1 అక్టోబరు 17-2-54/1 అక్టోబరు 17-2-54/1 అక్టోబరు 17-60 చదరపు గజాల స్థలం మరియు దాని సరిహద్దులో 60.70 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 260 చదరపు అడుగుల అక్టోబరు ఇల్లు మరియు 35 చదరపు అడుగుల అక్టోబరు బాత్రూమ్ అన్ని సౌకర్యాలు మరియు సౌకర్య హక్కులతో ఉన్నాయి. తూర్పు: బిల్ లా పెతురు స్థలం, పశ్చిమం: బిల్లా నాగరాజు ఇంటి స్థలం కొంత విస్తీర్ణం మరియు 3 చదరపు గజాల స్థలం. అడుగు వెడల్పు గల ఉమ్మడి మార్గం కొంతవరకు ప్రవేశించడానికి మరియు బయటకు వెళ్ళడానికి, ఉత్తరం: బిల్లా చిన్న ఇంటి స్థలం, దక్షిణం: సలగల రామారావు స్థలం | | |
| (Loan A/C No.) 23660000672153, పరిశపోగు కిరణ్, పరిశపోగు మణిమ్మ | 29-Mar-25 Rs. 5,83,379/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల ఎనభై మూడు వేల మూడు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే | 12-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** బాపట్ల Sro జిల్లా 21-03-2023 న బాపట్ల జిల్లా బాపట్ల ఆర్ డి బాపట్ల ఆర్ 0 బాపట్ల మునిసిపాలిటీ వార్డ్ నెం. 10 లొకాలిటీ నెం. 5 కర్లపాలెం రోడ్ ప్యాడిసన్‌పేట తూర్పు బాపట్ల గ్రామం డి. నెం. 671/1 96.8 చదరపు గజాల స్థలం డోర్ నెం. 51-32/16 అసెస్‌మెంట్ నెం. 1019025520 ఇంటి విస్తీర్ణం. సరిహద్దుల లోపల 96.8 చదరపు గజాల స్థలం లేదా 81.31 చదరపు మీటర్ల స్థలంలో 590 చదరపు అడుగులు ఇల్లు మరియు 45 చదరపు అడుగులు బాత్రూమ్ అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో. తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: సొరెడ్డి వెంకటేశ్వరమ్మ ఇంటి స్థలం, ఉత్తరం: మండల పద్మ ఇంటి స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు | | |
| (Loan A/C No.) 23660001873748, గుండుబోయిన పోలిరెడ్డి, గుండుబోయిన వెంకటేశ్వరమ్మ | 11-Jun-25 Rs. 6,31,052/- 04-జూన్-25 నాటికి ఆరు లక్షల ముప్పై ఒక్క వేల యాభై రెండు రూపాయలు మాత్రమే | 12-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చిరాల S.R.O తేదీ.16-12-2020 యొక్క రిజిస్టర్.సేల్ డీడ్ నెం.6041/2020 ప్రకారం షెడ్యూల్) ప్రస్తుతం బాపట్ల జిల్లా -చిరాల S.D-చిరాల మండలం -తోటవారిపాలెం గ్రామ పంచాయతీ - ఏపురుపాలెం గ్రామం S.No.507/4 -ఆస్తి సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల A.C. విస్తీర్ణం. 0-05 సెంట్లు లేదా 242 చదరపు గజాలు లేదా 202.31 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: 10 లింక్‌లు వెడల్పు గల్లీ-ఈ వైపుకు 50 లింక్‌లు., పశ్చిమం: రంగినేని సుబ్బారావు స్థలం-ఈ వైపుకు 50 లింక్‌లు., ఉత్తరం: కోట కోటేశ్వరరావు స్థలం-ఈ వైపుకు 100 లింక్‌లు., దక్షిణం: రంగినేని సుబ్బారావు స్థలం-ఈ వైపుకు 100 లింక్‌లు. | | |
| (Loan A/C No.) 23660002349518, కుంచర్ల రామణమ్మ, కుంచర్ల పవన్‌కళ్యాణ్, కుంచర్ల శ్రీనివాసరెడ్డి | 11-Jun-25 Rs. 7,84,998/- 04-జూన్-25 నాటికి ఏడు లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే | 12-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** బాపట్ల జిల్లా - బాపట్ల ఆర్.డి. - కావూరివారిపురం గ్రామ పంచాయతీ - గవినివారిపాలెం గ్రామం S.No. 6/6 - 93 చదరపు గజాల స్థలం - దీనిలో డోర్ నంబర్ 31-1 - అసెస్‌మెంట్ నంబర్ 208 - RCC ఇల్లు మరియు సైట్ సరిహద్దు. సరిహద్దుల లోపల 93 చదరపు గజాల విస్తీర్ణం లేదా 78.12 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 400 చదరపు అడుగుల RCC ఇల్లు మరియు 200 చదరపు అడుగుల స్థలం సిట్ అవుట్ మరియు 30 చదరపు అడుగుల స్థలం బాత్రూమ్ ఫిక్చర్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: గల్లి-ఈ వైపుకు 32 లింకులు, పశ్చిమం: కుచల శ్రీనివాస రెడ్డి ఆస్తి-ఈ వైపుకు 32 లింకులు, ఉత్తరం: కుచల చిన వెంకటేశ్వరులు ఎడ్డీ ఆస్తి - ఈ వైపుకు 60 లింకులు, దక్షిణం: కుచల పోలిరెడ్డి రెడ్డి ఆస్తి - ఈ వైపుకు 60 లింకులు | | |
| (Loan A/C No.) 24630000027837, దాసరి ప్రకాష్, దాసరి మహాలక్ష్మీ | 28-Feb-25 Rs. 8,44,511/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఎనిమిది లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల పదకొండు రూపాయలు మాత్రమే | 12-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** బాపట్ల జిల్లా చిరాల ఎస్ డి చిరాల మండలం రామ కృష్ణపురం గ్రామ పంచాయతీ చీరాల గ్రామం సర్వే నం. 334/3A/1A పాత బ్లాక్ నం. 22 డోర్ నం. 22-132 ప్రస్తుత బ్లాక్ నం. 11 డోర్ నం. 11 56 అసెస్‌మెంట్ నం. 1192 ఆస్తి. బౌండరీల లోపల 88 చదరపు గజాలు లేదా 73.61 చదరపు మీటర్ల స్థలం విస్తీర్ణంలో ఉంది, దీనిలో 378 చదరపు అడుగులు RCC భవనం మరియు 42 చదరపు అడుగులు RCC బాత్రూమ్ అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: నందముడి నాన్ ఆస్తి 20 అడుగులు, పశ్చిమం: ఈ వైపుకు ఉమ్మడి మార్గం 20 అడుగులు, ఉత్తరం: ఈ వైపుకు దుడ్డు సుశీల ఆస్తి 40 అడుగులు, దక్షిణం: గనగవరపు యోహాను ఆస్తి-ఈ వైపుకు 39.03 అడుగులు | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 15/11/2025
స్థలం : ప్రకాశం / బాపట్ల, ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం



suryaeditpage@gmail.com

## సరస్వతి కోవెల



పుస్తకం హస్తభూషణమే కాదు
మస్తిష్క వికాస సాధనం కూడా !
విజ్ఞాన సంపదల అమూల్య నిధి
జ్ఞాన కాంతులను వెదజల్లే పెన్నిధి !
నన్ను నాకు పరిచయం చేసిన నేస్తం
గుణ మచ్చులను చెరిపే అక్షర లేపనం !
విజ్ఞాన సుగంధాల్ని వితరణ చేసే..
సరస్వతి కొలువైన గుడి గ్రంధాలయం !
పుస్తకాన్ని నమ్మితే ఉజ్వల ఉన్నతి..
గ్రంధాన్ని చులకన చేస్తే అధోగతి !
భూమిని నమ్మితే దేహ దృఢత్వం..
పుస్తకాన్ని నమ్మితే మనో వికాసం !
విజయ తీరాలకు చేర్చే పుస్తకం..
ఓటమిని ఓడించే పదునైన ఆయుధం !
అజ్ఞాన చీకట్లను చిదిమే తీర్థ స్థలం..
వెలుగులు నింపే వేదిక గ్రంధాలయం !
పుస్తక పఠనం జీవనోపాధికి మార్గం..
గ్రంధ అధ్యయనం వ్యక్తిత్వ వికాస వరం !

**మధుపాళీ – 9949700037**

## ఈ బంధమేనాటిదో!



హలా!
రవి తిరిగేవేళ,
దరహాసాలొలికిస్తూజి
నా ఎదురుగా ఉంటావు.
నీ ఆగమన చరణ కింకిణులతో,
నను మైమరపిస్తావు.
సంజవేళ అయిష్టంగానే
వీడ్కోలు చెబుతుంటావు.
దిగులు సోకిన రేయిలో,
గడిచిన తీపి ఘడియల్ని,
నీ పద్మనేత్రపుటూసులను
నెమరేసుకుంటూ,
మళ్లీ నీ రాకకై ఎదురుచూస్తుంటా...
చీకటిని చెరిపేస్తూ,
కరకిరణుడు విచ్చేసిన వేళ,
తిరిగి నా చెంతకొచ్చేస్తావు.
హే వధూటీ!
ఈ అవినాభావసంబంధం
ఏనాటిదో కదా!

**వేమూరి శ్రీనివాస్ 9912128967**

## మట్టి పరిమళాల సేద్యం



మట్టిలోని తత్వం
మనసును తట్టి లేపుతుంది
మానవత్వపు పుట్టుకను
తన సొంతం చేసుకుంది!
రైతు సేద్యం తో దేవుడికి
నైవేద్యం అందించే అన్నపాత్ర
పంటల పుట్టినిల్లుగా ప్రతి జీవికి
ఆహారం అందించే అక్షయపాత్ర!
పరిమళాలు వెదజల్లే మల్లెలు
వాటి పుట్టుక మట్టిలోనే
నిలువ నీడ నిచ్చే చెట్లు
నిలిచి ఉండేది మట్టిలోనే!
ఎండల్లో పండ్లను ఇస్తూ
వానల్లో పంటలు ఇస్తూ
చలి కాలంలో పూలందిస్తూ
త్రికాలాల్లో వరాలిచ్చే భూమాత!
మంచివన్నీ మట్టిలో పుట్టిన మాణిక్యాలే
ఘనమైన వజ్రం జననం మట్టినుండే
ఎన్ని పూలతోటలకు యజమాని తాను
ఎన్ని విజయాల బాటలకు దారి తాను!
ప్రకృతిని ప్రసవించిన ప్రాణదాత
అడుగులకు బాటలు వేసే సహనశీలి
మట్టి పరిమళాల సేద్యం
ఇంటింటా మురిపాలు సాధ్యం!!

**జగ్గయ్య.జి – 9849525802**

## శిఖామణి కి సప్పా ఎక్స్ లెన్స్ అవార్డ్ -2025



రాజమహేంద్ర వరానికి చెందిన ప్రముఖ నాట్య గురువు డా. సప్పా దుర్గా ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ప్రతీ ఏటా ఇచ్చే సప్పా ఎక్స్ లెన్స్ అవార్డు 2025 కోసం సాహిత్య విభాగం లో ప్రముఖ కవి, కవి సంధ్య సంపాదకుడు. డా. శిఖామణి ఎంపిక అయ్యారని . రాజమహేంద్ర వరం. -నటరాజ నృత్య నికేతనం ప్రకటించింది. నవంబర్ 23 ఉదయం రాజహేంద్రవరం లో అవార్డుల ప్రదాన సభ ఉంటుంది. సంగీత,సాహిత్య, కళా, సామాజిక తదితర రంగాలలో వంశీ రామ రాజు, ఆర్. మల్లికార్జున రావు,పొత్తూరి సుబ్బారావు, హేమసుందర్ వంటి ప్రముఖులు వున్నారు.

## ఎంఎల్ ఎస్ స్నిగ్ధా రెడ్డి బాలసాహిత్య పురస్కారం - 2026"

ఎంఎల్నిగ్ధారెడ్డి జ్ఞాపకార్థం బాలసాహిత్య వేత్తలకు నగదు పురస్కారం అందజేయాలని వారి కుటుంబం సంకల్పించిదని . తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతికృష్ణ ప్రకటించారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేసారు. బాలసాహిత్య కవులను, రచయితలను వారు ప్రచురించిన పుస్తకాలను పంపవలసినదిగా కోరుతున్నామన్నారు. 2023, 2024, 2025 సంవత్సరాల్లో ప్రచురితమైన బాలసాహిత్యం పుస్తకాలను రెండు కాపీలను క్రింది చిరునామాకు 31.12. 2025 లోగా పంపించాలని సూచించారు. విజేతకు జూలైలో హైదరాబాద్ లో జరిగే తెలుగు సాహితీవనం వార్షికోత్సవంలో రూ 5,000 నగదు తో పురస్కార ప్రదానం ఉంటుంది. విజేతలు తప్పనిసరిగా సభకు వచ్చి పురస్కారం అందుకోవాలని ఆమె కోరారు. ఈ పురస్కారం నిమిత్తం పరిశీలనకు పంపిన పుస్తకాలను తిప్పి పంపడం వీలుకాదని స్పష్టం చేసారు. పుస్తకాలు పంపవలసిన చిరునామా: అరుణ నాయుడు తోట,ఎన్ సిఎల్ ఎల్ బి గోదావరి, సి-బ్లాక్ ఎ-502, పైప్ లైన్ రోడ్, జీడిమెట్ల, హైదరాబాద్-67. సంప్రదించాల్సిన సెల్ నెంబర్ :63019 30055



# రాసక్రీడ, జల క్రీడాభి వర్ణనలు

## శ్రీ మహాభాగవత కథ-61



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

కం|| చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

తనను ఆరాధిస్తూ వుండమని చెప్పిన శ్రీకృష్ణుడి పలుకుల వల్ల, అతడితో కూడిక వల్ల, గోపికలు వారి మనస్సులలో అమితంగా కలిగున్న విరహతాపాన్ని ఒక్కసారిగా విడిచి పెట్టారు. సరిగ్గా ఆ సమయంలోనే, శ్రీకృష్ణుడు, నానారకాల మూర్తులను ధరించి, వలయాకారంగా సంచరిస్తూ, చిత్రాకారుడై, రమణీ మణులతో రాసక్రీడకు ఉపక్రమించాడు. గోపకలంతా గోపాలుడి చుట్టూ వలయాకారంగా, ఒకరి చేతులు మరొకరు పట్టుకుని, భ్రమణం చేశారు. బహువిధాలుగా గోచరించే ముఖ విన్యాసాలతో, హస్తపాద విన్యాసాలతో రాసలీల భాసిల్లింది. చరాచర ప్రపంచానికి ఆనందాన్ని కలగచేసింది. శ్రీహరి ఇనుమడించిన ఉత్సాహంతో రాసక్రీడకు ఉపక్రమించాడు. ఇద్దరు పడుచులు వీణలను అందుకుని ఇంపుగా వాయించసాగారు. పాట కూడా పాడసాగారు. అప్పుడు కృష్ణుడు నిశ్చలంగా తన పిల్లనగ్రోవిని విలాసంగా చేతులో తీసుకుని పెదవుల ముందు వించి పూరించసాగాడు. గోపాంగనల మధ్య నిలిచాడు. గోపికలు ఎంతమంది వున్నారో అందరికీ కృష్ణులుగా తానేర్పడి, ఆ రాసమండలాన్ని ఏర్పారు చేశాడు. జగన్మోహనుడై తన చరణాలను దగ్గరికి చేర్చాడు. సమస్థితిలో నిలుచుని, అంజలి పుటాల్లో పుష్పాలు చల్లాడు. తన హస్తాలను గోపికాజనుల గొంతు మీద వుంచాడు. వారి పాటను అనుసరిస్తూ విచిత్రమైన పాద సంచారాలు చేస్తూ, రాసక్రీడ అనే ఆటలో ప్రవేశించాడు. కొనసాగించాడు.

ఆ సమయంలో సలుపుతున్న ఆ రాసక్రీడ సకల జనుల మనస్సులకు ఉల్లాసాన్ని కలగ చేసింది. గోపికా స్త్రీలంతా ఒక్కొక్కరు, ఒక్కొక్క కృష్ణుడితో కూడుకున్నవారై ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. కృష్ణుడు గోపికలతో రాసక్రీడ చేస్తుంటే, అంబర వీధిలో దేవతా ప్రభువులు నిలిచి వీక్షించారు. ఆకాశం నుండి దుందుభులు మ్రోగాయి. గంధర్వ పతులు పాడారు. దేవతా స్త్రీలంతా ఆనంద పారవశ్యంతో తమ భర్తలమీద సోలి, వాలిపోయారు. గోపికలు అలా కృష్ణుడితో కలిసి రాసక్రీడ జరుపుతుంటే ఆ రాత్రి మెల్లగా గడిచింది. యమునా నది నీటి తుంపురులతో, అడవి పూల పరిమళంతో చల్లటి గాలి వీచింది. రాసక్రీడ చేయడం వల్ల గోపికా స్త్రీలకు పట్టిన చెమట పోగొట్టింది ఆ గాలి. అప్పుడు గోపికలు ఒక్కొక్కరే కృష్ణుడి సరసన చేరి ఆడుతూ, పాడుతూ, కృష్ణుడిని శ్లాఘిస్తూ, అలసి పోయారు. అలసిన ఆ గోపికలను తన చిరునవ్వులతో, మృదువైన చేతి స్పర్శతో, అనురాగపు చూపులతో, ముచ్చటైన మాటలతో, శ్రీహరి మన్నించాడు.

అలా భగవంతుడైన శ్రీకృష్ణుడు తాను ఆత్మారాముడైనప్పటికీ, ఎందరు గోపికా స్త్రీలున్నారో అందరు కృష్ణులుగా ఏర్పడి, గోపికలతో రాసక్రీడ సలిపాడు. అప్పుడు ఆ గోపికా స్త్రీలంతా కూడి, కృష్ణుడు తమతో పాటుగా నవ్వాడని, తమనే చూశాడని, తమతో వేడుకగా మాట్లాడాడని మనస్సులలో అనుకుని, ఇదంతా తమ పూర్వ జన్మ పుణ్యమని శ్లాఘించుకున్నారు.

రాసక్రీడ ముగిసిన తరువాత చెమట పట్టిన దేహాలను శుభ్రం చేసుకోవడానికి యమునా నదిలో దిగారు. ముందు గోపికలు ప్రవేశించి, అడుగు లోతు, మోకాలి లోతు, నడుము లోతు అని చెప్పుకుంటూ జలాల్లోకి ప్రవేశించారు. యమునా నదీ తరంగాలు వచ్చి వారిని తాకసాగాయి. వారంతా నీళ్లలో తమ బింబాలను, చంద్ర బింబాన్ని చూసుకున్నారు. నీటిని అరచేతులతో పైకి ఎగిరే విధంగా ఎగజిమ్మారు. కృష్ణుడి చేతుల నుండి చల్లుతున్న నీళ్లలో తడిసిపో యారు. సరసపు మాటలు చెప్పుకున్నారు. గోపికలు చేతుల నిండా నీళ్లు తీసుకుని కృష్ణుడి మీద చల్లారు. చల్లుతూ తత్తర పడ్డారు. పడుతూ వినోదించారు. గోపికలు చల్లిన నీళ్లకు శ్రీకృష్ణుడు తడిసిపోయాడు.

జలక్రీడ అయిన తరువాత శ్రీకృష్ణుడు గోపికలతో కూడి నీళ్లలో నుండి బయటకు వచ్చి, వస్త్రాలు, ఆభరణాలు ధరించారు. అలా శ్రీహరి శరత్కాలంలో గోపికా స్త్రీలతో అస లితేంద్రియుడై క్రీడించాడు. సకల జీవుల్లో సర్వం తానై చరించే సర్వేశ్వరుడికి గోపికలు పరంగనలు కారు. అన్నీ ఆయనే కాబట్టి తనతో తానే క్రీడించాడు. 'సర్వం విష్ణుమయం జగత్' అనేది అర్థం చేసుకోవాలి. ఇంతలో వేకువ జాము కావడంతో గోపికలు కృష్ణుడితో క్రీడలు చాలించి అతడి దగ్గర సెలవు పుచ్చుకుని, పోవడానికి మనస్సు రాకపోయినా, విధిలేక తమ ఇండ్లకు చేరారు. గోపికల భర్తలు కృష్ణుడి మోహంలో పడిపోయినందున భార్యలను ఏమీ అనలేదు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## పుస్తకాల తోటలో (65) డా: అమ్మిన @ 77298 83223





తెలుగు బాల సాహిత్యం మునుముందుకు దూసుకు పోతున్న సుందరమైన సమయంలో తెలంగాణ ప్రాంతం లోని ఉమ్మడి ఖమ్మం జిల్లా తనదైన తీరులో ముందుకు పోతుంది అందుకు కారకులైన అధ్యాపకులు అందరికీ అభినందనలు, ఈ బాల సాహితీ కృషి మొత్తం మూడు వర్గాలుగా సాగుతోంది,

పిల్లల కోసం రాసే పెద్దలు, పిల్లలతో సామూహిక వ్రాయించి పుస్తకాలు ప్రచురించే సంపాదకులు, కేవలం ఒక్కో విద్యార్థి వ్రాసిన బాలసాహిత్యాన్ని పుస్తకాలుగా ప్రచురించి సహృదయత చాటుకుంటున్న సంస్థల బాధ్యులు మరో వర్గం, కారణాలు ఏమైనా విద్యావ్యవస్థకు చెందిన వారే అధికంగా బాలసాహితీ వికాసం కోసం కృషి చేయడం గమనించాల్సిన విషయం,

ఈ కృషిలో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఏసూరి సాయి నవీన వ్రాసిన మేలైన 20 కథలు "నవీన క(థా)వనం" అనే పేరుతో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కె.ప్రభుదాస్ దాతృత్వంతో కథా సంపుటి ప్రచురించారు,

తెలుగు అధ్యాపకురాలు పురిమళ్ళ సునంద గారి ప్రేరణతో కథా రచన ప్రారంభించిన సాయి నవీన తాను చూసిన సంఘటనలనే అందమైన బాలల కథలుగా వ్రాసింది, ఈ కథా సంపుటిలోని మొత్తం 20 కథలు సామాజిక విషయాలే ప్రధాన వస్తువులుగా సాగాయి,

అతి గారాబం వల్ల కలిగే అనర్థాలే కాక తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో సమానత్వం చూపించాలి అనే సందేశం అందించిన చక్కని కథ "అమ్మాయి జీవితం" రామారావు తన కొడుకు అర్జున్, కూతురు అనూష, లను పెంచడంలో చూపించిన భేదం చివరికి తన జీవితానికి తోడుగా నిలిచిన కూతురు అనూష ఔదార్యం ఈ కథలో మనం స్పష్టంగా చదవవచ్చు.

సాధారణంగా పిల్లల మధ్య స్నేహభావంలో ఉండే వ్యత్యాసాలు తద్వారా జరిగే పరిణామాలు కళ్ళకు కట్టినట్టు చెబుతూ వరుణ్, హేమంత్, శివ, అనే ముగ్గురు మిత్రుల మధ్య తలెత్తిన వాదనలు వివాదాలు వివరణతో సాగిన కథ "విలువ" అవసరం ఎప్పుడైనా ఏరకంగానైనా రావచ్చు అనే హెచ్చరికతో ఈ కథ ముగుస్తుంది,

డబ్బు విలువ తెలుసుకొని ఖర్చు చేస్తేనే దానికంటూ ఒక విలువ ఉంటుంది, లేకపోతే అనేక కష్టాలు ఎదుర్కోవాలి అనే మంచి సందేశాన్ని పంచిన ఎంచక్కని కథ "పొదుపు" చిరు హాస్యం రంగరించి చెప్పిన మరో మంచి కథ "తమ్ముడు తెచ్చిన మార్పు" అనిల్ కు గల బద్ధకం ను అతని తమ్ముడు సునీల్ ఎలా పోగొట్టే ప్రయత్నం చేశాడో ఈ కథ చదివితే తెలుస్తుంది,

తరచూ తల్లితండ్రులు గొడవలు పడటం వల్ల పిల్లలకు ఎలాంటి అసౌకర్యం నష్టం కలుగుతాయో కళ్ళకు కట్టినట్టు చెబుతూ సాగిన చక్కని కథ "అజేయ ప్రేమ" ఇదే కోవకు చెందిన మరో కథ "పిల్లల ద్వారా కలిసిన ప్రేమ" ఇందులో రాము, జానకి అనే దంపతులు మనస్పర్ధలతో విడిపోయి చివరికి వారి పిల్లల ద్వారా కలవడం ఈ కథలోని విశేషం,

ఏ పనినైనా నీతి నిజాయితీలతో చేస్తే విజయం మన సొంతం కావడం తథ్యం అని చాటిన కథ "నిజాయితీ" తోటి మనిషిని కష్టకాలంలో ఆదుకోవడమే నిజమైన మానవత్వం అని నిర్ధారించిన ఎంచక్కని కథ "మానవత్వం" వీటితోపాటు ఏనుగుల ఐక్యత, సంకల్పబలం, డబ్బు ఫలితం, ఫలించిన పోరాటం, ప్రకాష్ తెలివి, ఆనందాకాశ్, తదితర కథలు సాయి నవీన సామాజిక పరిశీలన దృష్టికి అద్దం పడతాయి,

కథా వస్తువుల ఎంపిక విషయంలో శత శాతం విజయం సాధించిన రచయిత్రి కథలు రాయడంలో వాక్య నిర్మాణం కాలాల ఏకతీరు గురించిన శ్రద్ధ చూపకపోవడంతో చదువరులకు కాస్త గందర గోళం కలిగిస్తుంది, ఇటువంటి లోపాలు సవరించుకొని సరళమైన వాక్యాలతో ఏకరీతి కాలగమనం పాటిస్తూ ఇలాంటి మంచి కథలు మరిన్ని రాయాలని కోరుకుంటూ... చిరంజీవి "ఏసూరి సాయి నవీన" అక్షర కథా కృషిని అభినందిస్తూ ఆశీర్వదిద్దాం ఈ "నవీన కథావనం" ను ఆస్వాదిద్దాం.

నవీన క(థా)వనం టపిల్లల కథలుఊ పేజీలు:80, వెల:100/-రూ, ప్రతులకు: బోగోజు ఉపేందర్ రావు ఖమ్మం, సెల్: 94947 73969.

## నీతిని బోధించే 'విశ్వ తేజం' కథలు





పిల్లలకు కథలు వినడం అంటే చాల ఇష్టం. ఈ మధ్య కాలంలో పిల్లలు కథలు వినడమే కాకుండా రాస్తున్నారు కూడా. అలా సిద్దిపేట జిల్లా అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విశ్వతేజ కూడా 6వ తరగతి నుండే కథలు రాయడం ప్రారంభించాడు. విశ్వతేజలో ఉన్న ప్రతిభను గుర్తించిన హిందీ ఉపాధ్యాయుడు భైతి దుర్గయ్య అతడికి తగిన ప్రోత్సాహం అందించారు. దాంతో అతి తక్కువ సమయంలోనే అద్భుతమైన కథలు రాసి మంచి బాల రచయితగా ఎదిగాడు విశ్వతేజ.

విశ్వతేజ రాసిన కథలలో నుండి కొన్నింటిని ఎంపిక చేసి, దాతల సహాయంతో 'విశ్వతేజం' అనే పుస్తకంగా ప్రచురించారు భైతి దుర్గయ్య గారు. పుస్తక ముందుమాటలో ' విశ్వ బాలమేధావి తేజ' అంటూ ప్రముఖ బాల సాహితీవేత్త డా. అమ్మిన శ్రీనివాస రాజు గారు విశ్వతేజను అభినందిస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ కథల పుస్తకంలో ఉన్న కథలన్నీ వాస్తవ సంఘటన ఆధారంగా రూపొందించినవే. పిల్లలు కూడా సులభంగా చదువుకొని అవగాహన చేసుకునేలా ఇందులోని కథలు ఉన్నాయి.

'విశ్వతేజం' పుస్తకంలో మొత్తం 18 కథలున్నాయి. మొదటి కథ 'బుద్ధి బలం' తొందర పాటుతో ఏ నిర్ణయం తీసుకోకూడదని కండ బలం కన్నా బుద్ధి బలం మిన్నని ఈ కథ ద్వారా తెలియజేశాడు. చెప్పుడు మాటలు వినడం వలన చేటు జరుగుతుందని వివరించిన కథ ఇది. మన మేలుకోరి సాయం చేసే వారిని ఎగతాళి చేయకూడదని 'ఏనుగు మాట వినుంటే' అనే కథ ద్వారా తెలియజేశారు. ఎవరైన మంచి చెప్తే వినాలి అనేది ఇందులో సారాంశంగా ఉంది. ఈర్ష, ద్వేషాలతో దేనిని సాధించలేమని, కష్టపడి సాధించింది మాత్రమే మన సొంతమవుతుందని 'అసూయ' కథ తెలియజేస్తుంది. 'బడి గంట' కథ క్రమశిక్షణతో చదివితేనే చదువు బాగా వస్తుందని తెలియజేసింది.

అడవికి వచ్చిన వింత జంతువుల బారి నుండి కోతి తనకు వచ్చిన ఆలోచనతో అడవిలోని జంతువులను ఏ విధంగా రక్షించిందనేది కోతి ఆలోచన కథలో ఉంది. సేంద్రియ ఎరువులను వాడటం ద్వారా నాణ్యమైన పంట పండించి మంచి లాభాలను పొందవచ్చని 'రసాయనాలు వద్దు' అనే కథ ద్వారా తెలిపాడు. 'గాలిపటం' కథ ద్వారా పెద్దలు చెప్పిన మాటలు వినాలని, అలా వినకపోతే ఎట్లాంటి నష్టాలు జరుగుతాయనేది ఉదాహరణ పూర్వకంగా తెలియజేశాడు. ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ద్వారా అంబులెన్స్ కు సమాచారం వెళ్లే విధంగా ఉండాలనే, ఒక అద్భుతమైన ఆలోచన చేసి 'భావిశాస్త్రవేత్త' అనిపించుకున్నాడు. 'చదువుకున్న రైతు' కథ ద్వారా చదువు వ్యవసాయం చేయ దానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశాడు. ఆధునిక కాలంలో పిల్లలు ఫోన్లో గేమ్ ఆడటం ద్వారా ఏ విధంగా నష్టపోతున్నారనేది "బెట్టింగ్ గేమ్" కథలో ఉం ది.

'సింధూరం' అంటూ రాసిన కథ పహల్ గామ్ లో జరిగిన సంఘటనను గుర్తుకు తెస్తుంది. కష్టపడి పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చునని 'మార్పు' కథ తెలియజేస్తుంది. 'వేసవి పతంగి' కథ పెద్దలు చెప్పిన మాటలు వినాలని తెలియజేస్తుంది.

తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం ద్వారా నష్టాలు జరుగుతాయని 'తొందరపాటు' కథ తెలియజేస్తుంది. ఆపదలో ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, శత్రువైన ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాలని 'ఆపదలో సహాయం' అనే కథ ద్వారా తెలియజేశాడు. ఐకమత్యం లేకపోవడం వలన ఏ విధంగా నష్టపోతామనే విషయాన్ని 'కలిసి ఉంటే..' కథ ద్వారా తెలియజేశాడు. 'బైక్' కథ చిన్నతనం లోనే విద్యార్థులు బైకు నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయనే హెచ్చరికను తల్లిదండ్రులకు, పిల్లలకు తెలియజేసేలా ఉంది. ఇలా ఇందులో ఏ కథను తీసుకున్న ఎదో ఒకనీతి ఉన్నది. భవిష్యత్తులోవిశ్వతేజ మరెన్నో మంచి కథలు రాస్తూ ఉత్తమ రచయితగా ఎదగాలని ఆశిద్దాం.

'విశ్వతేజం' పుస్తక వెల. 50 రూ.లు
ప్రతులకు.. భైతి దుర్గయ్య, సెల్. 9959007914.

**సమీక్షకులు... కందుకూరి భాస్కర్, 9441557188.**

## పి.టి. మాధవ్ "పంచవటి" (5) నాటికల సమీక్ష



పిటి మాధవ్ ఒత్తి రీత్యా న్యాయవాది, ప్రవృత్తి రీత్యా నాటక రచయిత. వృత్తిపట్ల ఎంత అంకితభావం ఉందో, రచయితగా అంత నిజాయితీ ప్రతిభా నైపుణ్యాలు ఉన్న రచయితగా ఆయన రచనలు రంగస్థల వేదికలపై సమర్థులైన దర్శకులు నటులు సాంకేతిక నిపుణుల సహకారంతో ప్రదర్శింపబడ్డ ప్రతిచోట ప్రేక్షకులను స్పందింప చేసి ఆలోచింపచేసి చప్పట్లు కొట్టించి.. ప్రదర్శించిన సమాజాలకు బహుమతుల పంట పండించిన నాటికలే! ఇందుకు నిదర్శనం ప్రతి రచనలో ఇతివృత్తం వైవిధ్యంగా సాగుతుంది. చట్టాలు పోలీసులు కోర్టులు సామాన్యులు నిజాయితీపరులు మానవత్వం మూర్తీభవించిన మనుషులు, మనుషుల రూపంలో ఉన్న రాక్షసులు, సమాజంలోని వ్యక్తుల స్వార్థం- నిస్వార్థం వీటన్నింటిని దృశ్య కావ్యాలుగా, పసందైన సంభాషణలతో ప్రేక్షకులను రంజింపచేస్తాయి. అందమైన కల కరిగిపోయినంతసేపటిలో, వేగంగా కదిలిపోయే దృశ్య మాలికలతో ఉత్కంఠ భరితంగా ప్రేక్షకుడిని ఊపిరి బిగబట్టి చూసేలా చేసి, ఔచిత్యవంతమైన రచయిత ఇచ్చిన ముగింపుతో ఏకభవింప చేస్తాయి. చేదైన కఠోర సత్యాన్ని మింగించి ఆంతరంగిక మనో శుచి శుద్ధికి మాటల వైద్యం చేసే న్యాయవాది ఈ రచయిత. వర్తమాన కాలానికి దొరికిన ప్రతిభా ఉత్పత్తులు కలిగిన మానవత మూర్తి భావించిన, ఆంతర్యంలో రుషితుల్యుడైన రచయిత మాధవ్. అందుకే అతడి రంగస్థలం రచనలు కావ్యాలై సార్వత్రిక సత్యాలై, విశ్వజనహితమైన సందేశాలై, ప్రేక్షకుల గుండెల్లో స్థానం సంపాదించిన కళాత్మక కృతులు. పరిషత్తులు ప్రేక్షకులకు జాతీయస్థాయి నాటక నాటికల పోటీలు అని ప్రకటించుకుని, ప్రచారం చేసుకునే నేపథ్యంలో ఆ పదానికి నిజమైన అర్థం విలువ సంతరింప చేసే రచయిత పిటి మాధవ్ అని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ, ప్రవాసాంధ్రులుగా ఉన్న పొరుగు రాష్ట్రాల్లోని ప్రేక్షకుల మదిని దోచిన ఆత్మీయ నాటక బంధు, హితైషి, యధార్థ సత్యవాది.

ప్రతి రచయితకు ఒక సామాజికనేపథ్యం స్పష్టమైన దృక్పథం వర్తమాన సమాజా న్ని తనదైన పరిశీలన పరిశోధనతో సమస్య మూలాలను వెతికి వాటిలోని న్యాయసంగతమైన నిష్కర్షను, అన్యాయంతో కూడిన స్వార్థం మోసం వ్యామోహం బరితెగింపుకు అక్షరబద్ధం చేసి వాస్తవాలను ఫ్రేములుగా రీల్స్ గా ప్రేక్షకులుగా విచ్చేసిన వారి విలువైన సమయాన్ని ఒక క్షణం కూడా వృధా పోనీయక పకడ్బందీగా, విజయవంతమైన సినిమాల స్క్రీన్ ప్లే రీతిలో నాటక రచన పటిష్టంగా బిగువైన రచనా శిల్పంతో సజీవ పాత్ర చిత్రణ చేసిన దర్శకుని చేతికి ఇస్తే ఆ ప్రదర్శన నాటక కళ అత్యున్నత ప్రమాణాలతో ప్రేక్షకులకు 'చాక్షుసీక్రతువుగా' పది కాలాల పాటు గుర్తుండిపోయే ఉత్తమ రచనగా, కళాకృతిగా ఆవిష్కారమవు తుంది. సాహిత్యం ఆలోచనామృతమన్న ఆర్ష వాక్కుని అక్షరసత్యంగా అటు పఠనీయ సాహిత్యంగా, ఇటు ప్రదర్శన కళారూపంగా రూపుదిద్దుకొని తెలుగు నాటక రంగంపై చిర ప్రతిష్టను సమకూర్చి పెడుతున్నాయి. ఇది ఇటీవల జనరల్ బోగీలు నాటిక రచన ప్రదర్శన వరకు ఈ పరంపర సాగుతోంది. సందర్భం వచ్చింది కాబట్టి ఇది రచయితగా పిటి మాధవ్ ఇప్పటివరకు చేసిన రచనల మూల్యాంకనం తప్ప ప్రస్తుతించటం కోసం రాసిన పొగడ్తల, పాక్షిక సత్యాలతో రాసింది కాదని మనవి. వస్తు,విషయ పరిపుష్టి కలిగిన కళారూపాలని సమగ్రంగా సమీక్షిం చుకొని రాయబడ్డ హృదయంలో నుంచి సంతృప్తికరమైన ప్రశంసా వాక్యాలుగా, అక్షర రూపం దాల్చిన ఆలోచనల సమాహారంగా, రచయిత నిజాయితీకి- సమీక్ష కుని నిజాయితీ తోడై నిలిస్తే వెలువడే నిస్వార్థిక సాంద్రమైన భావనాలహరి. ఇక ప్రస్తుతం ఆలోచనా విషయాలుగా ఉన్న మాధవ్ గారి ఐదు రచనలు గురించి సంక్షిప్తంగానే ఆయన మరి కాస్త వివరంగా చూద్దాం. ఒక క్రమంలో ఈ రచయిత నాటికలను పరిశీలించి వాటిలోని ఉత్తమోత్తమ గుణాలను మీ ముందుంచే ప్రయత్నం చేస్తాను ముందుగా లినల్లకోటు నవ్వింది లి నాటిక:. ప్రతి వ్యక్తిలోని అభిరుచికి అపేక్షకు అద్దం పట్టేది -ఎంచుకునే వృత్తి. ఆ వృత్తికి నూటికి నూరు శాతం న్యాయం జరగాలంటే వ్యక్తిగత నిబద్ధత కూడా తోడైతే ప్రవృత్తిగా, వృత్తిగత అనుభవా లను అభివ్యక్తం చేసి, సమాజం ముందు ఉంచి బాధ్యులను ప్రత్యక్షంగా, ఇతరులను పరోక్షంగా ఆలోచింపచేసే గుణం ఆ వ్యక్తిని ఊరికే ఉండనివ్వదు. అతడి అభిరుచి కళారూపాల్లో దీన్నో ఒకదాన్ని ఎంచుకొని దీక్షగా తపస్సుగా పరమ పవిత్రంగా యజ్ఞంగా తన భావ పూర్ణ హవిస్సులను ప్రేక్షక దేవుళ్లకు పూర్ణాహుతిగా సమర్పిస్తుంది. అలాగా పి.టి మాధవ్ నాటక రచన ప్రస్థానంలో తొలి అడుగు తనకు సుపరిచితమై తాను జీర్ణించుకోలేని సత్యాలు నిద్ర పట్టనివ్వకపోవడమే కాక అసహనానికి గురి చేస్తుంటే రాయాలన్న తపన.. పర్యవసానంగా వెలువడిన ప్రథమకృతి "నల్లకోటు నవ్వింది".

చట్టానికి ధర్మానికి మధ్య ఉన్న సరళరేఖను స్పష్టంగా దర్శింపచేయాలన్న దీక్షతో రాసిన నాటిక. ప్రధానంగా ప్రామిసరీ నోటుకు మూడేళ్ల గడువు తొలగిపోవాలని, కోర్టుల ఫీజులు సామాన్యుడికి, లేని వాడికి, సమాజంలో దోపిడికి, నిర్హేతుకమైన వివక్షకు బలయ్యే బలహీనుడికి అది మోయలేని భారంగా మారి న్యాయదేవతకు దూరంగా నిలిచిన వారి ఆర్థిక భారాన్ని తగ్గించి వారు కూడా ధైర్యంగా నిర్భయంగా సహేతుకమైన చట్టబద్ధమైన న్యాయం చేకూర్చమని కోర్టులను ఆశ్రయించే పరిస్థితి ఉన్నప్పుడే ప్రజాస్వామ్య విలువలకు 'మృగరాజ్యంలో మృగన్యాయంలా' కాకుండా మనుష్య సమా జంలో న్యాయాన్ని ధర్మాన్ని కుంటు పడనీయకుండా సమాజాన్ని అసత్యాలతో రోగగ్రస్తం కానీ రాకుండా, మానసిక వైకల్యానికి గురికాకుండా కాపాడడం సాధ్యమవుతుంది' అన్న తథ్యాన్ని ప్రేక్షకులు ముందు నిలబెడు తుంది. మనుషుల్ని నమ్మి వారి అవసరానికి స్పందించి తమ నోరు కట్టుకుని ఆర్థికంగా దాచుకున్న దాన్ని దోచి ఇస్తే తీసుకున్న వ్యక్తి కృతఘ్నుంగా వ్యవహ రించి అప్పు తీర్చడం మాట అటు నుంచి అసలు తీసుకోలేదని అబద్ధం ఆడితే ?! ఉద్యోగం కోసం అర్థం అవసరమై, కూతురు పెళ్లికి కట్నం సమకూర్చలేని నిస హాయ స్థితి ఎదురైతే అటు భార్యాభర్తల మధ్య అనుబంధానికి అడ్డుతగులుతూ ఇటు సంతానం ద్వేషంతో రగిలిపోతుంటే ఆ ఇల్లు ఆ కుటుంబం ఆ వ్యక్తులు ఎంత మానసికంగా నలిగిపోతారో చూపు తుంది. సన్నివేశ పరంపర అలా సాగిపోతుంది అప్పు తీసుకున్న వారు మొహం చాటేస్తుంటే, కోర్టులు, లాయర్ నోటీసులు పంపితే అప్పుడు ఆ మనుషులు అగ్గి మీద గుగ్గిలమై అప్పిచ్చిన వాడిపై నిప్పుల వర్షం కురిపించడం మామూలే!

**(మిగతా వచ్చేవారం)**

# దళిత సాహిత్యం.. చైతన్య కిరణం.

దళిత సాహిత్యం: సామాజిక సంస్కరణకు చైతన్య కిరణం

భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో, నర్సీ మెహతా అనే రచయిత వాడిన "హరిజన" శబ్దాన్ని మోహన్దాస్ కరమ్చంద్ గాంధీ విస్తృతంగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. మతపరంగా 'దేవుని బిడ్డలు' అనే అర్థంలో ఆ పదాన్ని ప్రచారం చేసినా, అది తమ ఆత్మగౌరవానికి భంగకరమని దళితులు నిరసించారు. అప్పటి నుండే "దళిత" అనే శబ్దం ఆత్మ గౌరవానికి, సమైక్య శక్తికి ప్రతీకగా వాడుకలో ఉంది. దళితులు ఆ పేరుతో పిలిపించుకోవడానికి ఇష్టపడుతూ, తమ భావాలను వివిధ సాహిత్య ప్రక్రియల ద్వారా అందిస్తున్నారు. అన్ని భారతీయ భాషల్లోనూ "దళిత సాహిత్యం" పేరుతోనే రచనలు చేస్తున్నారు. దళిత సాహిత్యం – ఆత్మగౌరవ నినాదం శతాబ్దాల తరబడి జరిగిన పోరాటంలో వ్యక్తమైన ఆత్మ గౌరవ నినాదమే "దళితం". అణగారిన బతుకుల ఆవేదనను అర్థం చేసుకునేందుకు దోహదపడేదే దళిత సాహిత్యం. తెలుగు సాహిత్యంలో ఇది అణగారిన వర్గాల గొంతుకగా వెలుగొందుతోంది. సామాజిక అసమానతలను ఎత్తిచూపుతూ, న్యాయం కోసం పోరాట స్ఫూర్తిని రగిలిస్తోంది. భవిష్యత్తులో దళిత సాహిత్యం మరింత సమగ్ర చైతన్యాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది. "కన్నీటి కథలే మా సాహిత్యం, స్వాభిమానం మా సంతకం."అనుకునే వర్ధమాన కవులను, కవయిత్రులను వెన్నుతట్టి ప్రోత్సహించవలసిన అవసరం నేడు ఎంతో ఉంది. ఈ చైతన్యం సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడాలి.

భవిష్యత్తు దిశగా దళిత సాహిత్యందళిత సాహిత్యం సామాజిక సమస్యలను లోతుగా విశ్లేషించే దిశగా సాగాలి. కేవలం అణచివేత కథనాలతో పాటు, సమష్టి పరిష్కారాలను సూచించే రచనలు రావాలి. సమానత్వ భావన: ఇతర సామాజిక సమూహాలతో సంబంధాలను బలోపేతం చేస్తూ, సమానత్వ ఆలోచనలను ప్రోత్సహించాలి. ఆశావాదం %ఽ% స్వాభిమానం: రచనలు ఆవేదనకే పరిమితం కాకుండా, ఆశావాదాన్ని, స్వాభిమానాన్ని నింపాలి. రచనా శైలిలో వైవిధ్యం కవిత్వం, కథలు, నవలలతో పాటు డిజిటల్ మాధ్యమాల్లో సాహిత్యాన్ని విస్తరించాలి. కవి తుల్లిమల్లి విల్సన్ సుధాకర్ గారి మాటలు ఇక్కడ ప్రస్తావించదగినవి: "దళిత కవిత్వం అంటేనే ప్రశ్నించడం." %-% వ్యవస్థలోని లోపాలను, అసమానతలను సూటిగా ప్రశ్నించడమే దళిత సాహిత్యం యొక్క ముఖ్య లక్షణం అంటారు. అదే విధంగా, ప్రొఫెసర్ ఫడ్కే వంటి విమర్శకులు దళితుల జీవితానుభవమే వారి సాహిత్యానికి వస్తువు, శైలి అవుతుంది అని చెప్పడం వాస్తవం. సాహిత్య ఉన్నత్యాన్ని





సాధించడానికి, యువతను ఆకర్షించేందుకు సినిమా, నాటకం వంటి కళారూపాలతో సాహిత్యాన్ని మిళితం చేయాలి. అలాగే, దళిత సాహిత్యం స్త్రీలు, ఇతర అణగారిన వర్గాల సమస్యలను కూడా సమగ్రంగా చర్చించాలి. ఈ సాహిత్యం సామాజిక చైతన్యాన్ని విస్తృతంగా పాఠకులకు చేరవేయాలి.

దళిత సాహిత్యం: ఆదరణ, శైలి, మార్పులుదళిత సాహిత్యం నేడు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఇది అణగారిన వర్గాల ఆవేదన, సంఘర్షణ, స్వాభిమాన ఆకాంక్షలను శక్తివంతంగా వ్యక్తం చేస్తుంది. సామాజిక అసమానతలపై తీవ్ర విమర్శను, అనుభవజన్య రచనల ద్వారా ముందుకు తెస్తోంది. ఈ సాహిత్యం ఆదరణ పొందడంలో దళిత రచయితల స్వీయానుభవాలు, సామాజిక చైతన్యం కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యావంతులైన యువత ఈ సాహిత్యాన్ని ఆదరిస్తూ, సామాజిక న్యాయం కోసం పోరాటానికి బలం చేకూరుస్తోంది. రచనా శైలి దళిత సాహిత్యంలో సూటిగా, ఆవేశపూరితంగా ఉంటుంది. ఇది సంక్లిష్ట భాషను విడనాడి, సామాన్య జన భాషలో రచనలను అందిస్తుంది. కవిత్వం, కథలు, నవలలు, ఆత్మకథల రూపంలో ఈ సాహిత్యం తన విశిష్టతను చాటుతోంది. అయితే, ఈ రచనలు కొన్నిసార్లు ఆవేగానికి మాత్రమే పరిమితమై, సాహిత్య సౌందర్యాన్ని విస్మరిస్తున్నాయనే విమర్శ కూడా ఉంది.

చారిత్రక నేపథ్యం: దళిత సాహిత్యం కుల వ్యవస్థకు వ్యతిరేకంగా శతాబ్దాలుగా అణగారిన గొంతులను వినిపిస్తూ, సమాజాన్ని జాగృతం చేస్తోంది. 1985 తర్వాత: దళిత సాహిత్యం కవిత్వం, కథలు, నవలల ద్వారా దళితుల బాధలు, పోరాటాలను వెలుగులోకి తీసుకు వచ్చి, సమాజంలో కుల వివక్షపై చర్చలు రేకెత్తించి, బహుజన రాజకీయానికి పునాది వేసింది.

ప్రముఖుల ప్రభావాలు: జ్యోతిబా ఫూలే, పెరియార్, అంబేద్కర్ భావజాలంతో పాటు, మార్క్సిజం ప్రభావం కూడా దళిత సాహిత్యంలో కనిపిస్తుంది. "దేశీయ మార్క్సిజం" అనే భావన కూడా తెలుగు దళిత సాహిత్యంలో చర్చనీయాంశమైంది.

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ఆశించే మానవతా దృక్పథాన్ని ఆశించడం, వాస్తవికతకు ప్రాధాన్యమిచ్చి జీవితానుభవాలను సృజనీకరించడం దీని ముఖ్య లక్షణాలు.

భవిష్యత్తులో దళిత సాహిత్యం మరింత సమగ్రంగా రూపొందాల్సిన అవసరం ఉంది. సామాజిక సందేశంతో పాటు సాహిత్య సౌందర్యాన్ని జోడించడం, విస్తృత పాఠకులను ఆకర్షించే రచనా శైలిని అభివృద్ధి చేయడం అవసరం. అలాగే, ఇతర సామాజిక సమస్యలతో దళిత సమస్యలను అనుసంధానం చేస్తూ, సమష్టి స్పృహను రేకెత్తించే రచనలు రావాలి. దళిత సాహిత్యం తన గొంతును బలోపేతం చేస్తూ, సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడాలి. "మౌనం మా బలం కాదు, మా స్వరం ప్రపంచాన్ని చీల్చుతుంది."అనే చైతన్య భావంతో, కంచికచర్ల శ్రీను గారి "అగ్ని" కవితా సంకలనంలోని "నా కలం నా గుండె రాగం, అణచివేతకు వ్యతిరేక గీతం" వంటి స్ఫూర్తిదాయక వాక్యాలతో దళిత సాహిత్యం ముందుకు సాగుతోంది. ఈ సాహిత్యం ఒక వర్గం కోసం పుట్టింది కాదు, అణగారిన బతుకుల నిస్సహాయత, నిస్పృహ, ఆక్రోశం నుండి పురుడు పోసుకున్నదే కానీ, ఎవరికీ వ్యతిరేకం కాదు. కంటి నుండి నేల రాలుతున్న అశ్రు కణాల వేదన మాత్రమే. దళిత సాహిత్యం, సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం శక్తివంతమైన చైతన్యాన్ని రేకెత్తించాలి. ఈ దిశగా రచయితలు, పాఠకులు కలిసి పనిచేస్తే, దళిత సాహిత్యం నూతన యుగానికి నాంది పలుకుతుంది.

**రాము కోలా.దెందుకూరు .9849001201.**

# డయాబెటిక్ రెటినోపతీ అవగాహన కోసం శిఖర సమ్మిట్

సూర్య
విజయవాడ
సోమవారం
17 నవంబర్ 2025



విశ్వ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్స్ భారత్‌లో పెద్ద స్థాయిలో "డయాబెటిక్ రెటినోపతీ పేషెంట్ సమ్మిట్" ను హైదరాబాద్‌లోని పంజాగుట్ట, గచ్చిబౌలి హాస్పిటల్స్‌లో నిర్వహించింది. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతా, చండీగఢ్, శ్రీనగర్, తిరువనంతపురం వంటి అనేక నగరాలలో ప్రజా అవగాహన కార్యక్రమాలు సాగాయి. 50 ఏళ్లకు పైబడిన మధుమేహ రోగులకు 30 నవంబర్ 2025 వరకు ఉచిత కంటి పరీక్షలు అందజేయడం జరిగింది.

భారతదేశంలో మధుమేహం కారణంగా సుమారు 30 లక్షల మందికి రెటినోపతీ ప్రభావితం అవుతుందని అంచనా. అధిక రక్త చక్కెర స్థాయిలు కంటి రక్తనాళాలను దెబ్బతీయడం వల్ల రెటీనా మరియు ఆప్టిక్ నర్వ్‌లకు హానీ కలగవచ్చు, తీవ్రమైన సందర్భాల్లో రెటీనా వేరుచేయబడుతుంది.

డాక్టర్ ప్రీతీ వివరించినట్లు, లక్షణాలు ప్రారంభంలో స్పష్టంగా కనిపించకపోవడం వల్ల, రోగులు ఎక్కువగా ఆధునిక దశలో వైద్యుడి వద్ద వస్తారు.

ప్రారంభ దశలో గుర్తింపు, లేజర్ చికిత్స, లక్ష్యిత కంటి ఇంజెక్షన్లు, కఠిన సందర్భాల్లో శస్త్రచికిత్స వంటి వైద్య పరిష్కారాలు ఉన్నాయి. డాక్టర్ తాండవ కృష్ణన్ సూచించినట్లుగా, నియమిత కంటి పరిశీలన, రక్తచక్కెర, రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం, ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక వ్యాయామం, మానసిక ఒత్తిడి నియంత్రణలతో మధుమేహానికి సంబంధించిన కంటి సమస్యలను తగ్గించవచ్చు. ఈ ప్రచారం "డయాబెటిస్ నిశ్శబ్దంగా చూపును ప్రభావితం చేస్తుంది, 50 పైబడినవారికి కంటి పరీక్షలు తప్పనిసరి" అనే సందేశాన్ని పబ్లిక్‌కి చేరుస్తుంది.డాక్టర్ అశ్విన్ అగర్వాల్ తెలిపారు, "డయాబెటిక్ రెటినోపతికి చికిత్స ఉన్నప్పటికీ, సమస్యలు వచ్చే ముందు నివారించడం ఉత్తమం. అందుకే పేషెంట్ సమ్మిట్లు తరచూ నిర్వహించడం, ప్రజలకు మధుమేహ కారణంగా కంటి సమస్యలు ఏర్పడే విధానాలు, వాటిని ఎలా నివారించాలి అనే అవగాహన ఇవ్వడం ముఖ్యం. ఈ అవగాహన కార్యక్రమాలు రోగులను సజాగ్రతతో నిర్ణయాలు తీసుకోవడానికి, అవసరమైన వైద్య పరిష్కారాలను ఎంచుకోవడానికి సహాయపడతాయి."



## ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్ ఐపీవో నవంబర్ 19 ప్రారంభం




ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్ లిమిటెడ్ తొలి ప్రజా సమర్పణ నవంబర్ 19 నుంచి 21 వరకు జరుగుచుండగా, ధర పరిధి ఒక్కో షేరుకు రూ.114 నుండి రూ.120గా నిర్ణయించబడిందిబీ నవంబర్ 18న అంకర్ పెట్టుబడిదారుల బిడింగ్ ఉండగా, కనీసం 125 షేర్లకు దరఖాస్తు చేయవలసి ఉండునుబీ మొత్తం సమర్పణలో నూతన షేర్ల ద్వారా రూ.1800 మిలియన్ మరియు విక్రయించే భాగస్వామి పెదంతా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ విక్రయించే షేర్ల ద్వారా రూ.3200 మిలియన్ సమీకరించబడనుండగా, బుక్ బిల్డింగ్ విధానంలో క్యూఐబీలు, మ్యూచువల్ ఫండ్లు, సంస్థాగతేతర పెట్టుబడిదారులు మరియు రిటైల్ పెట్టుబడిదారులకు నిర్ణీత శాతాల్లో కేటాయింపులు చేయబడతాయిబీ యుపిఐ ఆధారిత ఏఎస్‌బిఏ పద్ధతిలో దరఖాస్తులు తప్పనిసరి కాగా, అంకర్ పెట్టుబడిదారులకు ఇది వర్తించదుబీ ఈ షేర్లు బిఎస్ఇ మరియు ఎన్ఎస్ఇలో లిస్టింగ్‌కి ప్రతిపాదించబడి ఉండగా, ఈ సమర్పణకు ఏకైక పుస్తక పరిపాలకుడు ఆనంద్ రాథీ అడ్వైజర్స్ లిమిటెడ్‌గా వ్యవహరిస్తున్నాడు.

## సెప్టెంబర్ 30 నాటికి ఎప్పటికీ అత్యధిక సమగ్ర రుణ ఏయూఎం



ముత్తూట్ ఫైనాన్స్ సెప్టెంబర్ 30, 2025 నాటికి అత్యధిక సమగ్ర రుణ ఏయూఎం రూ.1,47,673 కోట్లను సాధించగా, ఇది సంవత్సరానికోసం 42% వృద్ధితో చారిత్రాత్మక స్థాయి చేరిందిబీ సమూహ పన్ను తర్వాత లాభం కూడా ఏదైనా అర్ధ సంవత్సరంలోనే అత్యధికంగా రూ.4,386 కోట్లకు చేరి 74% వృద్ధి నమోదైంది. స్టాండ్లోన్ స్థాయిలో రుణ ఏయూఎం రూ.1,32,305 కోట్లకు పెరిగి 47% వార్షిక వృద్ధిని సాధించగా, స్టాండ్లోన్ పిఏటి రూ.4,391 కోట్లతో 88% పెరుగుదల నమోదు చేసింది. బంగారు రుణ ఏయూఎం రూ.1,24,918 కోట్లతో 45% వార్షిక వృద్ధి చూపి సంస్థ ప్రధాన వ్యాపారం శక్తివంతమైన ప్రదర్శన కొనసాగించిందని సూచిస్తుంది. క్యూ2 ఎఫ్వై26లో సమగ్ర రుణ ఆస్తులు 10% పెరిగి, లాభం 22% ఎదగగా, డైరెక్టర్ల మండలి సమావేశంలో ప్రకటించిన ఈ ఫలితాలు కొత్త కస్టమర్ చేరికలు, గట్టి వ్యాపార నమూనా, కస్టమర్ నమ్మకం బలంగా ఉన్నాయని నాయకత్వం తెలిపింది. ఆర్బిఐ అనుకూల నియంత్రణ మార్పులు, బంగారం ధరల పెరుగుదల, నిరాధార రుణాలపై కఠినతర నిబంధనలు బంగారు రుణ డిమాండ్‌ను మరింత పెంచుతాయని, తద్వారా సంస్థ ఎఫ్వై26 బంగారు రుణ వృద్ధి అంచనాను 30%-35% కు పెంచిందని యాజమాన్యం పేర్కొందిబీ మైక్రోఫైనాన్స్, వ్యక్తిగత, గృహ మరియు వ్యాపార రుణాల్లో విస్తరణ కొనసాగిస్తూ, డిజిటల్ మార్పులు వేగవంతం చేయడం ద్వారా వినియోగదారులకు త్వరితమైన, సులభమైన రుణ ప్రాప్తి అందించాలనే దృష్టితో సంస్థ ముందుకు సాగుతోంది.

## ఫోన్‌పే-ఓపెన్‌ఏఐ వ్యూహాత్మక భాగస్వామ్యం

PhonePe

ఫోన్‌పే మరియు ఓపెన్‌ఏఐ మధ్య కుదిరిన ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా చాట్‌జిపిటిని భారీ స్థాయిలో భారతీయ వినియోగదారులకు చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ భాగస్వామ్యంతో ఫోన్‌పే యాప్, ఫోన్‌పే ఫర్ బిజినెస్ యాప్ మరియు ఇండస్ యాప్‌స్టోర్‌లో చాట్‌జిపిటి సులభంగా కనపడేలా చేయబడుతుంది, తద్వారా ప్రయాణం, కొనుగోలు, రోజువారీ అవసరాలపై తెలివైన సమాచారాన్ని పొందే అవకాశం పెరుగుతుంది. భారత్‌లో జనరేటివ్ ఏఐ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సహకారం లక్షలాది వినియోగదారులకు కొత్త ఉపయోగా అవకాశాలను తెరిచి పెట్టనుందని ఇరువురు సంస్థలు పేర్కొన్నాయి. దేశవ్యాప్తంగా డిజిటల్ సేవల మౌళిక నిర్మాణాన్ని విస్తృత స్థాయిలో నిర్మించిన ఫోన్‌పే, ఓపెన్‌ఏఐతో కలిసి ఆధునిక ఏఐ అనుభవాన్ని మరింత మందికి చేరవేయగలమని భావిస్తోంది. ఓపెన్‌ఏఐ కూడా ఫోన్‌పే యొక్క విస్తృత వినియోగదారుల స్థావరాన్ని, భారతీయ మార్కెట్‌పై లోతైన అవగాహనను దృష్టిలో ఉంచుకుని, ఈ భాగస్వామ్యం ఏఐ ను సాధారణ ప్రజల రోజువారీ జీవితంలో అర్థవంతంగా ఉపయోగపడేలా చేయగలదని పేర్కొంది. 2016లో ప్రారంభమైన ఫోన్‌పే ప్రస్తుతం 61 కోట్లకు పైగా వినియోగదారులతో, 4.4 కోట్లకు పైగా వ్యాపారుల వద్ద డిజిటల్ చెల్లింపులను అందిస్తూ చెల్లింపులు, రుణాలు, బీమా పంపిణీ సేవలు, షేర్.మార్కెట్, పిన్‌కోడ్ మరియు ఇండస్ యాప్‌స్టోర్ వంటి వేదికల ద్వారా విస్తృతమైన డిజిటల్ సేవలను అందిస్తోంది.

## ఎస్‌బిఐ కోర్ బ్యాంకింగ్ నవీకరణ ప్రణాళిక




సింగపూర్ ఫింటెక్ ఫెస్టివల్ 2025లో ఎస్బిఐ కార్పొరేట్ బ్యాంకింగ్ %ఽ% అనుబంధ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ అశ్విని కుమార్ తివారి, ఎస్బిఐ వచ్చే రెండు సంవత్సరాల్లో తన కోర్ బ్యాంకింగ్ మౌళిక వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించనున్నట్లు ప్రకటించారు. హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్‌లు, యునిక్స్ నుండి లినక్స్‌కు మైగ్రేషన్, వెండర్/ప్రభుత్వ చెల్లింపుల వంటి అంశాలను కోర్ వ్యవస్థ నుంచి బయటకు తరలించడం, మైక్రోసర్వీసుల ప్రవేశపెట్టడం ద్వారా మరింత చురుకుదనం, పెద్ద స్థాయి కార్యకలాపాలకు అనుగుణమైన వనరులను బ్యాంక్ నిర్మిస్తోంది. నియంత్రణ, భద్రతను కాపాడుతూ అధిక స్కేలబిలిటీకై ప్రైవేట్ క్లౌడ్ ఏర్పాటు జరుగుతోంది. పోటీతో పోలిస్తే సహకార దిశగా ప్రయాణిస్తున్న ఫింటెక్ విధానంలో, ఎస్బిఐ సుమారు 300 ఏపీఐలను అందుబాటులో ఉంచి కొత్త పరిష్కారాలకు మార్గం సుగమం చేసింది. భారీస్థాయి కార్యకలాపాలకు తగిన సాంకేతిక సామర్థ్యమే ఫింటెక్ ఎంపికలో కీలకమని బ్యాంక్ చెబుతోంది. ట్రేడ్ ఫైనాన్స్ డాక్యుమెంట్ల ధృవీకరణ కోసం ఏజెంటిక్ ఏఐ వినియోగం ప్రారంభించడంతో పాటు సేవా టికెట్లు, డాక్యుమెంట్ విశ్లేషణ వంటి రంగాల్లో కూడా ఏఐ వినియోగాన్ని వేగవంతం చేస్తోంది. క్లౌడ్, ఓపెన్ ఆర్కిటెక్చర్, ఏఐ వంటి రంగాల్లో పెట్టుబడులు పెంచుతూ బ్యాంక్, నమ్మకాన్ని కోల్పోకుండా వినూత్నతను కలపిన భవిష్యత్‌కు సిద్ధమైన బ్యాంకింగ్ వ్యవస్థను నిర్మిస్తోంది.

## ఆంధ్రప్రదేశ్ భారీ పునరుత్పాదక శక్తి పెట్టుబడుల ఒప్పందం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర నోడల్ ఏజెన్సీ ఎన్ఆర్ఈడీసీఏపీ ద్వారా ఏబీసీ క్లీన్‌టెక్ (ఎవ్రెన్) మరియు యాక్సిస్ ఎనర్జీతో రూ.1,10,250 కోట్ల పెట్టుబడుల కోసం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. బ్రూక్‌ఫీల్డ్ రిన్యూవబుల్స్-యాక్సిస్ ఎనర్జీ భాగస్వామ్యంతో ఏర్పడిన ఎవ్రెన్, రాష్ట్రంలో 6,500 మెగావాట్ల వాయు, 6,500 మెగావాట్ల సౌర, 6,500 మెగావాట్ల ఎనర్జీ స్టోరేజ్, 0.25 ఎంటీపీఏ తరం గ్రీన్ హైడ్రజన్, 1 ఎంటీపీఏ డెరివేటివ్స్ అభివృద్ధి చేయనుంది. ఈ పెట్టుబడులు రాష్ట్ర పునరుత్పాదక శక్తి లక్ష్యాలను వేగవంతం చేయడంతో పాటు డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రజన్, గ్రీన్ మాన్యుఫాక్చరింగ్ వంటి పెరుగుతున్న పరిశ్రమలకు శక్తి సరఫరా చేయనున్నాయి. 11 జిగావాట్లకు పైబడిన అభివృద్ధి పోర్ట్‌ఫోలియోతో ఎవ్రెన్ ఇండియాలో వేగంగా విస్తరిస్తున్న పునరుత్పాదక వేదికబీ బ్రూక్‌ఫీల్డ్ ప్రపంచవ్యాప్తంగా %వి%1 ట్రిలియన్ ఆస్తులను నిర్వహిస్తూ భారత్‌లో %వి%30 బిలియన్ పెట్టుబడులు కలిగి ఉంది. యాక్సిస్ ఎనర్జీ 15 ఏళ్లకు పైబడిన అనుభవంతో దేశవ్యాప్తంగా విండ్, సోలార్, హైబ్రిడ్ ప్రాజెక్టుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ భాగస్వామ్యం రాష్ట్ర శక్తి రంగంలో కొత్త ఉద్యోగాలు, పెట్టుబడులు, పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేయనుంది.

## హీరో ఫ్యూచర్ ఎనర్జీస్-ఏపీ ప్రభుత్వం భారీ గ్రీన్ ఎనర్జీ ఒప్పందం



హీరో గ్రూప్‌కు చెందిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో రూ.30,000 కోట్ల పెట్టుబడితో అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో మొత్తం 4 గిగావాట్ల పునర్వినియోగ శక్తి ప్రాజెక్టులను రెండు దశల్లో అభివృద్ధి చేసేందుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకుందిబీ విశాఖపట్నంలో జరిగిన ఏపీ-సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం కుదిరి, ప్రాజెక్టుల ద్వారా 15,000 ప్రత్యక్ష-పరోక్ష ఉపాధి అవకాశాలు సృష్టించనున్నట్లు వెల్లడించారుబీ అవసరమైన అనుమతులు, విభాగాల మధ్య సమన్వయం కోసం ఎన్ఆర్ఇడీసీఏపీ, ఏపీఈడీబీ పూర్తి సహకారం అందిస్తుందని ప్రభుత్వం హామీ ఇవ్వగా, సంస్థ అదనంగా రూ.15,000 కోట్లు పెట్టుబడి పెంచి మొత్తం ప్రతిపాదిత పెట్టుబడిని రూ.30,000 కోట్లకు చేర్చనున్నట్లు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ప్రకటించిందిబీ ఈ భాగస్వామ్యం రాష్ట్ర పచ్చశక్తి సామర్థ్యాన్ని విస్తరించడమే కాకుండా పరిశ్రమీకరణ, ఉపాధి, డీకార్బనైజేషన్ పయనంలో ఆదర్శ నమూనాగా నిలుస్తుందని సంస్థ నేతృత్వం పేర్కొందిబీ సౌర, వాయు, హైబ్రిడ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో వేగంగా విస్తరిస్తున్న సంస్థకు ఇప్పటికే కర్ణాటకలో రూ.11,000 కోట్ల ఒప్పందం, ఏపీ హైబ్రిడ్ ప్రాజెక్టుకు ఎస్‌బిఐ నుంచి ఆర్థిక మద్దతు లభించగా, కెకేఆర్, ఐఎఫ్‌సీ వంటి గ్లోబల్ పెట్టుబడిదారులు కూడా తోడ్పడుతున్నారుబీ 12 నెలలు చెల్లుబాటుతో ఉన్న ఈ ఎంఓయూ ఏపీలో పునర్వినియోగ శక్తి ప్రాజెక్టుల వేగవంతమైన అమలు, భారీ పెట్టుబడుల రాకకు మార్గం సుగమం చేయనుంది.

ఈ సందర్భంగా హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ వ్యవస్థాపకుడు మరియు సీఎండీ శ్రీ రాహుల్ ముంజాల్ మాట్లాడుతూ, "ఈ భాగస్వామ్యం పెట్టుబడి కంటే ఎక్కువ - రాష్ట్రాలు మరియు ప్రైవేట్ సంస్థలు సంయుక్తంగా భారతదేశ క్లీన్ ఎనర్జీ పరివర్తనను ఎలా నడిపించవచ్చో పునర్నిర్వచించే దిశగా ఒక అడుగు. ఆంధ్రప్రదేశ్ యొక్క చురుకైన విధాన వాతావరణం మరియు బలమైన మౌలిక సదుపాయాలు దీనిని అత్యంత ప్రాధాన్యత గల పెట్టుబడి గమ్యస్థానంగా చేస్తాయి" అని అన్నారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సిఇఒ శ్రీ శ్రీవత్సన్ అయ్యర్ మాట్లాడుతూ, "ప్రతిపాదిత ప్రాజెక్టులు స్కేల్, ఆవిష్కరణ మరియు ప్రభావాన్ని మిళితం చేసే సంక్లిష్టమైన పునరుత్పాదక పర్యావరణ వ్యవస్థలకు పునాది వేస్తున్నాయి. ఈ అవగాహన ఒప్పందం ద్వారా, మేము 4 గిగావాట్ల గ్రీన్ సామర్థ్యాన్ని జోడిస్తున్నాము మరియు దీర్ఘకాలిక ఉపాధిని ఉత్పత్తి చేసే, అనుబంధ పరిశ్రమలను ఆకర్షించే మరియు భారతదేశం యొక్క డీకార్బనైజేషన్ ప్రయాణంలో ఏపీ పాత్రను బలోపేతం చేసే స్థిరమైన పారిశ్రామిక వృద్ధి నమూనాను కూడా ప్రారంభిస్తున్నాము" అని అన్నారు.

## వెల్త్ కంపెనీ నూతన బహుళ ఆస్తుల పెట్టుబడి పథకం ప్రారంభం




ముంబైలో వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ ప్రకటించిన బహుళ ఆస్తుల కేటాయింపు పథకం పెట్టుబడిదారులకు దీర్ఘకాల సంపద సృష్టి, ప్రమాద నియంత్రణ, ద్రవ్యోల్బణ రక్షణ కలగలిపిన సమతుల్య పోర్ట్‌ఫోలియోను అందించడానికి రూపొందించబడింది. ఈ పథకం బంగారం-వెండి వంటి లోహాలు, స్థిరాదాయం సాధనాలు, ఈక్విటీలు, ఇతర వస్తు ఆధారిత పెట్టుబడులను చురుకైన కేటాయింపు విధానంతో సమతుల్యం చేస్తుంది. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 3 వరకు ఉండే ఎన్ఎఫ్ఓ ద్వారా ప్రజలకు అందుబాటులోకి రాబోతున్న ఈ పథకం మార్కెట్ పరిస్థితుల మార్పులనుబట్టి ఆస్తి తరగతుల మధ్య వైవిధ్యాన్ని చురుకుగా మార్చుకునే స్వేచ్ఛను ఇస్తూ పెట్టుబడిదారుల కోసం స్థిరమైన, చక్రాలపై పనిచేసే పోర్ట్‌ఫోలియోను లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ పథకం ప్రత్యేకత ఏమిటంటే, సంప్రదాయ హైబ్రిడ్ నిర్మాణానికి వాణిజ్య వస్తువులను కూడా సమాన ప్రాధాన్యంగా జోడించడం, దీనివల్ల వస్తువుల ధరలు పెరిగినప్పుడు ద్రవ్యోల్బణ పరిస్థితులలో రక్షణ లభించడంతోపాటు పథక నిర్వాహకులు మార్కెట్ ధోరణులను లెక్కలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకునే వీలుంటుంది. ఆస్తుల మిశ్రమాన్ని పన్ను నియమాల ప్రకారం నిలబెట్టుకోవడం వల్ల పెట్టుబడిదారులకు పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. అంతేకాకుండా, బంగారం, వెండి, ఈక్విటీలు, స్థిరాదాయం, వాణిజ్య రియల్ ఎస్టేట్ వంటి భారతీయ కుటుంబాలకు సాంప్రదాయంగా దగ్గరైన ఆస్తులన్నింటిని ఆధునిక లిక్విడిటీతో సమ్మిళితం చేయడం ద్వారా ఈ పథకం సుస్థిరమైన దీర్ఘకాల వ్యూహాన్ని అందిస్తుంది.

పథకం ప్రవేశపెట్టిన సందర్భంలో సంస్థ నాయకత్వం, భారత పెట్టుబడిదారుల పొదుపు సంప్రదాయాలను ఆధారంగా చేసుకొని నూతన సమతుల్య పెట్టుబడి విధానాన్ని అవలంబిస్తున్నామని పేర్కొంది. ఈ పథకం ద్వారా కాగితంపై మాత్రమే కాదు, ఆచరణలోనూ పనిచేసే వైవిధ్యాన్ని అందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. భారత్ అభివృద్ధి దశలో ఉన్న ఈ కాలంలో తయారీ, మార్కెట్లు, నిజమైన ఆస్తులు కలిసి దేశ ప్రగతికి బలమవుతాయని, ఈ పథకం 'స్థిరత్వం వృద్ధి' అనే ద్వంద్వ లక్ష్యాలను సాధించేందుకు దోహదం చేస్తుందని సంస్థ పేర్కొంది.

## పిల్లల్లో జంతు ప్రేమ పెంపుకు మార్స్-టింకిల్ కలయిక



బాలల దినోత్సవం సందర్భంగా మార్స్ కంపెనీ, దేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన టింకిల్ కామిక్స్‌తో కలిసి పిల్లల్లో జంతువుల పట్ల కరుణ, బాధ్యత, సరైన పెంపుడు జంతు పోషణ వంటి విలువలను పెంపొందించేందుకు ప్రత్యేక కథను రూపొందించింది. శాంభు మరియు చిన్న సియా పాత్రలతో వచ్చిన ఈ కథలో పెంపుడు జంతువులకు ప్రత్యేకంగా తయారు చేసిన ఆహారం ఎందుకు అవసరం, సమతుల్య ఆహారం ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో, జంతువులతో ప్రేమగా వ్యవహరించడం ఎలా అనేది పిల్లలకు సరదాగా నేర్పే విధంగా కథ అభివృద్ధి చేయబడింది. నాలుగు దశాబ్దాలుగా పిల్లలను నవ్విస్తూ నేర్పుతున్న టింకిల్ కథలలో శాస్త్రీయ అంశాలను మార్స్ జోడించడం ఈ సహకారానికి ప్రత్యేకతనిచ్చింది.

ఈ కథతో పాటు మార్స్, స్ట్రా ఇండియా సంస్థతో కలిసి బెంగళూరులోని జ్యోతి కేంద్రీయ విద్యాలయ విద్యార్థులతో ఇంటరాక్టివ్ స్టోరీటెల్లింగ్, పెయింటింగ్ వర్క్‌షాప్‌లు నిర్వహించింది. పిల్లలు చిత్రకళ ద్వారా జంతువుల పట్ల ప్రేమను వ్యక్తం చేయడంతో పాటు వీధి జంతువులతో ఎలా సురక్షితంగా మెలగాలో నేర్చుకున్నారు. ఇదే విధమైన కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో మార్స్ ఉద్యోగుల కుటుంబాల కోసం కూడా నిర్వహించి, కుటుంబ సభ్యులందరూ కలిసి పెంపుడు జంతువుల సంరక్షణ, సమతుల్య పోషణ, దయ వంటి విలువలపై చర్చించే వేదికను కల్పించింది.

మార్స్%-%టింకిల్ ఈ భాగస్వామ్యం విద్య, శాస్త్రం, అనుభూతి అనే మూడు అంశాలను కథల రూపంలో కలిపి రేపటి బాధ్యతాయుత జంతు ప్రేమికులను తీర్చిదిద్దే ప్రయత్నం. చిన్నప్పుడే కరుణను, సరైన పెంపుడు జంతు పోషణ పట్ల అవగాహనను పెంచితే సమాజంలో జంతువుల సంక్షేమం మెరుగవుతుందనే నమ్మకంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. పెంపుడు జంతువుల సంరక్షణలో మార్స్ ప్రపంచవ్యాప్తంగా చేస్తున్న పరిశోధనలు, టింకిల్ కథల సులభత %-% ఇవి రెండూ కలిసి పిల్లలకు ఆలోచింపజేసే విధంగా రూపకల్పన చేయబడటం ఈ సహకారానికి ఒక విశిష్ట సందేశాన్ని అందిస్తోంది.

## రాధే గ్రూప్ పిల్లల ఉత్సవం వెలిమెలా వద్ద




రాధే గ్రూప్ 14 నవంబర్ 2025న రాధే స్కై, వెలిమెలా వద్ద బాలల దినోత్సవాన్ని ఘనంగా జరిపింది. ఈ కార్యక్రమంలో 500కంటే ఎక్కువ హోంవన్ సభ్యులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని పూర్తి పిల్లల కేంద్రంగా రూపుదిద్దిన హై-రైజ్ ప్రాజెక్ట్‌లో ఆడుకోవడం, సృజనాత్మకత మరియు కుటుంబ సహజ సంబంధాలను ప్రోత్సహించే వివిధ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి.

కార్నివల్‌లో ఇంటరాక్టివ్ ప్లే జోన్స్, మాజిక్ షోలు, ఆర్ట్ %ఽ% టాటూ కౌంటర్లు, బెలూన్ మోడలింగ్, క్యారికేచర్ ఆర్టిస్టులు, గేమ్స్, థీమ్ ఫోటో బూత్స్ వంటి ఆకర్షణలు ఏర్పాటుచేయబడ్డాయి. కుటుంబాలు సాయంత్రం మొత్తం విభిన్న కార్యాచరణ మండలాలు అన్వేషించగా, హై-టీ సేవలు మరియు ఓపెన్-ప్లే ప్రాంతాలు రిలాక్స్ వాతావరణన్ని కలిగించాయి, సంభాషణలు, బంధనాలు, మరియు కమ్యూనిటీ కనెక్షన్ కోసం.

రాధే స్కై 10 ఎకరాల విస్తీర్ణంలో 100ం పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు, 7 థీమ్ టవర్స్, 61% ఓపెన్ గ్రీన్ స్పేస్‌లు, 2,00,000 చదరపు అడుగుల లైఫ్స్టైల్ జోన్ కలిగి ఉంది. అడ్వెంచర్ ప్లే, లెర్నింగ్ స్టూడియోలు, కార్-ఫ్రీ ప్లే వీధులు పిల్లల అభివృద్ధిని, ఆరోగ్యకరమైన, సమాజచేతన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి. రాధే గ్రూప్ కుటుంబ సంక్షేమం, బాల్య అభివృద్ధి మరియు నివాసుల మధ్య బలమైన సాంహ్‌బాండ్‌నానికి ప్రాధాన్యం ఇస్తూ ఇది నిర్వర్తించినది.

## హైదరాబాద్లో 'స్పెక్టాకులర్ సౌది' సాంస్కృతిక అనుభవం



హైదరాబాద్‌లో సౌది జాతీయ పర్యాటక బ్రాండ్ "సౌదీ, అరేబియా కి స్వాగతం" కొత్త అద్భుత కార్యక్రమం "స్పెక్టాక్యులర్ సౌదీ" ప్రారంభించింది. 21-23 నవంబర్ వరకు సారత్ సిటీ మాల్‌లో జరిగే ఈ మూడు రోజుల కార్యక్రమంలో సౌదీని ప్రతిబింబించే మిర్రర్డ్ భూదృశ్యాలు, మరువలేని మృదువైన స్వరాలు, సౌదీ కాఫీ వాసనతో భక్తులను ఆకట్టుకునే అవకాశం ఉంటుంది.

ఈ కార్యక్రమం సౌదీ సంస్కృతి, ఆహారం, సృజనాత్మకతను ఒకే చోట కలిపి అందిస్తుంది. "ది ఎసెన్స్ ఆఫ్ సౌదీ" ద్వారా వారసత్వం, డిజైన్, కళలను ప్రదర్శిస్తారు. "బ్రూక్‌టోపియా: ఎ కాఫ్వా ఎక్స్పీరియెన్స్"లో బాఖూర్ వాసనతో కాఫీని ఆస్వాదించవచ్చు. "ఎపిక్యూరియన్-క్యూలినరీ కార్నర్" సౌదీ ఆహార కథను సాంప్రదాయం, ఆధునికత కలసి పరిచయం చేస్తుంది.

ప్రయాణికులకు సౌదీని చేరుకోవడం సులభం చేసేందుకు తశీర్ కియోస్క్‌లు సౌకర్యాన్ని ఇస్తాయి. రియాద్లో నాలుగు రాత్రుల గేటవే, విమాన, హోటల్ బుకింగ్లపై డిస్కౌంట్, 2026 సిక్స్ ఫ్లాగ్స్, ఎండీఎల్ బీస్ట్ సౌండ్స్టార్మ్ మ్యూజిక్ ఫెస్టివల్ పాస్‌లు వంటి బహుమతులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో సౌదీ ఉష్ణత, సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించడానికి ఇది అరుదైన అవకాశం.

## డిజిటల్ మాధ్యమాల్లో ఎఎస్సిఐ ఉల్లంఘనలు 97%

2025-26 మధ్య సంవత్సరం గణాంకాల ప్రకారం, భారతదేశపు ప్రకటన ప్రమాణ మండలి (ఎఎస్సిఐ) విచారణలో డిజిటల్ మాధ్యమాలు మొత్తం ఉల్లంఘనలలో 97% భాగం కలిగినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2025 వరకు 6,841 ఫిర్యాదులను ఎఎస్సిఐ పరిశీలించి 6,117 ప్రకటనలను తపించగా, 98% ప్రకటనలు సవరణ అవసరం ఉన్నవి. ఇంతలో, అక్రమ బెట్టింగ్, వ్యక్తిగత శ్రేయస్సు, ఆరోగ్యం, ఆహారం, విద్య రంగాలు ప్రధాన ఉల్లంఘనలు చేసాయి, మొత్తం కేసుల 90% వాటికి సంబంధించినవి.డిజిటల్ వేదికలు ఉల్లంఘనల్లో ఆధిపత్యం చూపించాయి, ప్రధానంగా మెటా (78.9%), వెబ్‌సైట్లు (13.7%), గూగుల్ (4.6%) మరియు ప్రాపర్టీ పోర్టల్స్ (3%). ఇన్ఫ్లుయెన్సర్లు కూడా పెద్దవిగా ఉల్లంఘనలో పాల్గొన్నారుబీ 1,173 ప్రకటనలలో 98% సవరణ అవసరం కలిగినవి. చట్టపరంగా నిషేధిత ఉత్పత్తులను ప్రమోట్ చేసినవి 59% ఉండగా, ప్రధాన డిజిటల్ స్టార్‌లలో 76% ఎఎస్సిఐ బహిర్గతం నిబంధనలు ను ఉల్లంఘించగా, 90% మంది స్వచ్ఛందంగా సవరణ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.ఎఎస్సిఐ సత్వర గుర్తింపు, ఫిర్యాదు పరిష్కారం మరియు స్వచ్ఛంద పాటింపు ద్వారా ఫలితాలు మెరుగ్గా వస్తున్నాయి. సగటు పరిష్కార సమయం 17 రోజులు,వివాదరహిత కేసులు 62% ఉన్నవి. వ్యక్తిగత శ్రేయస్సు, ఆరోగ్యం, ఆహారం మరియు విద్య రంగాల్లో నిరంతర సమస్యలు కొనసాగుతున్నాయి. ఎఎస్సిఐ పెరుగుతున్న మానిటరింగ్, వేదికలు మరియు

ASCI 40 YEARS

నియంత్రకులతో సమన్వయం ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని పెంచుతూ, ఉల్లంఘనలను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.ముఖ్యంగా గేమింగ్, ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత సంరక్షణ వంటి సున్నిత, నియంత్రిత రంగాలలో ప్రకటనదా రులకు ఈ ఫలితాలు సమ్మతిని బలోపేతం చేయడానికి, తగిన శ్రద్ధతో కొనసాగడానికి ఒక రిమైండర్‌గా నిలు స్తాయి.

## టాటా మోటార్స్ వాణిజ్య విభాగం బలమైన త్రైమాసిక ఫలితాలు




టాటా మోటార్స్ వాణిజ్య వాహన విభాగం రెండవ త్రైమాసికం ఆర్థిక సంవత్సరం 2026లో దృఢమైన పనితీరును ప్రదర్శించింది. ఆదాయం పెరుగుదల, లాభదాయకత మెరుగుదల, ఖర్చు నియంత్రణ, వాల్యూమ్ వృద్ధి, ఎఫ్‌సిఎఫ్ బలపాటు వంటి అంశాలు ఫలితాలను అభివృద్ధి చేశాయి. ఉత్పత్తుల విస్తరణ, ధరా వ్యూహాల మెరుగుదల, పన్ను తగ్గింపుల ప్రయోజనాల బదిలీ, ఎలక్ట్రిక్ వాహనాల పురోగతి, దేశీయంగా స్థిరమైన మార్కెట్ వాటా, ఎగుమతుల గణనీయ పెరుగుదల మొత్తం వ్యాపారాన్ని బలోపేతం చేశాయి. సంస్థ ఋణభారం తగ్గించి నికర నగదు స్థితిని మెరుగుపరిచింది. వాహన డిమాండ్‌కు ఊతమిచ్చే నిర్మాణ-గని-మౌలిక రంగాల పురోగతితో రానున్న నెలల్లో మరింత వృద్ధి సాధ్యమని అంచనా. విభజన అనంతరం కొత్త నిర్మాణంతో ముందుకు సాగుతున్న సంస్థ, లాభదాయక విస్తరణ, ద్వంక అంకెల ఇబిట్డా మార్జిన్లు, బలమైన నగదు ప్రవాహం, అధిక మూలధన ఫలితాలపై దృష్టి కొనసాగిస్తూ దీర్ఘకాల విలువ సృష్టికి కట్టుబడి ఉంది.

## హైదరాబాద్‌లో డబ్ల్యూటీ 3.0 స్టార్టప్ పెట్టుబడుల మహాసభ




హైదరాబాద్‌లో ఐఎస్‌బీ వేదికగా జరిగిన 'వేల్ ట్యాంక్' డబ్ల్యూటీ 3.0 సమావేశం డీప్‌టెక్ రంగంలోని హెల్త్‌కేర్, లైఫ్‌సైన్స్, బయోటెక్, అగ్రిటెక్, ఫుడ్ టెక్ స్టార్టప్‌లకు పెట్టుబడులు సమకూర్చే లక్ష్యంతో విజయవంతంగా ముగిసిందిబీ బీఐఆర్ఏసీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 80 దరఖాస్తులలో 73 స్టార్టప్‌లను ఎంపిక చేసి 20 స్టార్టప్‌లను ప్రధాన పిచింగ్‌కు ఆహ్వానించగా, మొత్తం 50 స్టార్టప్‌లు పెట్టుబడిదారులతో నేరుగా చర్చించే అవకాశం పొందాయిబీ 46 మంది ప్రముఖ పెట్టుబడిదారులు పాల్గొన్న ఈ వేదికపై వేల్ ట్యాంక్ అభివృద్ధి చేసిన 'నెక్సాస్వీట్' ఉత్పత్తిని ఆవిష్కరించారుబీ స్టెమ్-సెల్ ఆధారిత ఈ స్వీటెనర్ పేగు వాపు తగ్గించడంలో సహాయం చేస్తుందని నిర్వాహకులు తెలిపారుబీ బీఐఆర్ఏసీ ప్రతినిధులు దేశ బయోఎకానమీ లక్ష్యాల కోసం 'బయోఈ3' మిషన్ ప్రాముఖ్యతను వివరించగా, గత సమావేశాల్లాగే ఈ ఏడాదీ హై-క్వాలిటీ స్టార్టప్‌లు పెట్టుబడిదారుల ఆసక్తిని రేకెత్తించాయిబీ వేల్ ట్యాంక్ ప్రతినిధులు డీప్ సైన్స్‌ను వ్యాపార విజయంగా మార్చడంలో ఈ వేదిక కీలకమని పేర్కొన్నారుబీ పరిశ్రమ నిపుణులు, బ్యాంకులు, వెంచర్ క్యాపిటల్ ప్రతినిధుల సమగ్ర పాల్గొనికతో డబ్ల్యూటీ 3.0 శాస్త్ర ఆవిష్కరణలు-మార్కెట్ అవకాశాల మధ్య కీలకమైన వారధిగా నిలిచింది.

## బెంగళూరు యువకుడి కృత్రిమ మేధా దృష్టికన్ను ఆవిష్కరణ




బెంగళూరుకు చెందిన 19 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి తుషార్ షా అభివృద్ధి చేసిన 'పర్సీవియా' స్మార్ట్ గ్లాసెస్ కేవలం సాధనం మాత్రమే కాదు, దృష్టి లోపం ఉన్నవారికి స్వావలంబనను అందించే సామాజిక సృజనాత్మకతకు ప్రతీకగా నిలిచిందిబీ శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 పోటీలో జాతీయ విజేతల్లో స్థానం సంపాదించిన ఈ ఉపకరణం ఏఐ ఆధారిత ఆడియో సెన్సర్లు, ఆబ్జెక్ట్-రికగ్నిషన్ కెమెరాలు, స్పేషల్ అనాలిసిస్ ద్వారా పరిసరాలను శబ్దం రూపంలో వివరించి ముందున్న వస్తువులు, వ్యక్తులు, దూరం వంటి అంశాలను గుర్తించి వాయిస్ ఫీడ్‌బ్యాక్ లేదా వైబ్రేషన్లతో వినియోగదారికి తెలియజేస్తుందిబీ చిన్నప్పటి నుంచి దృష్టి లోపం ఉన్న పొరుగువారి ఇబ్బందులను చూసిన తుషార్ ఈ ఆవిష్కరణకు ప్రేరణ పొందగా, కంప్యూటర్ విజన్ లేదా హార్డ్‌వేర్ అనుభవం లేకపోయినా శామ్‌సంగ్ కార్యక్రమం అందించిన మార్గదర్శకత్వం, వనరులతో తన ఆలోచనకు రూపం ఇచ్చాడుబీ జెమిని 2.0 ఫ్లాష్‌ను స్క్రీన్ వివరణకు ఉపయోగించి స్వచ్ఛందంగా తోడ్పడిన దృష్టి లోపం ఉన్న వినియోగదారుల స్పందనలతో నమూనాను మెరుగుపరిచాడుబీ ఐఐటి ఢిల్లీ వద్ద ₹1 కోటి ఇన్క్యూబేషన్ మద్దతుతో నాలుగు విభాగాలలో ఎంపికైన ప్రాజెక్టులలో ఇది 'సేఫర్, స్మార్టర్, ఇన్క్లూసివ్ భారత్ కోసం ఏఐ' కేటగిరీలో విజయం సాధించిందిబీ ఈ కార్యక్రమం మార్కెట్ అర్థం, పరిశోధన, భాగస్వామ్యాలపై శిక్షణ ఇచ్చి ఆలోచనను వ్యాపారంగా మార్చే దారిని చూపిందని తుషార్ చెబుతూ, భవిష్యత్తులో మరింత మంది వినియోగదారులతో పరీక్షలు చేయడం, ఇంటి లోపలి మార్గనిర్దేశక ఫీచర్లు జోడించడం, ధరను అందుబాటులోకి తేవడం తన లక్ష్యమని పేర్కొన్నాడుబీ దృష్టి లోపం ఉన్న ప్రతి ఒక్కరికీ చష్మాల్లా సాధారణంగా లభించే పరిష్కారంగా పర్సీవియాను తీర్చిదిద్దడమే అతని అంతిమ లక్ష్యం.

## గోద్రేజ్ అగ్రోవెట్-ఏపీ ప్రభుత్వం భాగస్వామ్య పెట్టుబడి ఒప్పందం



గోద్రేజ్ అగ్రోవెట్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో రూ.70 కోట్ల పెట్టుబడిగా డెయిరీ ప్రాసెసింగ్ సామర్థ్యాల విస్తరణకు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి, అలాగే ఆయిల్ పామ్ రైతుల కోసం కొత్త 'సమాధాన్ కేంద్రాలు' ఏర్పాటు చేయడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకుందిబీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన ఈ ఒప్పందంపై ప్రభుత్వ%-%సంస్థలు కలిసి వ్యవసాయ-ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశాయిబీ గోద్రేజ్ జెర్సీ బ్రాండ్‌ను నిర్వహించే క్రీమ్‌లైన్ డెయిరీ మూడు దశల్లో ప్రాసెసింగ్ సామర్థ్యాలను పెంచుకోగా, దేశంలోనే అతిపెద్ద ఆయిల్ పామ్ ప్రాసెసర్‌గా ఉన్న సంస్థ ఐదు కొత్త సమాధాన్ కేంద్రాలు స్థాపించి రైతులకు జ్ఞానం, పరికరాలు, సేవలు, పరిష్కారాలు ఒకేచోట అందించనుందిబీ పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, వేగవంతమైన అనుమతి ప్రక్రియలతో ఏపీ కీలక రాష్ట్రమని గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ నాయకత్వం పేర్కొంటూ, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, రైతుల సాధికారత, రాష్ట్ర అభివృద్ధికి తమ సహకారం కొనసాగుతుందని వెల్లడించింది.

## రాంమ్కీ ఇన్‌ఫ్రా బలమైన క్వార్టర్-వృద్ధి, లాభాలు పెరుగుదల

RAMKY INFRASTRUCTURE
Towards sustainable growth

హైదరాబాద్‌కు కేంద్రంగా ఉన్న రాంమ్కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో స్థిరమైన అమలు, ఆపరేషనల్ సామర్థ్యం, క్రమశిక్షణాత్మక ఆర్థిక నిర్వహణతో గణనీయమైన ఆదాయం-లాభాల వృద్ధిని సాధించిందిబీ ఒస్మాన్ సాగర్%-%హిమాయత్ సాగర్‌లకు గోదావరి నీరు తరలించే ₹2,085 కోట్ల విలువైన ప్రధాన ప్రాజెక్టును హెచ్ఎంఢబ్ల్యూఎస్ఎస్‌బీతో కాంట్రాక్ట్ చేసుకొని ఆర్డర్‌బుక్‌ను ₹9,000 కోట్లకు పైగా చేర్చుకుందిబీ కన్సాలిడేటెడ్ ఆదాయం ₹4,716 మిల్లియన్లు, ఈబిట్డా ₹1,399 మిల్లియన్లు, ప్యాట్ ₹756 మిల్లియన్లు నమోదు కాగా, స్టాండలోన్ ఆదాయం ₹4,448 మిల్లియన్లు, ఈబిట్డా ₹1,172 మిల్లియన్లు, ప్యాట్ ₹679 మిల్లియన్లు నమోదయ్యాయిబీ సంస్థ పూర్తిగా రుణరహిత స్థితిలో ఉండటం, ఈపీసీ ప్రాజెక్టుల నుంచి వస్తున్న బలమైన క్యాష్‌ఫ్లో భవిష్యత్ విస్తరణకు మద్దతు ఇస్తున్నాయని సీఎఫ్ఓ తెలిపారుబీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా, నీటి-మురుగు నీటి నిర్వహణ, అర్బన్ సొల్యూషన్స్ రంగాల్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ శాశ్వత వృద్ధి, విలువ సృష్టి, సమయబద్ధమైన ప్రాజెక్ట్ అమలు సంస్థ లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

## టాటా ఏఐఏ-సీఎన్‌బీసీ భాగస్వామ్యం: నమ్మకమైన ఆర్థిక సలహాలకు ప్రోత్సాహం

TATA AIA
LIFE INSURANCE

భారత వృద్ధి వేగంగా పెరుగుతున్న ఈ కాలంలో పౌరుల ఆర్థిక భద్రత కీలకమవుతుండగా, జీవన బీమాను 'అత్యవసర వర్గం'గా చేర్చిన జీఎస్టీ మినహాయింపు నేపథ్యంలో టాటా ఏఐఏ దేశవ్యాప్తంగా రక్షణ పరిష్కారాలను విస్తరిస్తోందిబీ 1.5 లక్షలకుపైగా సలహాదారులతో వినియోగదారులకు మొదటి ఆర్థిక మార్గదర్శకులుగా నిలిచే అడ్వైజర్ల పాత్రను గుర్తించేందుకు సంస్థ 'టాటా ఏఐఏ ఆరా' అనే ప్రత్యేక గుర్తింపు వేదికను ప్రారంభించిందిబీ ఆదర్శవంతమైన విశ్వాసం, స్థిరత్వం, వినియోగదారుడు-ముందు ధోరణిని ప్రతిబింబించే ఈ సలహాదారుల కథలను దేశవ్యాప్తంగా పరిచయం చేయడానికి టాటా ఏఐఏ సీఎన్‌బీసీ-టీవీ18తో భాగస్వామ్యం కుదుర్చుకుందిబీ విజయగాథలు సీఎన్‌బీసీ-టీవీ18, సీఎన్‌బీసీ-ఆవాజ్, మనీకంట్రోల్ మరియు ఇతర డిజిటల్ వేదికలపై ప్రదర్శించబడతాయిబీ టాటా ఏఐఏ ఎంఅండ్‌సి వీరికి అనుసంధానమై భవిష్యత్తును రక్షించే తమ లక్ష్యంలో సలహాదారుల ఔత్సాహిక భావనను సన్మానిస్తూ బీమా రంగంలో కొత్త తరాన్ని ఆకర్షించాలని సంకల్పించిందిబీ ఈ సహకారం బాధ్యతాయుత ఆర్థిక సలహా ప్రాముఖ్యతను బలపరుస్తూ ప్రతి కుటుంబం మరింత రక్షితంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి దోహదం చేయనుంది.



ఈ రోజు అతిపెద్ద సవాలు: హృదయ విప్లవాన్ని ఎలా తీసుకురావాలి."
డోరతీ డే



"సరైన తప్పులకు మార్గం సత్యపు వెలుగును వాటిపైకి తిప్పడం."
ఇడా బి. వెల్స్



"నేను పోరాటం చేసే పురుషుల దృక్కోణం నుండి వ్రాస్తాను."
ఎర్నీ పైల్

# ఏకంగా 7 ప్రయోగాలు

- చంద్రయాన్ 4 నుంచి గగన్?యాన్ వరకు
- భవిష్య ప్రయోగాలపై ఇస్రో ఛైర్మన్? వి.నారాయణన్?

న్యూఢిల్లీ : ఇస్రో ముందు చంద్రయాన్?-4, గగన్?యాన్, సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, ఉపగ్రహాల ప్రయోగాలు సహా అనేక మిషన్లతో కూడిన భారీ ప్రణాళిక ఉందని ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్? తెలిపారు. ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్?లో చేపట్టే ప్రయోగాల గురించి వివరించారు. ప్రస్తుతం ఇస్రో ఆ మిషన్లతో అత్యంత బిజీగా మారిందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు 7 ప్రయోగాలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు వి.నారాయణన్? తెలిపారు. వీటిలో పీఎస్?ఎల్?వీ, గగన్?యాన్? మిషన్లతో పాటు ఓ వాణిజ్య కమ్యునికేషన్ ఉపగ్రహ ప్రయోగం కూడా ఉందని చెప్పారు. అంతేకాదు పూర్తిగా దేశీయంగా తయారు చేసిన పీఎస్?ఎల్?వీ ప్రయోగం కూడా ఇందులో ఉంటుందని పేర్కొన్నారు.

**చంద్రయాన్‌4 :** కేంద్ర ప్రభుత్వం చంద్రయాన్?-4 మిషన్?కు ఆమోదం తెలిపిందని ఇస్రో చీఫ్ వి.నారాయణన్? తెలిపారు. 2028 నాటికి చంద్రుడి నుంచి మట్టి నమూనాలను సేకరించి ఈ భూమిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఇది పనిచేస్తుందని చెప్పారు. ప్రస్తుతం రష్యా, అమెరికా, చైనాలకు మాత్రమే చంద్రుని నుంచి నమూనాలు సేకరించే టెక్నాలజీ ఉంది. అందుకే ఇస్రో సొంతంగా చంద్రుని నుంచి మట్టి నమూనాలు సేకరించే క్లిష్టమైన టెక్నాలజీని సొంతం చేసుకోవాలని చూస్తోంది.

**సొంత అంతరిక్ష కేంద్రం :** 2023 నాటికి భారత్? సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. ఇప్పటికే దీని నిర్మాణ పనులు మొదలు అయ్యాయని తెలిపారు. 2028 నాటికి 5 మాడ్యూల్స్?ను కక్ష్యలో ఉంచుతామని చెప్పారు. ఇదేజరిగితే అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకున్న మూడో దేశంగా భారత్ అవతరిస్తుంది. జపాన్ అంతరిక్ష సంస్థ (జేఏఎక్స్?ఏ)తో కలిసి చేపట్టిన లూపెక్స్ మిషన్? కూడా తమ ప్రణాళికలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంలోని మంచును అధ్యయనంచేయడమే ఈ ప్రయోగ ఉద్దేశ మని తెలి పారు. ఇకపై మిషన్ల డిమాండ్‌కు అనుగుణంగా, వచ్చే మూడేళ్లలో వ్యోమ నౌకల వార్షిక ఉత్పత్తిని 3 రెట్లు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన వెల్లడించారు.

**గగన్‌యాన్‌టైమ్‌లైన్‌**

గగన్?యాన్ మిషన్‌పై నెలకొన్న సందేహాలపై ఇస్రో ఛైర్మన్? స్పష్టత ఇచ్చారు. మానవ సహిత గగన్?యాన్ మిషన్? ముందు అనుకున్నట్లుగానే 2027 నాటికి చేపడతామని స్పష్టం చేశారు. కేవలం మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగం గడువు మాత్రమే కాస్త మారిందని పేర్కొన్నారు. భారత వ్యోమగాములతో చేపట్టే తొలి యాత్రకు ముందు 3 మానవ రహిత టెస్టింగ్? మిషన్లు జరుగుతాయన్నారు. మన వ్యోమగాములను చంద్రుడిపైకి పంపి, తిరిగి సురక్షితంగా భూమికి తీసుకువచ్చే మిషన్?ను 2024 నాటికి సాకారం చేయాలని ప్రధాని మోదీ సూచించినట్లు వి.నారాయణన్? పేర్కొన్నారు.



**ఇండియన్‌స్పేస్ ఎకానమీ సంగతేంటి?** ప్రస్తుతం ఇండియన్? స్పేస్ ఎకానమీ విలువ 8.2 బిలియన్ డాలర్లు. కానీ ప్రపంచ స్పేస్ ఎకానమీలో భారత్ వాటా కేవలం 2% వరకు మాత్రమే ఉంది. అందుకే దీనిని 2030 నాటికి 8%కి పెంచాలని ఇస్రో భావిస్తోంది. కాగా, 2033 నాటికి భారత్ స్పేస్? ఎకానమీ 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఓ అంచనా. అయితే ప్రస్తుతం 630 బిలియన్? డాలర్లుగా ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ, 2023 నాటికి 1. ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఇస్రో చీఫ్ అంచనా వేశారు.

'భారతదేశం విషయానికి వస్తే, 2020లో అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం బాగా పెరిగింది. కొన్నేళ్ల క్రితం దేశంలో కేవలం 3 స్టార్టప్?లు ఉండగా, ఇప్పుడు ఏకంగా 450 స్టార్టప్?లు పుట్టుకొచ్చాయి. అందులో 330 స్టార్టప్?లు చాలా చురుగ్గా పనిచేస్తున్నాయి' అని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్? తెలిపారు.



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ముగ్గురు మావోయిస్టులు హతం- అందులో ఇద్దరు మహిళలు!**

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ చురుగ్గా సాగుతోంది. సుక్మా జిల్లాలో ఆదివారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. ఆ తర్వాత మావోయిస్టుల వద్ద ఉన్న 303 రైఫిల్, బీజీఎల్‌లాంచర్లు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినవారిని మిలిషియా కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడైన మడ్వి దేవా, సీఎన్‌ఎం కమాండర్ పోడియం గంగి, కిష్టారం ఏరియా కమిటీ సభ్యుడు సోడి గంగిగా గుర్తించారు. ఎన్?కౌంటర్?లో హతమైన మావోస్టులపై చెరో రూ.5 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు.

సుక్మా జిల్లాలోని భేజ్జీ, చింతగుఫా సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో జిల్లా రిజర్వ్?గార్డ్ (డీఆర్?జీ) ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ఆదివారం ఉదయం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం నుంచి ఇరువైపుల నుంచి కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతం అయ్యారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. గతంలో అమాయక ప్రజలపై జరిగిన అనేక దాడుల్లో వీరి హస్తం ఉందని అధికారులు తెలిపారు.

**మరణించిన మావోయిస్టుల పేర్లు, వారి హోదాలు**

**మడ్వి దేవా:** ఇతడు మిలిషియా కమాండర్, ప్రసిద్ధ స్నిపర్, కొంటా ఏరియా కమిటీ సభ్యుడు. మడ్వి దేవాపై రూ.5 లక్షల రివార్డు ఉంది. అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు తీయడం, సైనికులపై దాడుల్లో మడ్వి దేవా హస్తం ఉంది.

**పోడియం గంగి :** సీఎన్‌ఎం కమాండర్ అయిన పోడియం గంగి, కొంటా ఏరియా కమిటీ సభ్యురాలు. ఆమెపై రూ.5 లక్షల రివార్డు ఉంది.

**సోడి గంగి :** సోడి గంగి కిష్టారామ్ ఏరియా కమిటీలో చురుకైన సభ్యురాలు. ఆమెపై రూడా రూ.5 లక్షల రివార్డు ఉంది.

**'బస్తర్ డివిజన్‌తో చివరి అంకంలో మావోయిజం' :** ా, సుక్మా జిల్లా ఎన్‌కౌంటర్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పట్టిలింగం స్పందించారు. బస్తర్ ప్రాంతంలో మావోయిజం ఇప్పుడు చివరి దశలో ఉందన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిర్ణీత సమయంలోపు బస్తర్‌లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అన్నారు. సైనికుల ధైర్యం మావోయిస్టుల వ్యూహాన్ని విఫలం చేసిందన్నారు. "ఈ ఎన్?కౌంటర్ మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారు." అని సుందర్ రాజ్ తెలిపారు.

**2024లో జరిగిన మావోయిస్ట్ ఎన్‌కౌంటర్లు :** 2024 నవంబర్ 22 : సుక్మాలో జరిగిన ఎన్‌కౌంటర్?లో 10 మంది మావోయిస్టులను భద్రతా దళాలు హతమార్చాయి. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయి స్టులలో ఒక సీనియర్ కమాండర్ కూడా ఉన్నాడు. అతడికి 60– 80 మంది సైనికులపై జరిపిన దాడుల్లో ప్రమేయం ఉంది.

**2024 నవంబర్ 16 :** బస్తర్‌లో జరిగిన నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. అబుజ్‌మద్ అడవుల్లోని నారాయణ్‌పుర్, కాంకేర్ సరిహద్దు ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.

**2024 అక్టోబర్ 4 :** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో ఈ ఎన్?కౌంటర్ జరిగింది. రాష్ట్రంలో జరిగిన అతిపెద్ద ఎన్‌కౌంటర్‌లో ఇదొకటి. అబుజ్‌మద్ అడవుల్లో జరిగిన ఈ ఎన్‌కౌంటం?లో 38 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్?ను డీఆర్‌జీ, ఎస్టీఎఫ్ బృందాలు సంయుక్తంగా చేపట్టాయి.

**2024 సెప్టెంబర్ 3 :** దంతెవాడలో జరిగిన ఎన్?కౌంటర్‌లో 9 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఎన్‌కౌంటర్‌లో డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

**2024 జులై 2 :** నారాయణ్‌పుర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు.

**2024 జూన్15 :** అబుజ్‌మద్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్యలు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మరణించారు. ఒక సైనికుడు అమరుడయ్యారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

**2024 జూన్7 :** నారాయణ్?పుర్‌లో జరిగిన ఎన్?కౌంటర్?లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు.

**2024 మే 23 :** నక్సల్ ప్రభావిత నారాయణ్?పుర్, దంతెవాడ, బీజాపుర్ సరిహద్దు ప్రాంతాలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోలు హతమయ్యారు. అదే నెల 10న జరిగిన బీజాపుర్?లో జరిగిన ఎన్?కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు.

**2024 ఏప్రిల్ 30 :** నారాయణ్‌పుర్, కాంకేర్ సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 9 మంది మావోయిస్టులు హతమయ్యారు. అదే నెల 16న కాంకేర్ జిల్లా పోలీసులు, సరిహద్దు భద్రతా దళం సంయుక్త ఆపరేషన్ నిర్వహించి 29 మంది మావోయిస్టులను మట్టుబెట్టాయి.

# కాంగ్రెస్ 'హస్త'వ్యస్తం

**ఇండియా కూటమి ఉనికికి గండం**
**కూటమి సారథి కాంగ్రెస్ చతికిలపడిన వైనం**
**క్రమంగా పడిపోతున్న హస్తం పార్టీ గ్రాఫ్-**
**- మిత్రపక్షాలు దూరమైపోతాయన్న ఆందోళన**



పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ పార్టీ కాంగ్రెస్ ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. మిత్రపక్షం ఆర్జేడీతో గట్టి బేరసారాల తర్వాత 61 స్థానాల్లో అభ్యర్థులను నిలిపిన హస్తం పార్టీ 10 శాతంలోపే స్ట్రైక్ రేట్ను నమోదు చేసింది. ఈసారి 6 సీట్లకే కాంగ్రెస్ పరిమితమైంది. ఈ ఫలితం బిహార్తో పాటు జాతీయస్థాయిలో విపక్ష 'ఇండియా' కూటమి ఉనికికి సవాల్ విసిరేలా ఉందని రాజకీయ పండితులు అంటున్నారు. కాంగ్రెస్ వరుస ఓటములను చూసి, ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు పునరాలోచనలో పడుతున్నాయని చెబుతున్నారు. డీఎంకే, ఆర్జేడీ, వామపక్షాలు సహా పలు పార్టీలు ఒంటరిగా ముందుకుసాగే ఆలోచనలు మొదలుపెట్టాయని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ ఈ దిశగా రాజకీయ సమీకరణాలు మారితే ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

**ఆర్జేడీ ఆక మారిపోతుందా? :** గత పదేళ్లలో బిహార్లో కాంగ్రెస్ పార్టీ బాగా బలహీన పడింది. 2015 ఎన్నికల్లో 27 సీట్లను సాధించిన కాంగ్రెస్, 2020 ఎన్నికల్లో 19 సీట్లకు పరిమితమైంది. ఈసారి మరీ దారుణంగా 6 సీట్లతో సరిపెట్టుకుంది. రాష్ట్రంలోని విపక్ష మహాగఠ్బంధన్ (ఇండియా) కూటమిలో ఒక్క ఆర్జేడీ మాత్రమే అత్యధికంగా 25 సీట్లు గెలిచింది. దీంతో ఈసారి బిహార్ అసెంబ్లీలో విపక్ష కూటమి బలమైన వాణిని వినిపించే ఛాన్స్ లేకుండాపోయింది. రాష్ట్రంలో క్రమంగా బలహీన పడుతున్న కాంగ్రెస్కు, ఈసారి అయిష్టంగానే 61 సీట్లను ఆర్జేడీ ఇచ్చింది. వాటిలో కనీసం 25 శాతం సీట్లను కూడా హస్తం పార్టీ గెలవలేకపోయింది. ఇకపై రాజకీయ వ్యూహరచనలో ఈ అంశాన్ని ఆర్జేడీ తప్పకుండా పరిగణనలోకి తీసుకునే అవకాశాలు ఉంటాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కాంగ్రెస్కు మరీ ఎక్కువ సీట్లను ఇచ్చేందుకు లాలూ పార్టీ ఇకపై సాహసించకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు.

**తమిళనాడు సీఎం స్టాలిన్ vs ప్రధాని మోదీ :** ఈసారి బిహార్ ఎన్నికల తొలి విడత పోలింగ్ తేదీ(నవంబరు 6)కి వారం ముందు రాష్ట్రంలో ఛట్ పూజలు జరిగాయి. ఈ పూజల్లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి బిహారీ వలస కార్మికులు స్వరాష్ట్రానికి చేరుకున్నారు. సరిగ్గా ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఇండియా కూటమి లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక విమర్శలు చేశారు. తమిళనాడులోని బిహారీ వలస కార్మికులను డీఎంకే పార్టీ నాయకులు వేధిస్తున్నారని విమర్శించారు. డీఎంకే అధినేత, తమిళనాడు సీఎం స్టాలిన్తో కలిసి ఆర్జేడీ అగ్ర నేతలు ఎన్నికల ప్రచారం చేయడాన్ని ప్రధాని మోదీ తప్పుపట్టారు. అయితే ఈ వ్యాఖ్యలకు తమిళనాడు సీఎం స్టాలిన్ బలంగా కౌంటర్ ఇచ్చారు. తమిళనాడు పర్యటనకు వచ్చినప్పుడు ఇలాంటి ద్వేషపూరిత వ్యాఖ్యనే మోదీ చేయగలరా అని ఆయన ప్రశ్నను సంధించారు. బిహారీలకు వ్యతిరేకంగా ఒక్కమాటను కూడా స్టాలిన్ మాట్లాడలేదు. తమిళంలో బోర్డు టాపర్గా నిలిచిన బిహారీ వలస కార్మికుడి కుమార్తె ఇంటర్వ్యూను డీఎంకే అనుకూల మీడియా సంస్థ ఒకటి ఆ వెంటనే ప్రచురించింది. బిహారీలను స్వాగతించే రాష్ట్రంగా తమిళనాడును ఆ కథనంలో కొనియాడారు.

**హిందీభాష వినియోగాన్ని నిషేధించే చట్టం? :** ఇక ఇదే సమయంలో హోర్డింగ్లు, మాస్ మీడియా ప్రచారాల్లో హిందీభాష వినియోగాన్ని నిషేధించే చట్టాన్ని తీసుకురావాలనే ప్రతిపాదనను తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తోందనే ప్రచారం మొదలైంది. ఇది బిహార్ ఎన్నికల సమయం అయినందున, ఆ ఆలోచనను విరమించుకోవాలని డీఎంకేకు కాంగ్రెస్ పెద్దలు సూచించినట్లు చెబుతున్నారు. ఈ సూచన తర్వాత డీఎంకే అనుకూల ఫ్యాక్ట్ చెక్ మీడియా యూనిట్ ఓ కథనాన్ని ప్రచురించింది. హోర్డింగ్లు, మాస్ మీడియా ప్రచారాల్లో హిందీభాషపై బ్యాన్ విధిస్తారనే ఊహాగానాలన్నీ వదంతులే అని స్పష్టం చేసింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వం ఏమీ చేయదని, వలసదారులను ఇబ్బంది పెట్టేది లేదంటూ ఆ వెంటనే డీఎంకే అధికార ప్రతినిధి,మాజీ రాజ్యసభ ఎంపీ టీకేఎస్ ఇలంగోవన్ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ఒత్తిడితో తమిళనాడు సర్కారునిర్ణయాలను మార్చుకోవడంపై డీఎంకే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని అంటున్నారు.

**డీఎంకే నో చెబితే తమిళనాడులో సీన్ మారిపోద్ది!** తమిళనాడులో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. బిహార్ ఎన్నికల్లో చతికిలపడిన కాంగ్రెస్తో పొత్తుకు ఒకవేళ డీఎంకే నో చెబితే, ఆ రాష్ట్రంలో పొలిటికల్ సీన్ మారిపోయే అవకాశం ఉంది. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో పోటీచేసే అవకాశాలు డీఎంకే నేతలకు, ఇతర మిత్ర పక్షాల నేతలకు లభిస్తాయి. తమిళనాడులోని ప్రాంతీయ పార్టీల నేతలంతా కోరుకుంటున్నది ఇదేనని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. 1960వ దశకానికి ముందు దాకా తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ హవాయే వీచింది. అయితే ఆ తర్వాత డీఎంకే, అన్నా డీఎంకే లాంటి ప్రాంతీయ పార్టీలు బాగా బలోపేతం అయ్యాయి. నాటి నుంచి డీఎంకేతో స్నేహం చేయడం తప్ప, కాంగ్రెస్కు మరో మార్గం లేకుండాపోయింది. ప్రస్తుతానికి జాతీయస్థాయి రాజకీయ సమీకరణాల కోసం, ద్రవిడ వాదానికి అనుకూలంగా ఉండే జాతీయ విధానాల కోసం కాంగ్రెస్తో డీఎంకే ఫ్రెండ్షిప్ చేస్తోంది.

**కేరళ, బంగాల్లో ఎవరి దారి వారిదే!** 2026 సంవత్సరంలో కేరళ, అసోం, బంగాల్, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలలోనూ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ చివరిసారిగా 2016లో పుదుచ్చేరిలో అధికారంలోకి వచ్చింది. 2021లో అక్కడ హస్తం పార్టీ మెజారిటీని కోల్పోయింది. దీంతో రాష్ట్రపతి పాలన విధించారు. 2016లో అసోం రాష్ట్రాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. అక్కడ బీజేపీ అధికారంలోకి వచ్చింది. కేరళలోనూ 2016లోనే కాంగ్రెస్ అధికార పీఠాన్ని కోల్పోయింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష కూటమే అధికారం లోకి వచ్చింది. ఈరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేసింది. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు సీపీఎం, సీపీఐలతో తలపడింది. తాజాగా వయనాడ్ లోక్సభ ఉప ఎన్నికలో ప్రియాంకా గాంధీతో సీపీఐ అభ్యర్థి పోటీపడ్డారు. అక్కడ విపక్ష పార్టీలకు అధికార దాహమే తప్ప, ఐక్యతాభావన లేదు. ఇక ఇదే సమయంలో ప్రతి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఐక్యంగా ముందుకుసాగుతోంది. బంగాల్లోనూ పలు ఎన్నికల్లో వామపక్షాలతో కాంగ్రెస్ తలపడింది.

**మిత్రులను ఏకం చేయాల్సింది కాంగ్రెస్సే!** ప్రస్తుతం విపక్ష ఇండియా కూటమికి సారథిగా కాంగ్రెస్ పార్టీ ఉంది. అందుకే కూటమిలోని మిత్రపక్షాలను ఏకతాటిపైకి తేవాల్సిన బాధ్యత కూడా దాని భుజస్కంధాలపైనే ఉంది. ప్రత్యేకించి కేరళ, బంగాల్ రాష్ట్రాల్లో మిత్రపక్షాలు చీలిపోకుండా జాగ్రత్తపడాలి. తద్వారా ఆయా రాష్ట్రాల్లో 2026లో జరగబోయే ఎన్నికల్లో ఓట్ల బదిలీ సమర్థంగా జరిగేలా చూసుకోవచ్చు. అసోం, తమిళనాడు రాష్ట్రాలలోనూ ఐక్యంగా ముందుకు సాగడంపై ఇండియా కూటమి ఫోకస్ పెట్టాలి.

# బీహార్‌లో కొత్త ఎమ్మెల్యేలపై కేసులే కేసులు

- సగానికిపైగా ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు
- ఆరుగురిపై హత్య కేసులు
- 90 శాతం మంది కోటీశ్వరులు
- ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా ఏడీఆర్ నివేదిక

పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 243 మంది ఎమ్మెల్యేలపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), బిహార్ ఎలక్షన్ వాచ్ సంచలన నివేదికను విడుదల చేశాయి. దీని ప్రకారం కొత్త ఎమ్మెల్యేల్లో సగం మందికిపైగా (130 మంది) క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఆరుగురిపై హత్య కేసులు ఉన్నాయి. ఈసారి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 218 మంది (90 శాతం) కోటీశ్వరులే. ఆయా ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించారు.

**2020 ఎమ్మెల్యేలు VS 2025 ఎమ్మెల్యేలు :** కొత్త ఎమ్మెల్యేల నేర చరిత్ర, ఆస్తిపాస్తుల చిట్టాలతో 'ఏడీఆర్ – బిహార్ ఎలక్షన్ వాచ్' సంయుక్త నివేదికను విడుదల చేశాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికైన ఎమ్మెల్యేల నేపథ్యాలతో, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల నేపథ్యాలను ఈ నివేదిక తులనాత్మకంగా విశ్లేషించింది. తద్వారా ఆసక్తికరమైన, ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి.

నేరచరితుల సంఖ్య 15 శాతం డౌన్ : 2020లో బిహార్లో ఎన్నికైన ఎమ్మెల్యేలలో 163 మంది (68 శాతం) నేర చరితులు. ఈసారి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 130 మంది (53 శాతం) నేర చరితులు. 2020 నాటితో పోలిస్తే, ఈసారి నేరచరిత్ర కలిగిన ఎమ్మెల్యేల సంఖ్య 15 శాతం తగ్గింది. తీవ్ర క్రిమినల్ కేసులున్న ఎమ్మెల్యేలు: కొత్త ఎమ్మెల్యేలలో 102 మంది (42 శాతం)పై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2020 ఎన్నికల్లో ఈ తరహా కేసులు కలిగిన 51 శాతం మంది ఎన్నికయ్యారు. అంటే ఈ కేటగిరీ లోనూ నేరచరితుల సంఖ్య తగ్గింది. హత్య కేసులు : 6 మంది కొత్త ఎమ్మెల్యేలపై హత్య కేసులు ఉన్నాయి. హత్యాయత్నం కేసులు: 19 మంది కొత్త ఎమ్మెల్యేలపై హత్యాయత్నం కేసులు ఉన్నాయి. మహిళలపై నేరాలు: మహిళలపై దారుణాలకు సంబంధించిన కేసులను 9 మంది కొత్త ఎమ్మెల్యేలు ఎదుర్కొంటున్నారు.

**పార్టీల వారీగా తీవ్ర నేరారోపణలున్న ఎమ్మెల్యేలు**

మజ్లిస్ : 5 మందిలో నలుగురు (80 శాతం)
ఆర్జేడీ : 25 మందిలో 14 మంది (56 శాతం)
ఎల్జేపీ (రామ్ విలాస్): 19 మందిలో 10 మంది (53 శాతం)
కాంగ్రెస్: 6 మందిలో ముగ్గురు (50 శాతం)
సీపీఐ –ఎంఎల్ : 2 మందిలో ఒకరు (50 శాతం)
బీజేపీ : 89 మందిలో 43 మంది (48 శాతం)
జేడీయూ : 85 మందిలో 23 మంది (27 శాతం)
రాష్ట్రీయ లోక్ మోర్చా: 4 మందిలో ఒకరు (25 శాతం)
సీపీఐ(ఎం): 1
ఇండియన్ ఇన్క్లూజివ్ పార్టీ : 1
బీఎస్పీ : 1

**ఎమ్మెల్యేలలో 90 శాతం మంది కోటీశ్వరులే :** ఈసారి బిహార్లో ఎన్నికైన ఎమ్మెల్యేలలో 90 శాతం మంది కోటీశ్వరులే ఉండటం విశేషం. మొత్తం 243 మందిలో 218 మందికిపైగా రూ.కోట్లు విలువైన ఆస్తులను కలిగి ఉన్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారిలో 194 మందే (81 శాతం) కోటీశ్వరులు. ఈ గణాంకాలు ఎన్నికల రాజకీయాల్లో పెరుగుతున్న ఆర్థిక ప్రభావానికి నిలువెత్తు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. గెలిచిన అభ్యర్థుల సగటు ఆస్తులు కూడా ఆశ్చర్యకర స్థాయిలో ఉన్నాయి. ప్రతి ఎమ్మెల్యేకు సగటున రూ.9.02 కోట్ల ఆస్తులు ఉండటం గమనార్హం. బిహార్ రాజకీయాల్లో ఆర్థికంగా బలమైన అభ్యర్థుల ఆధిపత్యం పెరిగిన తీరుకు ఈ గణాం కాలు అద్దంపడుతున్నాయి. 2010 అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్ర ఎమ్మెల్యేలలో కేవలం 45 మందే కోటీశ్వరులు. గత 15 ఏళ్లలో బిహార్లో కోటీశ్వరులైన ఎమ్మెల్యేల సంఖ్య ఏకంగా నాలుగు రెట్లు పెరిగింది.

**బిహార్ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు (2010 – 2025)**

2025 ఎన్నికలు : రూ. 9.02 కోట్లు
2020 ఎన్నికలు : రూ. 4.32 కోట్లు
2015 ఎన్నికలు : రూ. 3.02 కోట్లు
2010 ఎన్నికలు : రూ. 82 లక్షలు

**పార్టీల వారీగా కోటీశ్వరులైన ఎమ్మెల్యేలు**

ఆర్జేడీ : 25 మందిలో 24 మంది (96 శాతం)
జేడీయూ : 85లో 78 మంది (92 శాతం)
బీజేపీ : 89లో 77 మంది (87 శాతం)
ఎల్జేపీ : 19లో 16 మంది (84 శాతం)
హెచ్ఏఎం : ఐదుగురిలో నలుగురు (80 శాతం)
సీపీఐ–ఎంఎల్ : ఇద్దరిలో ఒకరు (50 శాతం)
కాంగ్రెస్: మొత్తం 6 మంది (100 శాతం)
ఆర్ఎల్ఎం : మొత్తం నలుగురు (100 శాతం)
సీపీఐ(ఎం): 1
ఇండియన్ ఇన్క్లూజివ్ పార్టీ : 1
బీఎస్పీ : 1

**కొత్త ఎమ్మెల్యేల విద్యార్హతలు**

కొత్త ఎమ్మెల్యేలలో 35 శాతం మంది 5వ తరగతి నుంచి 12వ తరగతి మధ్య చదువుకున్నారు.
60 శాతం మంది ఎమ్మెల్యేలు గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ చదువుకున్నారు.
5 శాతం మంది ఎమ్మెల్యేలు డిప్లొమా హోల్డర్లు.
ఏడుగురు ఎమ్మెల్యేలు అక్షరాస్యులు.

**కొత్త ఎమ్మెల్యేల వయసులు**




కొత్త ఎమ్మెల్యేలలో 38 మంది 25–40 ఏళ్లలోపు వారు.
143 మంది ఎమ్మెల్యేలు 41 నుంచి 60 ఏళ్లలోపు వారు.
62 మంది ఎమ్మెల్యేలు 61 నుంచి 80 ఏళ్లలోపు వారు.

కొత్త ఎమ్మెల్యేలలో మహిళలు

ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో 29 మంది మహిళలు గెలిచారు. మొత్తం 243 మంది ఎమ్మెల్యేలలో వీరు 12 శాతానికి సమానం. 2020లో బిహార్ అసెంబ్లీకి 11 శాతం మంది మహిళా ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. ఈసారి మహిళల విజయాలలో స్వల్ప పెరుగుదల నమోదైంది. అయినప్పటికీ ఈ సంఖ్య చాలా తక్కువే.

**క్లీన్‌ఇమేజ్ ఉన్న నేతలు పెద్దగా లేరు :** "ఏడీఆర్ విడుదల చేసిన గణాంకాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. రాజకీయ పార్టీలలో క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలు పెద్దగా లేరని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. బిహార్ రాజకీయాల్లో నేరచరితులకు ఉన్న ప్రాధాన్యత తేటతెల్లం అవుతోంది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల మధ్య తీవ్ర ఆర్థిక అసమానతలు ఉన్నాయి. మహిళలకు అసెంబ్లీ టికెట్లను ఇచ్చేందుకు రాజకీయ పార్టీలు పెద్దగా మొగ్గుచూపడం లేదు. ఇకనైనా ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు చేయాలి. మహిళలు, ఉన్నత విద్యావంతులు, నేరచరిత్ర లేని వారిని రాజకీయాల్లోకి స్వాగతించాలి" అని సీనియర్ జర్నలిస్ట్ ప్రవీణ్ బాగి విశ్లేషించారు.

## బిహార్ ఎన్నికల్లో.. ప్రపంచ బ్యాంకు నిధుల మళ్లింపు

**అవి రూ.14 వేల కోట్లని ప్రశాంత్ కిశోర్ ఆరోపణ**



పట్నా: ఎన్నికల వ్యూహకర్తగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ సొంత రాష్ట్రమైన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఎన్నికల ఫలితాలపై ఆదివారం మీడియాతో మాట్లాడిన ప్రశాంత్ కిశోర్ ఎన్డీయే కూటమిపై తీవ్ర ఆరోపణలు చేశారు. దేశంలో పలు అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేటాయించిన రూ.14 వేల కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులను బిహార్ ఎన్నికల సమయంలో ఎన్డీయే ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు బిహార్‌లోని మహిళల ఖాతాల్లో వేసిన రూ.10 వేలు ఈ నిధుల నుంచి మళ్లించినవేనన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే వరకు నీతీశ్ ప్రభుత్వం ఓట్లను కొనుగోలు చేయడానికి దాదాపు రూ.40 వేల కోట్లు ఖర్చు చేసిందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ఈ చర్యల ద్వారా ఎన్డీయే నేతలు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు స్పష్టంగా తెలుస్తోందని.. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బిహార్ ఎన్నికలకు ముందు 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పేరుతో ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించడం కోసం ఈ నగదు అందించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుందని.. స్వయం ఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని బిహార్ ప్రభుత్వం వెల్లడించింది.

# ఏ క్షణమైనా వెనిజులాపై ఎటాక్!

**ఇప్పటికే 15 వేలమంది సైనికులను పంపిన ట్రంప్..**



అమెరికా తన సైనిక మోహరింపును రికార్డు స్థాయిలో పెంచింది. మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ప్రారంభించిన ఆపరేషన్ సదరన్ స్పియర్ మిషన్, వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై సైనిక చర్యకు రంగం సిద్ధం చేస్తోందనే ఆందోళనలను పెంచుతోంది. యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్. ఫోర్డ్ విమాన వాహక నౌక రాకతో పాటు, ఇప్పటికే ఈ ప్రాంతంలో ఉన్న ఎనిమిది యుద్ధనౌకలు, ప్యూర్టో రికోలోని బలగాలను కలుపుకొని అమెరికా మొత్తం 15,000 మంది సైనిక సిబ్బందిని మోహరించింది. ఇది దశాబ్దాలలో ఈ ప్రాంతంలో జరిగిన అతిపెద్ద సైనిక మోహరింపు.

అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ ఈ ఆపరేషన్ను ప్రకటించారు. నార్కో–టెర్రరిస్టులను తమ పొరుగు ప్రాంతం నుండి తొలగించి, మాదకద్రవ్యాల నుండి అమెరికా ప్రజలను కాపాడటమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అమెరికా అధికారులు తమ దాడులు మాదకద్రవ్యాలను అక్రమంగా తరలించే పడవలను లక్ష్యంగా చేసుకుంటున్నాయని చెబుతున్నప్పటికీ, గత కొన్ని నెలలుగా జరిగిన అనేక దాడుల్లో వెనిజులా తీరానికి సమీపంలో ఉన్న పడవలే టార్గెట్ అయ్యాయి. అయితేనిపుణుల అభిప్రాయం ప్రకారం, డ్రగ్స్ స్మగ్లింగ్ను అడ్డుకోవడానికి విమాన వాహక నౌక వంటి భారీ ఆయుధాలు అవసరం లేదు. ఈ మోహరింపు వెనిజులాపై సైనిక ఒత్తిడి పెంచడానికి, మదురో ప్రభుత్వాన్ని కూలదోయడానికే ఉద్దేశించినదని విశ్లేషకులు భావిస్తున్నారు.

**నికోలస్ మదురోపై వారెంట్ జారీ :** వాషింగ్టన్ : వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై ఇప్పటికే అమెరికా డ్రగ్స్ అక్రమ రవాణా, మనీలాండరింగ్ ఆరోపణలు మోపి, ఆయనపై వారెంట్ జారీ చేసింది. అమెరికా బలగాల మోహరింపుకు ప్రతిస్పందనగా, వెనిజులా రక్షణ మంత్రి వ్లాదిమిర్ పాద్రినో లోపెజ్ దేశాన్ని గరిష్ట అప్రమత్తత స్థితిలోకి వెళ్లాలని ఆదేశించారు. మదురో ప్రభుత్వం దాదాపు 2,00,000 మంది బలగాలను రంగంలోకి దింపామని, దేశం మొత్తం సైనిక సంసిద్ధతతో ఉందని ప్రకటించింది.

# అమెరికాలో పెరిగిన ధరలు..

**ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించిన ట్రంప్**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల అనేక దేశాలపై సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. కానీ ఈ నిర్ణయం వల్ల అమెరికాలో వస్తు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో అక్కడి వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ వెనక్కి తగ్గారు. ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. దీనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం చేశారు.

అమెరికాలో ఇటీవల జరిగిన మేయర్ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రంప్ దిగొచ్చినట్లు తెలుస్తోంది. గొడ్డు మాసం, అరటిపండ్లు, నారింజ, కాఫీ, ఇతర పండ్ల రసం లాంటి ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. ఇటీవల ట్రంప్ ఆయా దేశాలపై సుంకాలు విధించినప్పుడు.. ఆ ప్రభావం అమెరికన్లపై పడదని ట్రంప్ అన్నారు. కానీ అక్కడ గొడ్డు మాంసం ధరలు భారీగా పెరిగిపోయాయి. దీంతో అక్కడి వినియోగదారులు తీవ్ర ఆందోళన చెందారు. వాస్తవానికి బ్రెజిల్ నుంచి అమెరికాకు గొడ్డు మాసం ఎగుమతి అవుతుంది. అయితే బ్రెజిల్ పై కూడా ట్రంప్ 50 శాతం వరకు సుంకాలు విధించారు. దీంతో ఆ మాంసం ధరలు ఎక్కువగా పెరిగిపోయాయి.



"మీరు చేసే పనిని ప్రేమించడం మరియు అది ముఖ్యమైనదని భావించడంఉపదైనా మరింత సరదాగా ఎలా ఉంటుంది?"
కేథరీన్ గ్రాహం



"డబ్బు సంపాదించడం సులభం. మార్పు తీసుకురావడం చాలా కష్టం.'
టామ్ బ్రోకా



చేయగలిగినంత ఉత్తమంగా చేయండి. అప్పుడు మీకు బాగా తెలిసినప్పుడు, బాగా చేయండి."
మాయా ఏంజెలో

# సీఎం జిల్లాలో..ఎంపీ అభివృద్ధి పనులు పరుగులు

చిత్తూరు పార్లమెంట్ పరిధిలో రెండు ఎస్సీ, ఐదు జనరల్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు..
ఎంపీకి ఎమ్మెల్యేల సహకారం అంతంత మాత్రమే..
ఎంపీ నిధుల నుండి పనులు చేసుకుంటూ..
ఎంపీ పేర్లు ప్రస్తావించని కొందరు ఎమ్మెల్యేలు..

ముఖ్యమంత్రి ఆదేశాలతో కలుపుకుపోతున్న పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు..
నియోజకవర్గాలలో ఇద్దరు ముగ్గురు శాసనసభ్యులు మినహా అభివృద్ధి పనుల్లో సైతం అంతంత మాత్రమే..

## దగ్గుమళ్ల ప్రసాదరావు

### చిత్తూరు పార్లమెంట్ సభ్యులు (ఎస్సీ నియోజకవర్గం) (టీడీపీ)



**లక్ష్మీపతి చిత్తూరుబ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సొంత జిల్లా అయిన చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం కావడంతో 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులైన రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ జాయింట్ డైరెక్టర్ అయినా ఒంగోలు జిల్లాకు సంబంధించిన దగ్గుమల్ల ప్రసాద్ రావుకు ముఖ్య మంత్రి అవకాశం కల్పించడంతో జిల్లాలోని రెండు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం ఐదు జనరల్ నియోజకవర్గాలకు సంబంధించి జరిగిన ఎన్నికల్లో దగ్గుమల్ల ప్రసాదరావు అత్యంత మెజార్టీతో గెలుపొందారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో గెలుపొందిన దగ్గుమళ్ల ప్రసాదరావు గెలిచిన మరుక్షణం చిత్తూరు పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజక వర్గాలలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలను కలుపు కొని తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలన్న ఉద్దేశంతో కేంద్రం నుండి పార్లమెంటుకు వచ్చే నిధులను పూర్తిస్థాయిలో అభివృద్ధికి కేటాయించాలని భావించారు. పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన తొలి రెండు మూడు నెలలు ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన శాసనసభ్యులు పార్లమెంటు సభ్యునితో కలుపుగోలుగా ఉన్న తదుపరి కొన్ని పరిణామాలతో దూరమవుతూ వచ్చారు. ఈ విషయాన్ని గ్రహించిన అధిష్టానం కలుగజేసుకొని ఏడు నియోజకవర్గాల్లో ప్రభుత్వానికి సంబంధించి ఈ అభివృద్ధి పనులు జరిగిన ఎంపి ని కలుపుకొని ముందుకు సాగాలని ఆదేశించడం జరిగింది. అయినా కొంత మంది శాసన సభ్యులు నేటికీ పైకి పార్ల మెంటు సభ్యునికి సహకరిస్తున్న లోన మాత్రం ఏమాత్రం సహకరించడం లేదని తెలు గుదేశం పార్టీకి చెందిన నాయకులు చెబుతూ ఉన్నారు. రాష్ట్రస్థాయి అధికారిగా ఉన్న దగ్గుమళ్ల ప్రసాద రావు ఎంపీగా పార్లమెంటు నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేయించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తనకంటూ ఓ స్థానాన్ని నిలబెట్టుకోవాలని భావించారు. ఆ మేరకు కేంద్రం నుండి చిత్తూరు పార్ల మెంటు నియోజకవర్గానికి విడుదలైన ఐదు కోట్ల ఎంపీ ల్యాండ్స్ తోపాటు ఎంజీఎన్ఆర్జిఈఎస్ సంబం ధించి 10 కోట్ల రూపాయలతో ఏడు నియోజకవర్గా లకు 96 పనుల అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింది. ఎంపీ నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులు పూర్తి చేయడం కూడా జరిగింది. అయితే కొన్ని నియోజక వర్గాలు ఎంపీ నిధులతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి విడుదల చేసిన ఎంపీ పేరును ప్రారంభోత్సవాలలో ప్రస్తావిం చకపోవడం. ప్రోటోకాల్ మేరకు నామమాత్రంగా ఆయనను ఆహ్వా నించడం వంటివి చోటు చేసుకోవ డంతో చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎవరిని ఉద్దేశించి ఏమి చెప్పక ఒకవేళ చెప్పుకుంటే పార్టీ కి చెడు పేరు వస్తుందేమోనన్న ఆలోచనతో ఉంటు న్నారని కూడా తెలుస్తోంది. ఇక 7 నియోజకవర్గాలకు సంబంధించి పార్లమెంట్ సభ్యునికి శాసనసభ్యులు అందిస్తున్న సహకారం అలాగే నియోజకవర్గంలో వారు చేస్తున్న అభివృద్ధి పనులు ఇలా ఉన్నాయి.

ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం కావడంతో శాసనసభ్యుల సహకారం తరుగు.

## అమర్నాథ్‌రెడ్డి






### పలమనేరు శాసనసభ్యులు (టీడీపీ)

పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గతంలో రాష్ట్ర మంత్రిగా సైతం పని చేశారు ఈ 2024 ఎన్నికల అనంతరం కూడా ఆయనకు మంత్రివర్గం లో చోటు లభిస్తుందని చివరివరకు ఆశించి మంత్రి పదవి లభించకపోవడంతో నిరాశలో ఉండిపోయారని పార్టీ నాయకులు చెబుతున్నారు. మంత్రి పదవి రాకపోయినా గెలిచిన మొదట నియోజకవర్గం లో జరిగిన తదుపరి నియోజకవర్గంలో ఆయన అంతగా జరగడంలేదని పార్టీ పరంగా చురుకుగా ఉండడం లేదని పార్టీలో అంతర్గత సమాచారం. అలాగే నియోజకవర్గంలోని ఆయన అంతగా కనిపించకపోవడంతో పార్లమెంటు సభ్యులైన జగ్గు మల్ల ప్రసాద్ రావు ఎంపీ అయిన తర్వాత ఒకటి రెండు సార్లు మాత్రమే పలమనే నియోజకవర్గంలోనూ పర్యటించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా పలమనేరులో పార్టీ పరంగా గాని అభివృద్ధి పరంగా గాని ఏ కార్యక్రమాలు జరిగిన పార్లమెంటు సభ్యులకు నామమాత్రంగా పిలుపు అందుతున్నట్లు తెలుస్తోంది. అయినా పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు తనకు వస్తున్న నిధులనుండి ఆ నియోజకవర్గానికి అవసరమైన పనులను వారు అడిగిన విధంగా కేటాయిస్తున్నారు. కనీసం పార్లమెంటు సభ్యుల నిధులనుండి పూర్తి చేసిన పనుల ప్రారంభోత్సవంలో ఆయన పేరు కూడా ప్రస్తావించినట్లు కనిపించడం లేదు దీంతో ఆ నియోజకవర్గము నుండి పార్లమెంటు సభ్యులు అన్నదమ్ముల ప్రసాద్ రావుకు అనుకున్నంత సఖ్యత లేదని తెలుస్తోంది.

## గురజాల జగన్ మోహన్






### చిత్తూరు శాసనసభ్యులు (టీడీపీ)

జిల్లా కేంద్రమైన చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న గురజాల జగన్మోహన్ ఎమ్మెల్యే నిధుల నుండి, నగర పాలక సంస్థ నిధులతోపాటు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు అందించే అభివృద్ధి పనులను సైతం చిత్తూరు నియోజకవర్గంలో అమలుపరుస్తూ నియోజకవర్గం. చిత్తూరు నియోజకవర్గంలో ఎంపీ నిధుల ద్వారా ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఆ కార్యక్రమాలను ఎంపీ నిధుల నుండి అమలుపరిచినట్లు అదే విధంగా నియోజకవర్గం దగ్గు మల్ల ప్రసాద్ రావు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని ఆయన సహకారంతో మరింత అభివృద్ధిని నియోజకవర్గంలో చేపడుతానని కూడా పదే పదే చెబుతున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సిఫారసు చేసే పనులను ఎంపీ ఏమాత్రం మరో ఆలోచన లేకుండా వెంటనే ఆ పనులను ఇవ్వడం బట్టి చూస్తే దగ్గు మళ్ల ప్రసాదరావుకు చిత్తూరు నియోజకవర్గం నుండి మంచి సహకారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధిలో ఇక్కడ ఏ కార్యక్రమాలు జరిగిన ముందుగా ఎంపీకి ఆహ్వానం పంపుతూ ఆయన సమక్షంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాన్ని చేసిన సంఘటనలు కూడా ఉంది.













## వెంకట మణి ప్రసాద్ (నాని)

### చంద్రగిరి శాసనసభ్యులు (టీడీపీ)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత గ్రామమైన నారావారిపల్లె ఉన్న నియోజకవర్గం చంద్రగిరి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలిసారి శాసనసభ్యునిగా గెలిచిన నియోజకవర్గం కూడా చంద్రగిరి. ఈ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కి అదేవిధంగా వైసీపీ పార్టీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గం అలాంటి నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందిన వెంకట మణి ప్రసాద్ అలియాస్ నాని శాసనసభ్యులుగా నియోజకవర్గ అభివృద్ధిలో చురుకుగా పాల్గొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధు లను సద్వినియోగపరచి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఈ నియోజకవర్గానికి సంబంధించి పార్లమెంటు సభ్యులైన దగ్గుమల్ల ప్రసాదరావుకు విశేష సహకారాలు ఉన్నాయి. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పార్లమెంట్ సభ్యులు దగ్గుమల ప్రసాద్ రావు తో కలిసి ఎంపి ల్యాండ్స్ నుండి వచ్చే నిధులతో కూడా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న ఘనత ఇద్దరికీ దక్కుతుందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పార్లమెంట్ సభ్యులు ఎప్పుడు నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ఎన్ని కార్యక్రమాలు ఉన్నా పార్లమెంటు సభ్యులతో కలిసి నియోజకవర్గంలో ఇద్దరు మిత్రులు లాగా పర్యటిస్తారని కూడా పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. వీటన్నిటిని పరిశీలిస్తుంటే దగ్గు ముళ్ళ ప్రసాద్ రావు కు చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు అయినా నాని నుండి పూర్తి సహాయ సహకారాలు అం దుతున్నాయి. దీంతో ఈ నియోజక వర్గానికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఇరువురి మధ్య లేవని స్పష్టంగా కనిపిస్తోంది.

## మురళీ మోహన్

### పూతలపట్టు శాసనసభ్యులు (టీడీపీ) (ఎస్సీ) నియోజకవర్గం

పత్రికా రంగంలో సీనియర్ జర్నలిస్టుగా పేరుపొంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పడి తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన మురళి మోహన్‌కు పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యునిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవకాశం ఇవ్వడంతో రాజకీయానికి కొత్త అయినా నియోజకవర్గంలో పట్టు కలిగిన మురళీమోహన్ చంద్రబాబు నాయుడు అనుకున్న విధంగా గెలుపొందడం జరిగింది. ప్రతిపక్ష పార్టీ అయిన వైసీపీ కూడా గత ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చినా వారి కుయుక్తులను ఎండగట్టి మురళీమోహన్ విజయం సాధించారు . ఎన్నికల సమయంలో ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు సైతం మురళి మోహన్ గెలుపుకు ఎనలేని కృషి చేశారు. అప్పటినుండి నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగిన శాసనసభ్యులు ఎంపీ కలసి ముందుకు సాగుతున్నారు. రాజకీయా పరంగా ఇద్దరు కొత్త వ్యక్తులు అయిన నియోజకవర్గంలో పట్టు సాధించడంలో విజయవంత మయ్యారు. ఇది ఇలా ఉండగా నియోజకవర్గం శాసనసభ్యులు పర్యటనలు చేస్తూ ఉన్న సమస్యలకు సంబంధించిన అభివృద్ధి పనులు అనుకున్న రీతిలో జరగడం లేదని నియోజకవర్గంలో టాక్.






## డా.వి.ఎం.థామస్

### జీడీ నెల్లూరు శాసనసభ్యులు (టీడీపీ) (ఎస్సీ) నియోజకవర్గం

జీడి నెల్లూరు నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గానికి సంబంధించింది కావడంతో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాల పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుంది అనుకున్న నియోజకవర్గ ప్రజలకు అక్కడి తీరు నిరాశే మిగిలిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి వైసిపి పార్టీకి కంచుకోటగా ఉన్న ఆ నియోజకవర్గం సుమారు 19 సంవత్సరాల తర్వాత తెలుగుదేశం జెండా ఎగురవేయడంతో ఇక పరుగులే అనుకున్నారు అభివృద్ధిలో. అలాగే పార్లమెంట్ సైతం ఎస్సి కాన్సిటెన్సీ కావడంతో ఎంపీ సైతం ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలన్న నమ్మకం కూడా ఉంది ఆ మేరకు ఎంపీ ముందుకెళ్తుంటే ఆయనకు సహకరించవలసిన శాసనసభ్యులు ఆయన అనుకున్న సహకారం అందించకపోవడంతో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వెనుకబడ్డాయి. దీన్నిబట్టి చూస్తే ఎంపీకి శాసనసభ్యులకు ఈ నియోజకవర్గంలో సఖ్యత అంత లేదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొంతమంది బాహాటంగా చెబుతున్నారు. ఈ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నామమాత్రానికైనా కూడా పార్లమెంటు సభ్యులకు పిలుపు అందడం లేదని కూడా అంటున్నారు. దగ్గు మల్ల ప్రసాద్ రావు ఎంపీగా ఆయనకు వచ్చిన 15 కోట్ల నిధులలో ఎస్సీ నియోజకవర్గమైన గంగాధర్ నెల్లూరుకు అధిక ప్రాధాన్య ఇవ్వడం కూడా జరిగింది కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసే అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు గాని ప్రారంభోత్సవాలకు గాని సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. జీడి నియోజకవర్గానికి కొత్త వ్యక్తి ఎంపిక చేసిన ఫలితాలు వెలువడిన కొద్ది మాసాలు థామస్ నియోజక వర్గ పరిధిలో కలియ తిరిగిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించలేక పోయారని అంటున్నారు. వైద్య వృత్తిలో ఉండి రాజకీయంలోకి దిగిన థామస్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడని ఆశించిన నియోజకవర్గ ప్రజలు అనుకొండంతమేరకు అభివృద్ధి దిశగా నియోజకవర్గం పయనించడం లేదని పార్టీ అధిష్టానం వద్ద చెప్పుకుంటున్నారని తెలుస్తోంది. అలాగే చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు ఎంపీ నిధులలో నిధులైన విడుదల చేసి ప్రస్తుతానికి నాజీరకంగా ఉన్న ప్రధాన రోడ్డు మార్గాలను సరిచేయాలని కూడా ఆయన పర్యటనకు వచ్చినప్పుడు జీడీ నెల్లూరు నియోజకవర్గ ప్రజలు అర్జీలను అందిస్తున్నారంటే ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఏ మేరకు జరుగుతున్నాయో అర్థం కానక మానదు. అలాగే నియోజకవర్గం నుండి ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుకు అనుకూనంత మేరకు సహకారం కూడా లభించడం లేదని అనిపిస్తోంది.

## నారా చంద్రబాబు నాయుడు

### శాసనసభ్యుల ముందు వరుసలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం శాసనసభ్యులు

చిత్తూర్ పార్లమెంటు పరిధిలో దగ్గు ముళ్ళ ప్రసాద్ రావుకు అత్యధిక స్థాయిలో ఓట్లు లభించిన నియోజకవర్గం. దగ్గుమళ్ల రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మైన నాయకుల ఒకరు కావడంతో ఆయనకు చిత్తూరు పార్లమెంటు అభ్యర్థిగా నియమించడం జరిగింది ఈ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన ఎమ్మెల్సీ శ్రీకాంత్ ప్రథమంగా దగ్గుమల ప్రసాద్ రావు ను ఆహ్వానించడమే కాకుండా కేంద్ర నిధుల నుండి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా ఆయన ద్వారా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ద్వారా ప్రారంభోత్సవాలు చేయడమే కాకుండా నియోజకవర్గం నుండి ఆయనకు కావలసిన సహాయ సహకారాలను సైతం అందిస్తూ ఉంటారు. కాబట్టి నియోజకవర్గం నుండి ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావుకు ఎలాంటి సమస్యలు లేవని చెప్పవచ్చు.






## గాలి భాను ప్రకాష్

### నగరి శాసనసభ్యులు (టీడీపీ)

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ పార్టీకి విశిష్ట సేవలు అందించిన కీర్తిశేషులు గాలి ముద్దు కృష్ణమ నాయుడు మూడు పర్యాయాలు శాసనసభ్యులు మంత్రిగా పనిచేశారు. ఆయన మరణాంతరం ఆయన సతీమణికి అధిష్టానం ఎమ్మెల్సీగా అవకాశమిచ్చింది ఆ అవకాశం తో నగిరి నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే రోజా ఉన్నా కూడా ఆమె ను ఎదుర్కొనలేకపోయారు. దాంతో 24 ఎన్నికల్లో కొత్త అభ్యర్థి కోసం అన్వేషిస్తున్నట్లు ప్రచారం జరిగిన చివరకు గాలి భాను ప్రకాష్ కు అవకాశం ఇవ్వడం జరిగింది. దగ్గు మల్ల ప్రసాద్ రావుకు భాను ప్రకాష్ తండ్రి ముద్దుకృష్ణ నాయుడుతో ఉన్న సంబంధాల కారణంగా దగ్గు మన ప్రసాదరావు ఎన్నికల సమయంలో నగిరి నియోజకవర్గంలో అధికంగానే పనిచేశారు. తమిళనాడు సరిహద్దులో ఉండడంతో అక్కడ ఓటర్లను ఆకర్షించేందుకు రోజా సతవిధాలుగా ప్రయత్నించిన ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగిన దగ్గు మల్ల ప్రసాదరావు ముందు నిలవలేకపోయింది. అంత సహకరించిన ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావుకు గెలుపొందిన అనంతరం నగరి నియోజకవర్గంలో అనుకున్నంత సహకారం అందడం లేదు అసలు ఎంపీ ఉన్నట్లు కూడా ఎక్కడ గాని నియోజకవర్గంలో చెప్పుకున్న సందర్భాలు కూడా కనిపించలేదు. ఎమ్మెల్యే పేరుతో కొంతమంది టిడిపి నాయకులు సెటిల్ మెంట్లకె పరిమితమవుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల గురించి పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక పార్లమెంట్ సభ్యులైన దగ్గు మళ్ల ప్రసాదరావు నియోజకవర్గంలో ఎంపీ నిధుల నుండి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడానికి వెళ్లిన నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన వారు సహకరించడం లేదని కూడా అధిష్టానం వద్ద ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా నిత్యం ఏదో ఒక సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అలాగే లోకేష్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లపై విమర్శలు గుప్పిస్తున్న మాజీ మంత్రి రోజాను ఇప్పటికీ అడ్డుకునే విధంగా చూడకపోవడం బట్టి చూస్తే ఈ నియోజకవర్గంలో నేటికీ వైసిపి హవా కొనసాగుతుంది అన్నా... సందేహం లేదు.



# జూబ్లీహిల్స్‌లో బీసీ వాదం గెలుపు

## బీసీ ఉద్యమ నేపథ్యం

## నవీన్ యాదవ్‌కు బీసీ మైలేజ్



**ఇటీవలి కాలంలో ... తెలంగాణ రాష్ట్ర రాజకీయ వేదికపై బీసీ బిల్లు వ్యవహారం చట్టసభలను దాటి రాష్ట్రపతి చెంతకు చేరింది. అది ఇంకా ఓ కొలిక్కి రాక ముందే స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమైన తరుణంలో బాల్ కాస్త న్యాయస్థాన ధర్మాసనం ముందుకు వచ్చి చేరటం. సదరు ప్రక్రియ అంతా ఆగటంతో స్థానిక ఎన్నికల హడావిడిపై నీళ్లు కుమ్మరించినట్టయింది. బిసి బిల్లుకు రాజ్యాంగసవరణ చేసి మరి చట్టబద్ధత కల్పించాలంటూ రాష్ట్రంలోని బీసీ సంఘాలతో పాటు పలు రాజకీయ పార్టీలు సైతం పట్టుపడుతున్న నేపథ్యంలో జరిగిన జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలలో 'తమ సత్తా చాటేందుకు బిసీలకు అవకాశం వచ్చింది. బీసీ బిల్లుపై ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్న పార్టీల కు తమ బలమేంటో అని చూపించేందుకు సమాయుత్తమైన బిసీలు, కనీసం ఎన్నికలలో తమ బిసీని అభ్యర్థిగా ప్రకటించేందుకు కూడా మొగ్గు చూపని పార్టీల భరతం పట్టారు. గంపగుత్తగా బిసీ అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ నిలపటంతో ఆ అభ్యర్థినే ఎన్నడూ లేని విధంగా గెలిపించి తామేంటో నిరూపించుకున్నారనే చెప్పాలి. మరిన్ని వివరాలలోకి వెళితే....**

పోరాటాల పురిటి గడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న బీసీ ఉద్యమం ఎన్నికల్లో సైతం బీసీ అభ్యర్థి గెలుపుకు మార్గం సుగమం చేసిందని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా తాము అధికారంలోకి వస్తే బీసీలకు అత్యధికంగా రిజర్వేషన్లు కల్పిస్తామని తద్వారా రాజకీయంగా ఆర్థికంగా ఉపాధి అవకాశాలు బీసీలకు అత్యధికంగా చేకూరుతాయని ప్రకటించారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీ గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన బిల్లును ఇటు గవర్నర్ అటు కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. అయితే కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పంపించిన బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వం పై కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు చెందిన బీసీ కుల సంఘాలతో జంతర్మంతర్ కేంద్రంగా నిరసన దీక్ష చేపట్టి ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలదీశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని సూచించింది. అయితే ఓ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సుప్రీంకోర్టులో కేసు వేయగా ఎన్నికలు పాత రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సుప్రీంకోర్టు సూచించడంతో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ వెనక్కి తీసుకుంది.

### బీసీ వాదం ముందు పనిచేయని సెంటిమెంట్

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో మరణించడంతో ఆస్థానం ఖాళీ అయింది. మాసాలలోపు ఎన్నికలు నిర్వహించాలి కాబట్టి కేంద్రఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా ఇక్కడ ఎన్నికలు అనివార్యమయ్యాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వివిధ ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. అయితే ప్రధాన రాజకీయ పార్టీలు బిఆర్ఎస్, బిజెపిలో అగ్ర కులాలకు టికెట్లు కేటాయించగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించింది. ఒకవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోరాటం మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో అన్ని కుల సంఘాలకు చెందిన నాయకులు అందరూ ఏకమై తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. ఈ బందుకు ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు తెలపడంతో విజయవంతమైంది. ఆ విధంగా బీసీ కుల సంఘాల నేతలు, ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో పలు సదస్సులు నిరసన దీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. పోరాటం కొనసాగుతూనే ఉంది.

### ఎన్నికల్లో బీసీ వాదానిదే ప్రచారం

కాంగ్రెస్ అభ్యర్థి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నవీన్ యాదవ్ కావడంతో అన్ని కుల సంఘాలు ఆయనకు మద్దతు ఇచ్చారు. మరోవైపు వివిధ రంగాల్లో ఉన్న బీసీ కులస్తులందరూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీసీ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గెలిపించాలని ప్రచారం సైతం చేశారు. దీంతో గతంలో మరెన్నో లేని విధంగా బీసీ నినాదం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కనిపించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గతంలో మరెన్నడూ లేని విధంగా దాదాపు 25వేల మెజారిటీతో గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఇంత మెజారిటీ ఏ పార్టీకి చెందిన విజయం సాధించిన అభ్యర్థికి మెజారిటీ రాలేదు. కొంతమంది కుల సంఘాల నేతలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బీసీ అభ్యర్థిని గెలిపించాలని వారి కండువాలు కప్పుకొని ప్రచారం చేయడం విశేషం.

### బీసీ మేధావులు సైతం ప్రచారం

జూబ్లీహిల్స్ ఎన్నికలలో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లకు బిసి,ఎస్టి, ఎస్టి మైనార్టీ సంఘాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లకు బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలు వ్రాసిన లేఖ ను నేడు హైదరాబాదులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బిసి, ఎస్సీ,ఎస్టి, మైనార్టీ సంఘాల నేతలతో కలిసి మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఏమి జరగబోతుందో దేశమంతా ఎదురుచూస్తుందని, తెలుగు రాష్ట్రాల్లో బీసీల రాజకీయ భవిష్యత్ జూబ్లీహిల్స్ ఎన్నికల పై ఆధారపడి ఉందని, ఇలాంటి కీలక సమయంలో బిఆర్ఎస్, బిజెపిలలో ఉన్న బీసీలు కూడా బీసీ అభ్యర్థికి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు శాసనసభలో 19 మంది మాత్రమే బీసీ శాసనసభ్యులు ఉన్నారని జూబ్లీహిల్స్ ఎన్నికలలో నవీన్ యాదవ్ ను గెలిపించడం ద్వారా అసెంబ్లీలో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని అలాగే రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రుల సంఖ్య కూడా పెరుగుతుందని, తద్వారా రానున్న 2028 ఎన్నికలలో బీసీలు రాజకీయాలను శాసిస్తారని ఆయన తెలిపారు. బీసీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందని, బీసీల రాజకీయ చైతన్యానికి నాంది పలుకుతున్నధన్నారు,ఈ ఎన్నికలలో బీసీలకు టికెట్లు ఇవ్వకుండా నిరాకరించిన బీసీ వ్యతిరేక పార్టీలకు కూడా బీసీలు తమ ఓటు ద్వారా వారికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు మనదే సీటు మనదే అనే నినాదాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలంతా తమ ఐక్యమత్యాన్ని ఓటు రూపంలో చూపించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. పోస్టల్ బ్యాలెట్లో కాంగ్రెస్ అధిక్యత

పోస్టల్ బ్యాలెట్లో కాంగ్రెస్ ఆధిక్యత కనపరుస్తోంది. పోస్టల్ బ్యాలెట్లో మొత్తం 101 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అధిక్యతతో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు మొదలు పెట్టారు. ఉద్యోగుల్లో సైతం బీసీ ఉద్యోగులు అధికంగా ఉండడంతో పోస్టల్ బ్యాట్లు బ్యాలెట్ ఓట్లు సైతం కాంగ్రెస్ అభ్యర్థి బీసీ కులానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయనకే అధికంగా పడ్డట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లని లెక్కిస్తున్నారు ఎన్నికల సిబ్బంది. పోస్టల్ పోస్టల్ బ్యాలెట్లో కాంగ్రెస్ ఆధిక్యత కనపరుస్తోంది. మొత్తం 101 ఓట్లు పోలయ్యాయి. వీటిలో కాంగ్రెస్39, బీఆర్ఎస్ 36, బీజేపీ10 వచ్చా యి. ప్రతిష్టాత్మకమైన ఎన్నిక కావడంతో ఎమ్మెల్యే లను, మాజీ ఎమ్మెల్యేలను కౌంటర్ ఏజెంట్లు గా పెట్టింది కాంగ్రెస్, బీఆర్ఎస్. పోస్టల్ బ్యాలెట్ లెక్కిం పు పూర్తయింది. అనంతరం ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. మొదటగా షేక్పేట్ డివిజన్లోని 42 పోలింగ్ కేంద్రాల ఈవీఎంలు లెక్కిన్నారు.

**విద్య వెంకట్,**
**తెలంగాణ బ్యూరో ప్రతినిధి**
**హైదరాబాద్ - 93916 18181**

## బీసీ కులాల మద్దతుతోనే మెజారిటీ



జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బీసీ కావడంతోనే అఖండ మెజార్టీ తో విజయం సాధించారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం బీసీ సంఘాలు ఎంతగానో కృషి చేశాయి. తన నాయకత్వంలో 130 బీసీ కులాలతో నవీన్ యాదవ్ కు మద్దతు ఇవ్వడం జరిగింది. బీసీ కుల సంఘాల నేతలు సైతం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయన గెలుపు కోసం కృషి చేశారు. ఫలితంగానే నవీన్ యాదవ్ గతంలో మరెన్నో లేని విధంగా భార్య ఆదిత్యంతో గెలుపొందారు. భవిష్యత్తులో ఎన్నికలు జరిగినా బీసీలు అందరం ఏకమై అగ్రకులస్తులను ఓడిస్తాం.

**జాజుల శ్రీనివాస్ గౌడ్ జాతీయ అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం**

## బీసీ చైతన్యంతోనే రాజ్యాధికారం



బీసీలను చైతన్యం చేసి ఢిల్లీ స్థాయి వరకు పోరాటం చేస్తే 42% రిజర్వేషన్లే కాదు బీసీల రాజ్యాధికారం సాధ్యమని మన ఆలో చన సాధన సమితి (మాస్) అధ్యక్షులు నర్సింగరావు అన్నారు. గురువారం బీసీల ధర్మదీక్ష ధర్నా చౌక్ లో జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన కటకం నర్సింగ రావు మాట్లాడుతూ బీసీల అందరిని ఏకం చేయాలన్న సదుద్దేశంతో తాము కూడా గత ఏడాదికాలంగా మన ఆలోచన సాధన సమితి స్థాపించి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బీసీ ఉద్యమాన్ని విస్తరించేదుకు కృషి చేస్తున్నామన్నారు. బీసీలకు ప్రభుత్వం హామీ ఇచ్చి ఆమె నెరవేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూనే ధర్మదీక్షకు పూనుకున్న బీసీలందరూ ఇంకా ఐక్యమైతే బీసీల రాజ్యాధికారమే సాధించుకోవచ్చు అన్నారు. బీసీలందరూ ధర్మ ప్రభువులని వారందరికీ న్యాయం జరిగేందుకు బీసీలంతా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు న్యాయం జరిగేంత వరకు మన ఆలోచన సాధన సమితి ప్రతి పోరాటంలో ముందుంటుందని పకటించారు.

**కటకం నర్సింగరావు, బి.సి. మన ఆలోచన**

## బీసీల ఐక్యతకు నిదర్శనం



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీసీ అభ్యర్థి ఘనవిజయం బీసీ వాదానికి తద్వారా ప్రజా స్వామ్యానికి కొత్త శక్తిని అందించింది. సామాన్యుల ఆశయాలను ప్రతిబింబిస్తూ, సమాన త్వం కోసం పోరాడుతున్న బీసీ ప్రజల విజ యంగా చరిత్రాత్మకంగా నిలిచింది. ఈ విజ యం కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదు, బీసీ సమాజం గౌరవం, ఆత్మవిశ్వాసం, రాజకీయ ప్రతి నిధిత్వానికి నిదర్శనం. జూబ్లీహిల్స్ ప్రజలు చూపిన విశ్వాసం, సమానత్వం వైపు అడుగులు వేస్తూ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి బీజేపీ మెడలు వంచి 9 వ షెడ్యూల్ లో బీసీసీ రిజర్వేషన్లు చేర్చడానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ విజయోత్సవం బీసీ సమాజం యొక్క శక్తి, ఐక్యతకు ప్రతీక.

**పూర్ణ చందర్ రావు, ఐపీఎస్**

## రాబోయేది బీసీ సునామీయే



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమం రాబోయే రోజుల్లో బీసీ సునామీగా అవతరిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ రిజర్వేషన్లలో భాగంగా నైన్త్ షెడ్యూల్ లో పెట్టకుండా రాజకీయ తంతు గానే వ్యవహరిస్తుంది. అందుకే అన్ని బీసీ సంఘాలతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ జేఏసీ ఏర్పాటు చేసి బందుకు పిలుపునిచ్చాం. రాష్ట్రంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరాం ప్రజలు దానికి పూర్తి మద్దతు ఇచ్చారు. ఆ మద్దతు రాబోయే బీసీ ఉద్యమానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో ఎన్నికలు జరిగినా బీసీల అందరి సంఘటితమై బీసీ వాదానికే ఆమోదం తెలుపుతారని నమ్ముతున్నాం.

**ఆర్ కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు,**
**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు**



## బీసీల ఆత్మగౌరవ తీర్పు నవీన్ యాదవ్ గెలుపు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం అనేది కేవలం ఒక అభ్యర్థి గెలుపు కాదు, ఇది బీసీల రాజకీయ స్వాభిమానానికి, ఆత్మగౌరవము,సమైక్యతకు, సామాజిక న్యాయ పోరాటానికి నిలిచిన ఒక చారిత్రక విజయ గర్జన. ఈ నియోజకవర్గంలో మెజారిటీ ఓటర్లు బీసీలే అయినప్పటికీ, ఇన్నాళ్లుగా అధిపత్య కుల పార్టీలు ఈ వాస్తవాన్ని లెక్క చేయకుండా, సంప్రదాయికంగా తమవారికే టికెట్లు ఇచ్చాయి. ఈసారి కూడా అదే జరిగింది.బీజేపీ, బీఆర్ఎస్ రెండూ రెడ్డి%-%కమ్మ వర్గాలకు టికెట్లు ఇచ్చారు. అదే సమయంలో కాంగ్రెస్ మాత్రం బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ను రంగం లోకి దించింది. అగ్ర వర్ణాలకు టికెట్ నిర్ణయం బీసీ ఓటర్లలో సంవత్సరాలుగా పేరుకుపోయిన అసంతృప్తిని ఓటు పెట్టెల్లోకి ఉప్పెనలా నెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉగ్రరూపం దాల్చుతున్న బీసీ ఉద్యమం, స్థానికంగా ఉన్న బీసీల మెజారిటీ, అలాగే ప్రాతినిధ్యం కోసం పెరిగిన ఆశలుఈ మూడు కలిసి బీసీ ఓటు పోలరైజేషన్ను తీసుకొచ్చాయి. బీసీలకు సీటు ఇవ్వలేదనే అసహనం ఓటు రూపంలో పేలింది.

**టి చిరంజీవులు, రిటైర్డ్ ఐఏఎస్**
**/ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్,**

# కోల్కతా టెస్టు నుంచి గిల్

## సౌతాఫ్రికాతో తొలి టెస్టు- రెండో రోజు గాయపడ్డ భారత్ కెప్టెన్ గిల్



టీమ్ఇండియా కెప్టెన్ శుభ్మన్ గిల్ గాయంపై బీసీసీఐ అప్డేట్ ఇచ్చింది. అతడు తొలి టెస్టులో మిగిలిన మ్యాచ్కు దూరం కానున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం గిల్ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు బీసీసీఐ తెలిపింది. దీంతో రెండో ఇన్నింగ్స్లో కూడా భారత్ తొమ్మిది మందితోనే బ్యాటింగ్ చేయనుంది. దీంతో టీమ్ఇఇండియా ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. గిల్ త్వరగా కోలుకోవాలని పోస్టులు షేర్ చేస్తున్నారు. 'కోల్కతాలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్లో రెండో రోజు కెప్టెన్ శుభ్మన్ గిల్ మెడకు గాయమైంది. ఆ రోజు ఆట ముగిసిన తర్వాత అతడికి టెస్టుల కోసం ఆసుపత్రికి తరలించాం. ప్రస్తుతం గిల్ హాస్పిటల్లో అబ్జర్వేషన్లో ఉన్నాడు. ప్రస్తుతం జరుగుతున్న టెస్టులో మిగిలిన మ్యాచ్కూ దూరం కానున్నాడు. అతడిని మా వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తుంది' అని బీసీసీఐ అధికారికంగా పేర్కొంది.

**నిద్ర లేకపోవడం వల్లే!** అయితే గిల్ గాయానికి వర్క్లోడే కారణం అయ్యి ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. జూన్లో ఇంగ్లాండ్ పర్యటన నుంచి ఈ సిరీస్ దాకా గిల్ కంటిన్యూగా క్రికెట్ ఆడుతున్నాడు. అందుకే ఇలా జరిగి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే ఇది వర్క్లోడ్ వల్ల జరిగిన గాయం కాదని, నిద్ర లేకపోవడం కారణంగా ఇలా జరిగిందని టీమ్ఇండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు.

కాగా, తొలి టెస్టులో రెండో రోజు బ్యాటింగ్ చేస్తుండగా గిల్ గాయపడ్డాడు. సైమన్ హార్మర్ వేసిన 35వ ఓవర్లో గిల్ స్వీప్ షాట్ ఆడాడు. ఈ షాట్ ఆడే క్రమంలో అతడి మెడ కండరాలు పట్టేశాయి. దీంతో గిల్ నొప్పితో విలవిల్లాడాడు. అనంతరం ఫిజియోలు వచ్చి అతడిని తీసుకెళ్లారు. అప్పటికి గిల్ 3 బంతులు ఆడి 4 పరుగులు చేశాడు. ఇక తొలి ఇన్నింగ్స్లో భారత్ తొమ్మిది వికెట్లు కోల్పోయినా గిల్ బ్యాటింగ్కు రాలేదు. దీంతో అతడి గాయం తీవ్రత పెద్దదే అని అప్పుడు అర్థమైంది! ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఈ టెస్టులో పూర్తిగా బౌలర్ల ఆధిపత్యం నడుస్తుంది. ఇరు జట్లలోని బౌలర్ల విజృంభించడంతో తొలి ఇన్నింగ్స్లో ఏ జట్టు కూడా 200 పరుగులు మార్క్ అందుకోలేదు. తొలి ఇన్నింగ్స్లో భారత్, సౌతాఫ్రికా జట్లలో కేఎల్ రాహుల్ బాదిన 39 పరుగులే అత్యధిక వ్యక్తిగత స్కోర్ అంటేనే బౌలర్ల జోరు ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు! ఫస్ట్ ఇన్నింగ్స్లో తొలుత సౌతాఫ్రికా 159 పరుగులకు ఆలౌట్ అవ్వగా, అనంతరం టీమ్ఇండియా 189 పరుగులకే పరిమితమైంది. దీంతో 30 పరుగుల స్వల్ప ఆధిక్యమే భారత్కు లభించింది.

భారత్ తుది జట్టు : యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, శుభ్మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

సౌతాఫ్రికా తుది జట్టు : ఐడెన్ మార్క్రమ్, ర్యాన్ రికెల్టన్, వియాన్ ముల్డర్, టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరైయిన్ (వికెట్ కీపర్), సైమన్ హార్మర్, మార్కో జాన్సెన్, కార్బిన్ బాష్, కేశవ్ మహారాజ్

## లారీ ఢీకొని వెయిట్ లిఫ్టర్ సత్యజ్యోతి మృతి

### రాష్ట్రస్థాయి సీనియర్స్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు వెళ్తుండగా ప్రమాదం



విజయనగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్కూటీపై వెళ్తుండగా లారీ ఢీకొని జాతీయస్థాయి వెయిట్లిఫ్టర్ సత్యజ్యోతి(24) మృతి చెందింది. విజయనగరం – కొండవెలగాడ దారిలో శనివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. తన సోదరి సరోజని గాయత్రితో కలిసి స్కూటీలో వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ వారిని ఢీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవింగ్ చేస్తున్న సరోజని గాయత్రి స్వల్పగాయాలతో బయటపడగా వెనుక కూర్చున్న వెయిట్లిఫ్టర్ సత్యజ్యోతి తల మీద నుంచి లారీ చక్రాలు వెళ్లిపోయాయి. దీంతో ఆమె అక్కడకక్కడే మృతి చెందింది.

**పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తుండగా :** వెయిట్లిఫ్టంగ్లో సత్తాచాటి రాష్ట్రానికి పతకం తేవాలన్న ఎన్నో ఆశలతో పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సత్యజ్యోతిని మృత్యువు లారీ రూపంలో కబళించింది. పోలీసులు, కుటుంబసభ్యుల వివరాల ప్రకారం, వెయిట్లిఫ్టర్ సత్యజ్యోతి ప్రస్తుతం రైల్వేలో టిక్కెట్టు కలెక్టర్ ఉద్యోగం చేస్తుంది. అలాగే వెయిట్లిఫ్టింగ్ క్రీడా పోటీల్లోనూ పాల్గొంటుంది. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ టోర్నమెంటులో పాల్గొనేందుకు తన సోదరి, ప్రభుత్వ స్కూల్ టీచర్ అయినా సరోజని గాయత్రితో కలిసి స్కూటీ మీద వెళ్తుండగా అటువైపు నుంచి ఎదురుగా వస్తున్న లారీ వారిని ఢీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవింగ్ చేస్తున్న సరోజని గాయత్రి స్వల్పగాయాలతో బయటపడగా వెనుక కూర్చున్న సత్యజ్యోతి తల మీద నుంచి లారీ చక్రాలు వెళిపోయాయి. దీంతో ఆమె అక్కడకక్కడే మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ లారీని అక్కడే వదిలేసి పారిపోయాడు.

**సత్యజ్యోతి చివరి అమ్మాయి :** టి. భాస్కరరావు, యశోదమ్మ దంపతులకు నలుగురు సంతానం. అందులో పెద్ద కూతురు సంజీవిని వీఆర్వోగా, రెండో కూతురు సతీమూలు సచివాలయం ఉద్యోగిగా, మూడో అమ్మాయి సరోజిని గాయత్రి స్కూల్ పీడీగా పనిచేస్తున్నారు. చివరి సంతానమైన సత్యజ్యోతి జాతీయ వెయిట్లిఫ్టింగ్ పోటిల్లో రాణించి, క్రీడా కోటాలో ఏడాదిన్నర కిందట రైల్వేలో కొలువు సొంతం చేసుకుంది.

# 10 ఫ్రాంచైజీల రిటెన్షన్, రిలీజ్ ఫుల్ లిస్ట్



2026 ఫీవర్ మొదలైపోయింది. వచ్చే సీజన్కుగానూ అన్ని జట్లు తాము రిటైన్ చేసుకున్న ప్లేయర్లతోపాటు, వదులుకున్న ఆటగాళ్ల లిస్ట్ను ప్రకటించేశాయి. రిటెన్షన్కు ఇవాళ సాయంత్రం ఆఖరి గడువు ఉండగా, మొత్తం 10 ఫ్రాంచైజీలు తమతమ సోషల్ మీడియా పేజ్లో పోస్టు షేర్ చేశాయి. తెలుగు జట్టు సన్రైజర్స్ హైదరాబాద్ ఎనిమిది మంది ప్లేయర్లను వదులుకుంది. ఇందులో మహ్మద్ షమీతోపాటు రాహుల్ చాహర్ తదితరులు ఉన్నారు. మరి ఏయే జట్టు ఎవరెవరిని రిటైన్ చేసుకుంది? ఎవరెవరిని వదులుకుందో చూద్దాం!

**సన్రైజర్స్ హైదరాబాద్ :**

రిటైన్ ప్లేయర్లు : పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, ట్రావిస్ హెడ్, హర్షల్ పటేల్, ఇషాన్ కిషన్, జీషన్ అన్సారీ, జయదేవ్ ఉనద్కత్, బ్రైడన్ కార్సే, కమిందు మెండిస్, అనికేత్ వర్మ, ఎషాన్ మలింగ, హర్ష్ దూబే, స్మరణ్ రవిచందరన్

రిలీజ్ లిస్ట్ : అభినవ్ మనోహర్, అథర్వ తైడే, సచిన్ బేబీ,వియాన్ ముల్డర్, సిమర్జీత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా

ట్రేడ్ ఔట్ – మహ్మద్ షమీ

**ముంబయి ఇండియన్స్ :**

రిటైన్ ప్లేయర్లు : రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య, %జాఎ% గజన్ఫర్, అశ్వని కుమార్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా, మయాంక్ మార్కండే (ట్రేడ్ ఇన్), మిచెల్ సాంట్నర్, నమన్ ధీర్, రఘు శర్మ, రాజ్ అంగద్ బావా, రాబిన్ మిన్జ్, ర్యాన్ రికెల్టన్, శార్దూల్ ఠాకూర్ (ట్రేడ్ ఇన్), షెర్ఫేన్ రూథర్ఫోర్డ్ (ట్రేడ్ ఇన్)సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ , ట్రెంట్ బౌల్ట్, విల్ జాక్స్

రిలీజ్ లిస్ట్ : బెవాన్ జాకబ్స్, కరణ్ శర్మ, %ఖూ% శ్రీజిత్, లిజాడ్ విలియమ్స్, ముజీబ్ ఉర్ రెహమాన్, %ూాచీ% రాజు, రీస్ టాప్లీ, విఘ్నేష్ పుత్తూరు

ట్రేడ్ ఔట్ – అర్జున్ తెందుల్కర్

**రాజస్థాన్ రాయల్స్**

రిటైన్ ప్లేయర్లు : యశస్వీ జైస్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వైభవ్ సూర్యవంశీ, శుభమ్ దూబే, యుధ్వీర్ సింగ్, సందీప్ శర్మ, తుషార్ దేశ్పాండే, రవీంద్ర జడేజా (ట్రేడ్), సామ్ కరన్ (ట్రేడ్), డోనోవన్ ఫెరీరా (ట్రేడ్), షిమ్రాన్ హిట్మయర్, లువాంద్రే ప్రిటోరియస్, జోఫ్రా ఆర్చర్, క్వేనా మఫాకా, నాంద్రే బర్గర్

రిలీజ్ లీస్ట్ : వానిందు హసరంగ, మహీశ్ తీక్షణ, ఫజల్ హక్ ఫారూఖీ, ఆకాశ్ మధ్వాల్, కుమార్ కార్తికేయ, కునాల్ రాథోడ్, అశోక్ శర్మ

ట్రేడ్ ఔట్– సంజు శాంసన్

**గుజరాత్ టైటాన్స్**

రిటైన్ ప్లేయర్లు : శుభ్మన్ గిల్ (కెప్టెన్), రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, షారుక్ ఖాన్, కగిసో రబడా, జోస్ బట్లర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, నిశాంత్ సింధు, కుమార్ కుషాగ్రా, అనుజ్ రావత్, మానవ్ సుతార్, వాషింగ్టన్ సుందర్, అర్షద్ బి షర్నర్, జయంత్ కె, సరూర్ ఖాన్, సరూర్. యాదవ్, గ్లెన్ ఫిలిప్స్

రిలీజ్ లిస్ట్: కరీం జనత్, కుల్వంత్ కుజ్రోలియా, గెరాల్డ్ కోయెట్జీ, డాసున్ శనక, మహిపాల్ లోమ్రోర్

ట్రేడ్ ఔట్ – షెర్ఫేన్ రూథర్ఫోర్డ్

**చైన్నై సూపర్ కింగ్స్**

రిటైన్ ప్లేయర్లు : సంజు శాంసన్ (ట్రేడ్ ఇన్), రుతురాజ్ గైక్వాడ్, ఆయుష్ మాత్రే, డివాల్డ్ బ్రెవిస్, ఎంఎస్ ధోనీ, ఉర్విల్ పటేల్, శివమ్ దూబే, జామీ ఓవర్టన్, రామకృష్ణ ఘోష్, నూర్ అహ్మద్, ఖలీద్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్, గుర్జాప్నీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, శ్రేయస్ గోపాల్, ముకేశ్ చౌదరి

రిలీజ్ లిస్ట్ : మతీశా పతిరన, రాహుల్ త్రిపాఠి, అంద్రీ సిద్ధార్థ్, ఆంద్రీ సిద్ధార్థ్, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా, విజయ్ శంకర్, షేక్ రషీద్, కమలేశ్ నగార్కోటి

ట్రేడ్ ఔట్– రవీంద్ర జడేజా, శామ్ కరన్

**కోల్కతా నైట్రైడర్స్**

రిటైన్ ప్లేయర్లు : రింకూ సింగ్, వరుణ్ చకరవర్తి, సునీల్ నరైన్, అజింక్యా రహానే, హర్షిత్ రాణా, రమణదీప్ సింగ్, అంగారిష్ రఘువంశీ, వైభవ్ అరోరా, రోమన్ పావెల్, మనీష్ పాండే, ఉమ్రాన్ మాలిక్, అనుకుల్ రాయ్

రిలీజ్ లిస్ట్ : ఆండ్రీ రస్సెల్, మొయిన్ అలీ, అన్రిచ్ నోకియా, క్వింటన్ డి కాక్, రహ్మనుల్లా గుర్బాజ్, స్పెన్సర్ జాన్సన్, లువ్నిత్ సిసోడియా, చేతన్ సకారియా, వెంకటేశ్ అయ్యర్

ట్రేడ్ ఔట్– మయాంక్ మార్కండే

**పంజాబ్ కింగ్స్**

రిటైన్ ప్లేయర్లు : శ్రేయస్ అయ్యర్, నేహాల్ వధేరా, ప్రియాంశ్ ఆర్య, శశాంక్ సింగ్, పైలా అవినాష్, హర్నూర్ పన్ను, ముషీర్ ఖాన్, ప్రభ్సిమ్రాన్ సింగ్, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినిస్, మార్కో జాన్సెన్, అమతుల్లా ఒమర్జాయ్, సూర్యాంశ్ షెడ్జ, మిచెల్ ఓవెన్, వి థాల్ విజయ్, వి. బార్లెట్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్, హర్ప్రీత్ బ్రార్

రిలీజ్ లిస్ట్ : జోష్ ఇంగ్లిస్, ఆరోన్ హార్డీ, గ్లెన్ మాక్స్వెల్, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దూబే

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

రిటైన్ ప్లేయర్లు : రజత్ పాటిదార్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, టిమ్ డేవిడ్, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ, జాకబ్ బెథెల్, కృనాల్ పాండ్య, రొమారియో షెపర్డ్, అభినందన్ సింగ్, జోష్ హేజిల్వుడ్, భువనేశ్వర్ కుమార్, రసిఖ్ సలామ్, సుయాష్ శర్మ, స్వప్నిల్ సింగ్, నువాన్ తుషారా, నువాన్ తుషార

రిలీజ్ లిస్ట్ : స్వస్తిక్ చికారా, మయాంక్ అగర్వాల్, టిమ్ సీఫెర్ట్, లియామ్ లివింగ్స్టోన్, మనోజ్ భాండాగే, లుంగి ఎన్గిడి, బ్లెస్సింగ్ ముజారబానీ, మోహిత్ రాథీ

**దిల్లీ క్యాపిటల్స్**

రిటైన్ ప్లేయర్లు : మిచెల్ స్టార్క్, నితీశ్ రాణా (ట్రేడ్ ఇన్), %ఖూ% రాహుల్, %ట%. నటరాజన్, కరుణ్ నాయర్, సమీర్ రిజ్వీ, అశుతోష్ శర్మ, ముకేశ్ కుమార్, విప్రజ్ నిగమ్, దుష్మంత చమీర, అజయ్ మండల్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారీ, అక్షర్ పటేల్, కుల్దీప్ పోరేల్బ్, త్రిస్తానీకుబ్, త్రిస్తానీకుబ్, త్రిస్తానీకుబ్,

రిలీజ్ లిస్ట్ : ఫాఫ్ డు ప్లెసిస్, జేక్ ఫ్రేజర్ మెక్గుర్క్, సెడిక్వాల్లా అటల్, మన్వంత్ కుమార్, మోహిత్ శర్మ, దర్శన్ నల్కండే

ట్రేడ్ ఔట్– డోనోవన్ ఫెరీరా

**లఖ్నవూ సూపర్ జెయింట్స్**

రిటైన్ ప్లేయర్స్ : నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్, మొహ్సిన్ ఖాన్, ఆయుష్ బదోని, రిషబ్ పంత్, ఐడెన్ మార్క్రమ్, మిచెల్ మార్ష్, అవేష్ ఖాన్, అబ్దుల్ సమద్, హిమ్మత్ సింగ్, ఎం. సిద్ధార్థ్, దిగ్వేష్ సింగ్, షాబాజ్ అహ్మద్, ఆకాష్ సింగ్, ప్రిన్స్ యాదవ్, అర్షిన్ కులకర్ణి, మ్యాథ్యూ బ్రిట్జే మహ్మద్ షమీ (ట్రేడ్ ఇన్), అర్జున్ తెందుల్కర్ (ట్రేడ్ ఇన్)

# రేసులో ఇంకా వెనుకబడే

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను.తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్దమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు. 'నటిగా రకరకాల పరిశ్రమల్లో పని చేసాను. ఎంతో మంది భిన్నమైన వ్యక్తులను కలిసాను. అక్కడ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకున్నాను. వాళ్ల దగ్గరకు వెళ్లి? అక్కడ నేనే కెరెక్ట్ అని మొండిగా మాట్లాడటం అన్నది మూర?త్వం అవుతుంది. కొందరు మనుషులు ఇదే తీరులో కనిపిస్తారు. చేసిన పని తప్పు అయినా? దాన్ని అంగీకరించడానికి మనసు మాదన్నారు. అలాంటి వారి విషయంలో చెప్పే ప్రయత్నం చేస్తాను. మారకపోతే వారి ఖర్మ అని వదిలేస్తాను' అని తెలిపింది.ఇక సోనాక్షి సినిమాల విషయానికి వస్తే ఇటీవలే అమ్మడు టాలీవుడ్‌లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సుధీర్ బాబు హీరోగా నటించిన 'జఠాధర' సినిమాలో ఓ కీలక పాత్ర పోషించింది. అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. మరి ఆ గుర్తింపుతో తెలుగులో కొత్త అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం నటిగా బిజీగా ఉంది. అయితే సోనాక్షి నటిగా ప్రయాణం ప్రారంభించి చాలా కాలమవుతున్నా? ఇంకా స్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు.





# వారణాసి నా డ్రీమ్ ప్రాజెక్ట్

## గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో సూపర్ స్టార్ మహేష్ బాబు

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతోన్న 'వారణాసి' చిత్రం తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని సూపర్ స్టార్ మహేష్ బాబు అన్నారు. వారణాసి ఈవెంట్ లో ఆయన మాట్లాడుతూ 'మా నాన్న గారు చెప్పిన ప్రతీ మాటను నేను విన్నాను. ఒక్క మాట తప్పా. పౌరాణిక పాత్రలు పోషించమని చెప్పిన మాటను మాత్రం నేను వినలేదు. ఈ చిత్రంతో ఆ కోరిక కూడా నెరవేరింది. మా నాన్న గారు ఎక్కడున్నా కూడా ఈ రోజు నా మాటల్ని విని సంతోషిస్తారు. ఆయన ఆశీస్సులు ఎప్పుడూ మనతోని ఉంటాయి" అని ఉద్వేగంగా చెప్పారు. వారణాసి తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని, ఇలాంటి అవకాశం జీవితంలో ఒకసారి మాత్రమే వస్తుందని అన్నారు. అందరినీ గర్వపడేలా చేస్తాను. ముఖ్యంగా తనకు అవకాశం ఇచ్చిన దర్శకుడ్ని గర్వపడేలా చేస్తానని, ఈ చిత్రం రిలీజ్ అయినప్పుడు భారతీయులంతా గర్వపడతారని ఆశిస్తున్నానని అన్నారు. ఇది కేవలం టైటిల్ అనౌన్స్మెంట్ మాత్రమేనని, ముందు ముందు ఎలా ఉండబోతోందో మీ ఊహకే వదిలేస్తున్నానని అభిమానులకు చెప్పారు. అభిమానుల ప్రేమ, సపోర్ట్ ఎప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నానని, వాళ్ల ప్రేమకు నేను ఏమిచ్చినా రుణం తీర్చుకోలేనని అన్నారు. చివరగా అభిమానులందరికీ తాను చేతులెత్తి దండం పెడతానని, ఈ ఈవెంట్ను మేమెంతో కష్టపడి మీ (అభిమానులు) కోసం ఏర్పాటు చేశామని, అందరూ క్షేమంగా తిరిగి ఇంటికి వెళ్లండి' అని కోరారు. కాగా, కార్యక్రమంలో దర్శకుడు రాజమౌళి, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్తో పాటుగా చిత్రయూనిట్ పాల్గొంది.కాగా, సూపర్స్టార్ మహేష్ హీరోగా దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ చిత్రం 'వారణాసి'. శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తోన్న చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్ను ఫిక్స్ చేశారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా కీలక పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ మేరకు గ్లోబ్ ట్రాటర్ అంటూ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించిన చిత్రయూనిట్ ఈ కార్యక్రమంలోనే టైటిల్ను, హీరో ఫస్ట్ లుక్ పోస్టర్ను, సినిమా స్థాయిని చాటేలా ఓ టీజర్ (వారణాసి టు ది వరల్డ్)ను కూడా రిలీజ్ చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బజ్ క్రియేట్ చేశారు.

# డైరెక్టర్లుగా స్టార్ హీరోల వారసులు

**తెరపై కనిపించి స్టార్‌డమ్ అందుకోవాలని చాలా మంది కలలు కంటారు. సినీ నేపథ్యం ఉన్న వారైతే తండ్రి బాటలో హీరో అవ్వడం సర్వ సాధారణం. కానీ, ఇప్పుడంతా కొత్త ట్రెండ్. కెమెరా ముందు నిలబడటానికి బదులు, కెమెరా వెనుక నిలబడి మూవీని నడిపించాలని చాలా మంది కోరుకుంటున్నారు. ఇప్పటి ట్రెండ్ మారింది. నేటి తరం ఆలోచనలు కొత్తగా ఉన్నాయి. కొందరు స్టార్ హీరోల కొడుకులు తెర ముందు కంటే తెర వెనుక ఉండాలని నిర్ణయించుకున్నారు. బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ నుంచి ముగ్గురు స్టార్ కొడుకులు ఇలా డైరెక్షన్ వైపు అడుగులు వేయడం ఆసక్తికరంగా మారింది. చిన్న వయసులో అంటే ఊహించలేం. బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్ కొడుకు ఆర్యన్ ఖాన్ ఇటీవలే బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ వెబ్ సిరీస్ తో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. యునానిమస్ బ్లాక్ బస్టర్ కాదు కానీ విమర్శల కన్నా ఎక్కువ ప్రశంసలే వచ్చాయి కాబట్టి కుర్రాడు పాస్ కిందే లెక్క. ఇంకొంచెం మెచ్యూరిటీతో రైటింగ్ మీద ఫోకస్ పెడితే టెక్నికల్ గా మరిన్ని అద్భుతాలు చేయొచ్చు. త్వరలో తండ్రినే డైరెక్ట్ చేయొచ్చనే ప్రచారం నార్త్ వర్గాల్లో జరుగుతోంది కానీ ఇప్పటికైతే ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.వారసత్వాన్ని మోసే ఈ కొత్త తరం ఎలా కథను చెప్పబోతుందో చూడాలి.**

### మహాధన్:

మాస్ మహారాజా రవితేజ కొడు కు మహాధన్ వెంటనే హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి తొందర పడటం లేదు. అతను ప్రస్తుతం డైరెక్టర్ వెంకీ అట్లూరి దగ్గర కో-డైరెక్టర్‌గా పని చేస్తున్నట్లు సమాచా రం. సూర్య నటిస్తున్న సినిమాకు వెనుక ఉండి కెమెరా పనులను, టెక్నికల్ అంశాలను నేర్చుకుంటున్నాడు. ఈ నిర్ణయం అందరినీ ఆకట్టుకుంటోంది.





### ఆర్యన్ ఖాన్ :

బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ కొడుకు ఆర్యన్ ఖాన్. తండ్రి బాటలో నడుస్తాడని అందరూ ఊహించారు.



కానీ అందుకు భిన్నంగా డైరెక్టర్‌గా అవతారమెత్తి అందరినీ ఆశ్చర్యపరిచాడు. 'బాడ్స్ ఆఫ్ బాలీవుడ్' The (Ba***ds of Bollywood) అనే వెబ్ సిరీస్‌తో డైరెక్షన్ జర్నీ మొదలు పెట్టాడు. ఆర్యన్‌కు యాక్టింగ్ కంటే రైటింగ్, విజువల్ స్టోరీ టెల్లింగ్ అంటేనే ఎక్కువ ఇష్టం. అందుకే సొంత ప్రొడక్షన్ కంపెనీ అయిన 'రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్‌మెంట్' కిందనే ఫస్ట్ సిరీస్‌ను డైరెక్ట్ చేశాడు.

### జేసన్ సంజయ్ :

తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ కొడుకు సినిమా రంగంలోకి వస్తే హీరోగానే వస్తాడని ఫ్యాన్స్ ఎంతో ఆశగా ఎదురు చూశారు. కానీ, జేసన్ మాత్రం డైరెక్షన్ వైపు మొగ్గు చూపాడు. అతని ఫస్ట్ ప్రాజెక్ట్ పేరు 'సిగ్మా'. పెర్ఫార్మెన్స్ కంటే, కథను మొదటి నుంచి క్రియేట్ చేయడాన్ని జేసన్ ఎక్కువగా ఇష్ట పడుతున్నాడు. దీంతో అతడి మొదటి ప్రయత్నమే పెద్ద చర్చకు దారి తీసింది. తండ్రి విజయ్ నుంచి మంచి గైడెన్స్ దొరుకుతుంది. జేసన్ తన స్టోరీ టెల్లింగ్ ద్వారా విజయ్ ఇంటెన్సిటీని ముం దుకు తీసుకెళ్తాడేమో అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. నిజానికి జేసన్ సంజయ్‌ని హీరోగా పరిచయం చేస్తామని ఎందరో నిర్మాతలు విజయ్‌ని అడిగారు. కానీ కొడుకు వ్యక్తిగత ఆసక్తి డైరెక్షన్ మీదే ఉండటంతో ముందా ముచ్చట తీర్చుకోమని చెప్పి సిగ్మాకు దారి చూపాడు. లైకా ప్రొడ క్షన్స్ లాంటి అగ్ర నిర్మాణ సంస్థ వచ్చిం దంటే దానికి ప్రధాన కారణం ఇదే. తర్వాత సంజయ్ టాలెంట్.







తెలుగులో ఎన్టీఆర్ మన వడు **నందమూరి చైతన్య కృష్ణ** నటుడిగా కాకుండా రచయితగా, నిర్మాణంలో చురుగ్గా ఉంటున్నాడు. అలాగే, ప్రముఖ దర్శకుడు రాజమౌళి కొడుకు కార్తికేయ డైరెక్షన్, ప్రొడక్షన్ మేనే జ్‌మెంట్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. 'బాహుబలి' లాంటి పెద్ద సినిమాలకు ప్రొడక్షన్ యూనిట్‌లో పనిచేశాడు. హిందీ నటుడు సన్నీ డియోల్ కొడుకు రాజ్‌వీర్ డియోల్ కూడా 'దో తీన్ దిన్' అనే షార్ట్ ఫిల్మ్‌ను డైరెక్ట్ చేశాడు.

పవన్ కళ్యాణ్ అబ్బాయి **అకీరానందన్** కూడా నటన కంటే ఎక్కువ సంగీతం మీద మక్కువ చూపిస్తున్నాడు. మరి ఏ రూపంలో ఎప్పుడు ఎంట్రీ ఇస్తాడో తెలియదు కానీ ఫ్యాన్స్ అయితే హీరోగానే చూడాలని కోరుకుంటున్నారు.





### పరిశ్రమ ప్రోత్సాహం...

ఈ స్టార్ కొడుకుల నిర్ణయాన్ని సినిమా పరిశ్రమలోని పెద్దలు కూడా చాలా ప్రోత్సహిస్తున్నారు. ఒక స్టార్ కొడుకు డైరెక్టర్ అయితే అతని ప్రాజెక్ట్‌కు మొదట్లోనే భారీ బడ్జెట్, పెద్ద టెక్నీషియన్ల మద్దతు లభిస్తుంది. దీనివల్ల వారి తొలి సినిమానే క్వాలిటీ పరంగా అద్భుతంగా ఉండే అవకాశం ఉంది. ఉదాహరణకు, ఆర్యన్ ఖాన్ వెబ్ సిరీస్‌ను షారుఖ్ ఖాన్ ప్రొడక్షన్ కంపెనీయే నిర్మిస్తోంది. ఇలాంటి బ్యాకప్ వల్ల కొత్త డైరెక్టర్లు ప్రయో గాలకు భయపడ కుండా, తమ క్రియేటివ్ ఐడియాలను ధైర్యంగా తెరకెక్కించవచ్చు. ఆర్యన్ ఖాన్, జేసన్ సంజయ్ లు స్టార్ కిడ్స్ కి ఒక కొత్త దారి చూపించినట్టు అయ్యింది. బలవంతంగా హీరో అయిపోయి ఫాన్స్ అండతో జనాల మీద రుద్దబడటం కంటే ఇలా ఇష్టమైన క్రాఫ్ట్ లో సత్తా చూపించుకోవడం మంచిదే. అన్నట్టు రవితేజ కొడుకు మహాధన్ కూడా స్పిరిట్‌కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేస్తాడట.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**